



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 290 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 8 జూలై 2025 పేజీలు : 12 వెల : 2/-


## జనాభా లెక్కలు.. వెబ్ పోర్టల్ ద్వారా స్వీయ గణన

- జన గణన కోసం ఈసారి కొత్తగా వెబ్ పోర్టల్
- దేశవ్యాప్తంగా జనాభా లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే.
- దేశవ్యాప్తంగా తొలిసారి డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కలు



## అవును.. నేను పాక్ ఆర్మీ ఏజెంట్‌నే

- ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవూర్ హుస్సేన్
- పాకిస్తాన్ ఆర్మీకి అత్యంత విశ్వసనీయమైన ఏజెంట్‌గానూ తాను పనిచేశా
- ముంబై ఉగ్రదాడుల కేసులో అమెరికా నుంచి అప్పగింత మీద వచ్చిన రాణా..
- తాను, తన మిత్రుడు డేవిడ్ హెడ్‌లీతో కలిసి లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ ద్వారా పలు శిక్షణా శిబిరాల్లో పాల్గొన్నట్లు వెల్లడి





## అంతరిక్షం నుంచి ఇస్రో చైర్మన్‌తో మాట్లాడిన శుభాంశు శుక్లా


ప్రస్తుతం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుక్లా

యాక్సియమ్-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌లో పరిశోధనలు

ఆరోగ్యం, మిషన్ పురోగతి, శాస్త్రీయ ప్రయోగాలపై ఇస్రో చైర్మన్ కు వివరణ

ఈ మిషన్ పరిశోధనలు గగన్‌యాన్‌కు అత్యంత కీలకమని స్పష్టం చేసిన ఇస్రో


భారత ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్‌కు కీలకమైన సమాచారాన్ని అందిస్తూ, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి భారత వ్యోమగామి శుభాంశు శుక్లా ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్‌తో మాట్లాడారు. యాక్సియమ్-4 (ఏఎక్స్-4) మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌లో ఉన్న శుక్లా, జూలై 6న ఇస్రో ఛైర్మన్‌కు ఫోన్ చేసి తన ఆరోగ్యం, మిషన్ - మిగతా2లో



## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

- పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశం
- ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదు
- 'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు
- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి




- రియల్ టైమ్ గవర్నెన్స్ పై సీఎం చంద్రబాబు సమీక్ష
- క్రైమ్ హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా
- ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ
- పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం నాడు ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు - మిగతా2లో

## ఢిల్లీ పర్యటనకు సీఎం చంద్రబాబు

- వచ్చే సోమవారం ఢిల్లీకి సీఎం చంద్రబాబు
- కేంద్ర హెూం, ఆర్థిక శాఖ మంత్రులతో ప్రత్యేక భేటీ
- జలశక్తి శాఖ మంత్రిని కూడా కలవనున్న ముఖ్యమంత్రి
- 14వ తేదీ సాయంత్రం హస్తినకు పయనం
- పలువురు ఇతర కేంద్ర మంత్రులతోనూ సమావేశమయ్యే అవకాశం



## ఎలాన్ మస్క్ కొత్త పార్టీ ప్రకటన... కుప్పకూలిన టెస్లా షేర్లు

ఎలాన్ మస్క్ కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన

'అమెరికా పార్టీ' పేరుతో పార్టీ ఉంటుందని వెల్లడి... ప్రకటనతో కుప్పకూలిన టెస్లా కంపెనీ షేర్లు

ప్రీమార్కెట్ ట్రేడింగ్‌లో 7 శాతానికి పైగా నష్టం.. మస్క్ నిర్ణయంపై ఇన్వెస్టర్లలో పెరిగిన ఆందోళన

రిపబ్లికన్, డెమొక్రాట్లకు వ్యతిరేకంగానే ఈ పార్టీ అని స్పష్టీకరణ

## చంద్రబాబు వంద చెబితే.. లోకేష్ రెండొందలు చెబుతున్నాడు



- వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ
- చంద్రబాబు అసలు సూపర్ సిక్స్ వాగ్ధానాలు ఎందుకు ఇచ్చారు?
- ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయ్యరా?
- అడిగితే మక్కెలు విగకొడతాం, తాట తీస్తాం అని చంద్రబాబు, పవన్ కల్యాణ్ అంటున్నారు.
- కూటమి అధికారంలోకి వచ్చి ఒక్క ఉద్యోగం ఇచ్చిందా?.

**కాకినాడ**

చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు, రైతులు కచ్చింగా మోసపోతారని.. ఇలా మాయమాటలు చెప్పేవాళ్లను మోసగాళ్లు అనడంలో తప్పే లేదని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. సోమవారం వంగా గీత అధ్యక్షతన పిఠాపురంలో జరిగిన వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో బొత్స పాల్గొని ప్రసంగించారు. చంద్రబాబు అసలు సూపర్ సిక్స్ వాగ్ధానాలు ఎందుకు ఇచ్చారు? ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయ్యరా?. అడిగితే మక్కెలు విగకొడతాం, - మిగతా3లో

## అక్కడికెళ్లి ఏం చేస్తావు జగన్



- మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారు
- డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారు
- ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా?
- ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు ప్రజలకు సహాయం చేస్తున్నారు

## నెలాఖరులోగా మార్కెట్ యార్డులు, దేవాలయ కమిటీలను భర్తీచేస్తాం!

- పనిచేసే వారికే పదవులు ఇస్తాం, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తిలేదు
- ఎంతోమంది కార్యకర్తల త్యాగాల ఫలితమే ఈరోజు మన అధికారం
- నిర్ణయాల్లో తప్పులుంటే సరిదిద్దుకుంటాం... వినడానికి సిద్ధంగా ఉన్నాం
- నెల్లూరు ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్



**నెల్లూరు**

తెలుగుదేశం పార్టీలో పనిచేసే వారికి, కష్టపడేవారికే పదవులు ఇస్తాం, ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తిలేదు, కేడర్ ను బలోపేతం చేసేందుకు కార్యక్రమాలు రూపొంది స్తున్నాం. గతంలో మాదిరి మరోసారి నష్టపోవడానికి సిద్ధంగా లేం, 4నెలలకోసారి యావత్ కేడర్ ప్రజల్లోకి వెళ్లేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు అనిల్ గార్డెన్స్ లో జరిగిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... గతంలో జరిగిన పొరపాటు మళ్లీ జరగనీయద్దు, తప్పులు జరిగితే సరిదిద్దుకుంటాం. చంద్రబాబు కూడా చెబితే వింటారు, నాలుగోసారి సిఎం అయినా వినడానికి సిద్ధంగా ఉన్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు ఈ నెలాఖరులోగా ఎఎంసిలు, దేవాలయ కమిటీలు పూర్తిచేస్తాం. కోటిమంది సభ్యులుగల అతిపెద్ద కుటుంబం అని అన్నారు తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకుంటామని కార్యకర్త అధినేత అని ఎవరికి ఏ కష్టం వచ్చినా నాకు చెప్పవచ్చునని వారికి తోడుగా ఉంటానని నారా లోకేష్ అన్నారు రాష్ట్రంలో 30 ఏళ్ల పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండే విధంగా మనమందరము ఐకమత్యంతో కష్టపడి - మిగతా3లో

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

-మొదటిపేజీ తరువాయి

తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం.. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



### ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ

వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్ధంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్థ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధృతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు.

### ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల రూపకల్పన

ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్దిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్ కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం- మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు

# చంద్రబాబు వంద చెబితే.. లోకేష్ రెండొందలు చెబుతున్నాడు

-మొదటిపేజీ తరువాయి

తాట తీస్తాం అని చంద్రబాబు, పవన్ కల్యాణ్ అంటున్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, ప్రజలు తేరగా ఉన్నారా?. ఒక్కసారి గ్రామాల్లో తిరగండి.. ఎవరికి మక్కెలు విరగకొడతారో తెలుస్తుంది.

మాయమాటలు చెప్పేవాళ్ళను మోసగాళ్ళని అనలా? వద్దా?. కూటమి అధికారంలోకి వచ్చి ఒక్క ఉద్యోగం ఇచ్చిందా?. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు, రైతులు మోసపోతారు. చంద్రబాబు వంద అబద్దాలు చెబితే.. లోకేష్ రెండు వందల అబద్దాలు చెబుతారు. ఏప్రిల్.. మే మాసంలో రైతులు అన్నదాత సుఖీభవ ఇస్తామని లోకేష్ అసెంబ్లీ సాక్షిగా చెప్పాడు. ఇప్పుడు ఏ నెల నడుస్తుందో రైతులు,ప్రజలు గుర్తించాలి. బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమంతో ప్రజల్లోకి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు వెళ్ళాలి అని బొత్స పిలుపు ఇచ్చారు.



పిఠాపురం వైఎస్సార్‌సీపీ ఇంఛార్జి వంగా గీతా మాట్లాడుతూ.. ఎన్నికల తరువాత పిఠాపురంలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు నాకు వెన్నంటే ఉన్నారు. ఏలేరు వరదల సమయంలో జగన్ వెంట జనం ఉన్నారు అని చూపించారు.

దాడిశెట్టి రాజా మాట్లాడుతూ.. కూటమి అధికారంలోకి వచ్చాక వీదికో రెండు బెల్టు షాపులు పెట్టారు. నాణ్యమైన గంజాయి వ్యాపారం చేసి యువత భవిష్యత్ నాశనం చేస్తున్నారు. చంద్రబాబు మాటలను రాష్ట్ర ప్రజలు విశ్వసించరు. చంద్రబాబు మాటలకు విలువలు.. విశ్వసనీయత ఉండదు. అందుకే బాబు హామీలకు నాది భాధ్యత అని గత ఎన్నికల్లో పవన్ చెప్పారు. ఇద్దరు మాటలు విని రాష్ట్ర ప్రజలు మోసపోయారు.

ధాన్యాగారంగా ఉన్న పిఠాపురంలో ఇప్పుడు రైతుల పరిస్థితి ఏమిటీ?. నాలుగు సార్లు ముఖ్యమంత్రి గా చేసిన చంద్రబాబు.. ఇప్పటి వరకు కుప్పాన్ని...స్వర్ణ కుప్పం ఎందుకు చెయ్యలేదు. సుపరిపాలనలో తొలి అడుగుకు టీడీపీ ఎమ్మెల్యేలు ముఖం చాటేస్తున్నారు.

జక్కంపూడి రాజా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అయిన తరువాత పిఠాపురం నియోజకవర్గం కు పవన్ ఎన్నిసార్లు వచ్చారు?. పిఠాపురం లో ప్రజల సమస్యల మీద ఒక్క క్షణం ఆలోచించే పరిస్థితిలో లేరు. వాలంటీర్ల ద్వారా అదృశ్యమయ్యారని చెప్పిన పవన్.. మరి ఆ మహిళలను వెనక్కి తీసుకువచ్చారా?. కాపు సామాజిక వర్గంలో యువత పవన్ ను హీరోగా భావించి వెనుక తిరిగారు. వారంతా ఇప్పుడు తమను తాము ప్రశ్నించుకోవాలి. పవన్ ముఖ్యమంత్రి అవ్వడం కోసం పార్టీ పెట్టారా?. లేదంటే చంద్రబాబును ముఖ్యమంత్రి ని చేయ్యడానికి పార్టీని పెట్టారా? చంద్రబాబు ను ముఖ్యమంత్రి చేయ్యాలని తాపత్రాయ పడే పవన్ ను హీరోగా చూడడం ఖర్మ.

వంగవీటి మోహన రంగా , ముద్రగడ పద్మనాభం లాంటి వాళ్ళను కాపులు హీరోలుగా చూడాలి. సినిమాలో నాలుగు స్టెప్పులు వేసి..బయటకు వచ్చి మైక్ పట్టుకున్న వ్యక్తిని హీరోగా చూడడం దౌర్భాగ్యం. రానున్న రోజుల్లో పవన్ కల్యాణ్‌కు, వంగా గీతా కు మధ్య ఉన్న వ్యత్యాసం పిఠాపురం ప్రజలకు కచ్చితంగా తెలుస్తుంది. రాజకీయంగా జన్మనిచ్చిన పిఠాపురం లో పవన్ అంతం అయ్యేలా వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలి.

తోట నరసింహం మాట్లాడుతూ.. ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి వైఎస్ జగన్. దేశంలో ఏ రాష్ట్రం లో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. మేనిఫెస్టోను భగవత్ గీత,బైబిల్,ఖురాన్ గా ఆరాధించారు. మరో 15-20 ఏళ్ళు కూటమి కలిసే ఉంటుందని పవన్ అంటున్నారు. పిఠాపురం లోనే కూటమీకి బీటలు వారాయి. జెండాలతో.. కుర్చీలతో కూటమి నేతలు కొట్టుకుంటున్నారు.

# 25 ఏళ్ల తర్వాత తీరనున్న కల

**కాకినాడ :** కోనసీమ వాసులకు గుడ్ న్యూస్. అప్పుడెప్పుడో 2000లో ప్రారంభమైన ప్రాజెక్టు ఇన్నాళ్లకు కదలిక వచ్చింది. కోర్టు కేసులు ఇతర సమస్యలతో మూలనపడిన రైల్వే ప్రాజెక్టు ఇప్పుడు వేగంగా సాగుతందని ప్రజలు భావిస్తున్నారు. కోనసీమ రైల్వేలైన్ నిర్మాణానికి 2000లో శంకుస్థాపన చేశారు. కాకినాడ నుంచి కోటిపల్లి, అమలాపురం, రాజోలు, సిద్ధాంతం మీదుగా నర్సాపురం వరకు ఈ కోస్తా రైల్వే లైన్ నిర్మించాలని అప్పట్లో ప్రభుత్వం భావించింది. తొలి అలైన్‌మెంట్ 2001లో వచ్చింది. కాకినాడ నుంచి కోటిపల్లి వరకు పనులు కూడా మొదలయ్యాయి. వివిధ కారణాలతో అక్కడి నుంచి ప్రాజెక్టు ముందుకు కదల్లేదు. ఇప్పుడు కోర్టు కేసులు క్లియర్ కావడంతో ప్రక్రియ ముందుకు సాగే సూచనలు కనిపిస్తున్నాయి. రైల్వేలైన్ భూసేకరణ, రీ అలైన్‌మెంట్ సర్వేల విషయంలో చాలా మంది రైతులు కోర్టును ఆశ్రయించారు. అప్పట్లో తక్కువ పరిహారం ఇచ్చారని మరింత కావాలంటూ కోర్టుల్లో పిటిషన్లు వేశారు. పరిహారంలో జరిగిన అన్యాయాన్ని సరి చేయాలని పాతికేళ్లుగా పోరాడుతున్నారు. దీంతో పనులపై ఇన్ని రోజులు కోర్టులు స్టే విధించాయి. ఇన్ని రోజులు విచారణ తర్వాత కోర్టులు ఆ స్టేలను ఎత్తివేస్తూ బుధవారం నిర్ణయం తీసుకుంది. దీంతో పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా పోయింది. 102.507 కిలోమీటర్ల పొడవుతో రైల్వేలైన్ నిర్మించాలని ప్లాన్ చేశారు. ఇందులో కాకినాడ నుంచి కోటిపల్లి వరకు అంటే దాదాపు 45కిలోమీటర్ల నిర్మాణం పూర్తి అయింది. ఇంకా యాభై కిలోమీటర్లకు పైగా లైన్ నిర్మించాల్సి ఉంది. కోటిపల్లి నుంచి నర్సాపురం ఉన్న భూసేకరణ సమస్యతో పనులకు ఆటంకం ఏర్పడింది. కోటిపల్లి నుంచి భట్నవిల్లి వరకు భూసేకరణ ప్రక్రియ పూర్తి అయింది. అక్కడి నుంచి నర్సాపురం వరకు చేపట్టాల్సిన భూసేకరణే ఈ ప్రాజెక్టుకు అడ్డంకిగా మారింది. ఏదోలా చేసి పనులు పూర్తి చేయాలని 2016 నుంచి జరుగుతున్న ప్రయత్నాలు సఫలం కాలేదు. పదేళ్లుగా గోదావరి మూడు నదీపాయలపై పిల్లర్ల పనులు పూర్తి చేశారు.



మిగతా పనులకు టెండర్లు కూడా ఖరారు అయ్యాయి. కానీ పనుల్లో మాత్రం వేగం కనిపించలేదు. వైసీపీ ప్రభుత్వం ఈ రైల్వేలైన్ కోసం కావాల్సిన భూసేకరణకు చర్యలు చేపట్టింది. 2024 ఫిబ్రవరిలో 50 కోట్ల రూపాయల నిధులు కూడా మంజూరు చేసింది. అమలాపురం, మామిడికుదురు, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాలలో భూసర్వే కూడా చేపట్టారు. కానీ పనుల్లో పురోగతి కనిపించలేదు. కోర్టు కేసులతోపాటు అలైన్‌మెంట్‌లో వచ్చిన సమస్యలు కూడా పనులు జాప్యానికి కారణంగా చెప్పవచ్చు. 216 బైపాస్ నిర్మాణం కారణంగా రైల్వే ట్రాక్‌కు ఆనుకొని రోడ్డు వెళ్తోంది. దీని వల్ల రైల్వేట్రాక్ నిర్మాణం సరికాదని నిపుణులు అభిప్రాయపడ్డారు. రోడ్డు దిగిన వెంటనే ట్రాక్ దాటాల్సి ఉందని ఇది భవిష్యత్‌లో ప్రమాదాలకు కారణమవుతుందని కూడా తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని అంచనా వేశారు. ఈ సమస్యలు గుర్తించి అలైన్మెంట్ మార్చారు. బైపాస్ స్టార్ట్ కాక మందే రైల్వేలైన్ వెళ్లేలా ప్లాన్ చేశారు. దీని ప్రకారం భట్నవిల్లి, కామనగరువు, చిందాడగరువు, రోళ్లపాలెం, ఇమ్మిడివరప్పాడు, పేరూరుపేట మీదుగా బోడసకుర్రు రైల్వేలైన్ నిర్మాణం చేపట్టారు. ఈ ప్లాన్ ప్రకారం రెండు చోట్ల మాత్రమే 216 జాతీయ రహదారి మీదుగా రైల్వేలైన్ వెళుతుంది. ఇప్పుడు కొత్త అలైన్మెంట్‌కు ఆమోదం, కోర్టు కేసులో ఎత్తివేయడంతో అధికారులు పనులు వేగం పెంచారు. భూసేకరణ ప్రక్రియ వేగం పెంచారు. ఈ సేకరణ పూర్తి అయితే పెండింగ్ పనులు పూర్తి కావడానికి ఎంతో సమయం

## ఢిల్లీ పర్యటనకు సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దేశ రాజధాని ఢిల్లీలో పర్యటించనున్నారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు ఆయన హస్తిన వెళుతున్నారు. వివరాల్లోకి వెళితే, ఈ నెల 14వ తేదీన, అంటే వచ్చే సోమవారం సాయంత్రం చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరనున్నారు. తన పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర ప్రభుత్వంలోని పలువురు ముఖ్యులతో సమావేశం కానున్నారు. ప్రధానంగా కేంద్ర హోం శాఖ, ఆర్థిక శాఖ, జలశక్తి శాఖల మంత్రులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అవుతారు. ఈ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాధాన్యత అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఈ ముగ్గురు కీలక మంత్రులతో పాటు, మరికొందరు కేంద్ర మంత్రులను కూడా చంద్రబాబు కలిసే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాల సమాచారం.

## ఎలాన్ మస్క్ కొత్త పార్టీ ప్రకటన... కుప్పకూలిన టెస్లా షేర్లు

అమెరికాలో ప్రస్తుతం ఉన్న రిపబ్లికన్, డెమొక్రాటిక్ పార్టీలకు వ్యతిరేకంగా 'అమెరికా పార్టీ' పేరుతో ఒక కొత్త రాజకీయ శక్తిని ఏర్పాటు చేయనున్నట్లు ఎలాన్ మస్క్ తన సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. "ప్రజలకు వారి స్వేచ్ఛను తిరిగి ఇచ్చేందుకే ఈ రోజు అమెరికా పార్టీని ఏర్పాటు చేస్తున్నాం. దేశాన్ని వృథా, అవినీతితో దివాలా తీయిస్తున్న విషయంలో మనం ఏకపార్టీ వ్యవస్థలో ఉన్నాం" అని ఆయన ఆదివారం పోస్ట్ చేశారు. ఎలాన్ మస్క్ కొత్త పార్టీ అంటూ ప్రకటన చేసిన తర్వాత అమెరికా స్టాక్ మార్కెట్‌లో ప్రీమార్కెట్ సెషన్ ప్రారంభమైన వెంటనే టెస్లా షేర్ విలువ భారీగా పడిపోయింది. గతవారం మార్కెట్ ముగిసే సమయానికి 315.35 డాలర్లుగా ఉన్న షేరు ధర, ప్రీమార్కెట్‌లో 291.96 డాలర్ల వద్దకు పడిపోయింది. మస్క్ రాజకీయ ప్రవేశంపై నెలకొన్న అనిశ్చితి కారణంగానే ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు ఈ ఏడాది ఇప్పటివరకు టెస్లా షేర్లు 16.86 శాతం నష్టపోయాయి. గత ఐదేళ్లలో పెట్టుబడిదారులకు భారీ లాభాలను అందించినప్పటికీ, మస్క్ తాజా రాజకీయ అడుగు మార్కెట్లో కొత్త ఆందోళనలకు దారితీసింది. డొనాల్డ్ ట్రంప్‌తో వివిధ అంశాలపై ఎలాన్ మస్క్ విభేదిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కొత్త పార్టీ ప్రకటన టెస్లా షేర్లపై ప్రతికూల ప్రభావం చూపింది.

## అంతరిక్షం నుంచి ఇస్రో చైర్మన్‌తో మాట్లాడిన శుభాంశు శుక్లా

-మొదటిపేజీ తరువాయి

పురోగతి, నిర్వహిస్తున్న శాస్త్రీయ ప్రయోగాల గురించి వివరించినట్లు ఇస్రో సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ సంభాషణ సందర్భంగా, శుక్లా చేపడుతున్న ప్రయోగాల గురించి ఛైర్మన్ నారాయణన్ ఆరా తీశారు. మిషన్ పూర్తయ్యాక సవివరమైన డాక్యుమెంటేషన్ అందించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. ఈ మిషన్ నుంచి లభించే పరిశోధనలు, ఫలితాలు భవిష్యత్తులో భారత్ చేపట్టనున్న గగన్‌యాన్ మానవసహిత అంతరిక్ష యాత్రకు అత్యంత కీలకం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చలో ఇస్రోకు చెందిన పలువురు సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం తాను ఐఎస్ఎస్‌లో నిర్వహిస్తున్న శాస్త్రీయ అధ్యయనాల లక్ష్యాలు, ఎదురవుతున్న సవాళ్లపై శుక్లా వారికి అప్‌డేట్స్ ఇచ్చారు. ఈ మిషన్‌కు ఇస్రో నిరంతరం మద్దతు అందిస్తుందని నారాయణన్ పునరుద్ఘాటించారు. ప్రయోగానికి ముందు శుక్లాకు మార్గనిర్దేశం చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. అదేవిధంగా, మిషన్ సంసిద్ధతలో భాగంగా స్టాండ్‌బై వ్యోమగామిగా ఉన్న ప్రశాంత్ బాలన్ నాయర్‌తో కూడా ఇస్రో అధికారులు నిరంతరం చర్చిస్తున్నట్లు తెలిపారు.

## అక్కడికెళ్లి ఏం చేస్తావు జగన్

**న్యూఢిల్లీ :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మరోసారి మండిపడ్డారు. పరామర్శల పేరుతో వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పు పట్టారు. సోమవారం న్యూఢిల్లీలో మంత్రి కె. అచ్చెన్నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేయాలనే ప్రయత్నం జగన్ చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా? అంటూ వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటనపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఒక్క ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడిదని గుర్తు చేశారు. ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు ప్రజలకు సహాయం చేస్తున్నారని వివరించారు. ఆ క్రమంలో పొగాకు కొనుగోలు చేస్తున్నామని.. అలాగే మామిడి రైతులకు సైతం సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే బంగారు పాలెం వ్యవసాయ మార్కెట్‌కు వెళ్తున్నామని వైసీపీ నేతలు అంటున్నారని.. అక్కడికి వెళ్ళి ఏం చేస్తావంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ పర్యటన కోసం 800 బస్సులు, 2 వేల కార్లతోపాటు ఏడు జిల్లాల నుంచి రైతులను తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేర్లు చెప్పి లా అండ్ ఆర్డర్ లేదని ప్రపంచానికి తెలియజేసే నీచమైన ప్రయత్నానికి వైఎస్ జగన్ తెర తీశారన్నారు. రైతులను మార్కెట్‌కు తీసుకు వెళ్లాలని.. అంతేకానీ ఇలా సమస్యలు సృష్టించడం ఏమిటని వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు. ఇది బల ప్రదర్శన కాదో చెప్పాలంటూ వైఎస్ జగన్‌ను ఆయన డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యలు సృష్టించేందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లలో ప్రజల సమస్యలు ఒక్కటి కూడా వినలేదంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ వైఖరిని నిలదీశారు. పార్టీ జెండా తీసే పరిస్థితి వచ్చే సరికి ఇవన్నీ చేస్తున్నారంటూ వైసీపీ అధినేతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు మిర్చి రైతుల ధర్నాకు వెళ్లి.. మిర్చి బస్తాలు దొంగిలించారని విమర్శించారు. కూటమి సర్కార్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మంగళవారం మార్కెట్‌కు వచ్చే వైఎస్ జగన్‌ను నిలదీయాలని రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. అందుకోసం ప్రజల్లో చైతన్యం రావాల్సి ఉందన్నారు.

## నెలాఖరులోగా మార్కెట్ యార్డులు, దేవాలయ కమిటీలను భర్తీచేస్తాం!

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నారా లోకేష్ సూచించారు రాష్ట్రంలో వైయస్ జగన్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తున్నదని ప్రతి మంచి పనిని వారు వ్యతిరేకిస్తున్నారని మనం ప్రజలకి వాస్త విషయాలు ఎప్పటికప్పుడు చెబుతూ ప్రజలను చైతన్యవంతులు చేయాల్సిన బాధ్యత కార్యకర్తల పైనే ఉందని కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని నాయకుల సైతం నిత్యం కార్యకర్తలకు తోడుగా ఉండాలని ఎమ్మెల్యేలు మంత్రులు అందరూ పార్టీ కార్యకర్తలని కాపాడుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని అందరూ నాయకులు ఆ విధంగా పని చేయాలని మంత్రి నారా లోకేష్ సూచించారు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి నారా లోకేష్ నెల్లూరు పర్యటన విజయవంతం చేశారు అడుగడుగునా మంత్రి నారా లోకేష్ కి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి

## జీరో పావర్టీ దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం

**తిరుపతి:** జీరో పావర్టీ దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అందుకోసం నియోజకవర్గాలు, జిల్లాలవారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని అధ్యక్షతన స్వర్ణాంధ్ర విజన్, పీ-4పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "విజన్ ప్లాన్ తయారీకి ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వ్యవసాయ, పరిశ్రమ, సేవారంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకోవాలి. తిరుపతి జిల్లాను మొదటిస్థానంలో నిలబెట్టాలి. బంగారు కుటుంబాల జీవన ప్రమాణాలు పెరిగేలా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు. 2018లో తెదేపా ప్రభుత్వమే మామిడి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం 8 జూలై 2025




www.viswamvoice.com




# ప్రైవేటు పాఠశాలల జులుం



**చోద్యం చూస్తున్న అధికార గణం**


**విద్యా హక్కు చట్టానికి తూట్లు..కక్కలేక మింగలేక తల్లిదండ్రుల పాట్లు**

**అధిక ఫీజు పై తల్లిదండ్రులు చేసిన పోరాటమే, వారి పిల్లల పాలిట శాపం**

**అధికారుల అండతోనే ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు పెట్రేగిపోతున్నాయని తల్లిదండ్రుల ఆరోపణ**

**విశ్వం వాయిస్ కథనంతో, తల్లిదండ్రులపై కక్ష కట్టిన ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు**

**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్‌బీ**



విద్యాహక్కు చట్టం 12 (1)సి ప్రకారం ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు ప్రైవేట్ పాఠశాలలు పాటించాలని పదేపదే చెబుతున్నప్పటికీ, పలుచోట్ల ఆ మాటలు కేవలం కాగితాల మీద అక్షరాల గానో,లేక నోటి మాటగానో ఆగిపోతున్నాయి, కాని అమలుకు నోచుకోవడం లేదు ప్రైవేటు పాఠశాలల ఆగడాలు మితిమీరిపోయి ఇబ్బంది పడుతున్నామని, అధికారులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన కారణానికి, అభం శుభం తెలియని పసివారి ని సైతం వేధించడాని కి వెనకాడని పరిస్థితి దాపురించింది. అధికారుల చేతకానితనమో, లేక ప్రైవేటు యాజమాన్యాల కాసుల మహిమో, కారణం ఏదైనా పసివారి ని వేధించి, హీనంగా చూస్తూ పలు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమ కుటిలత్వాన్ని బయట పెట్టుకుంటున్నాయి, విద్యాహక్కు చట్టం ప్రకారం ఫ్రీ సీటు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు "యాక్టివిటీ ఫీజుల పేరుతో ప్రైవేటు పాఠశాలల దందా" అనే ప్రత్యేక కథనం విశ్వం వాయిస్ తెలుగు దినపత్రిక ద్వారా ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే, కాగా ఆ కథనంలో ప్రభుత్వం ద్వారా ఫ్రీ సీటు పొందిన విద్యార్థుల, తల్లిదండ్రుల నుండి రసీదులు ఇవ్వకుండా యాక్టివిటీ పేరుతో ఫీజులు వసూలు చేస్తూ, ఆ ఫీజులు చెల్లిస్తేనే కానీ పాఠ్య పుస్తకాలు ఇవ్వమని వేధిస్తూ, విద్య హక్కు చట్టం రద్దు అయితే ఆ ఫీజు మొత్తం తల్లితండ్రులే చెల్లించాలని కాగితాలపై సంతకాలు చేయించుకున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల పై మండల విద్యాశాఖాధికారి కి ఫిర్యాదు చేయడంతో, కక్ష సాధింపు చర్యలు చేపట్టిన ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులను గుర్తుంచుకుని, వారి పిల్లలను వేధిస్తూ, ఇబ్బందికి గురి చేయడంతో, ఆవేదనకు లోనైన తల్లిదండ్రులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ దృష్టికి తమ ఆవేదనను, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంపై సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో ఫిర్యాదుగా చేశారు, ఆ ఫిర్యాదులో తమ పిల్లలు ఎదుర్కొంటున్న వివక్షను వివరిస్తూ, ఫీజులు కట్టలేని వారికి కార్పొరేట్ స్కూల్స్ ఎందుకని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుకోమని చులకన చేసి మాట్లాడారని, ముఖ్యంగా ఫీజుల విషయమై ఫిర్యాదు చేయనంత వరకు సాయంత్రం 5 గంటల వరకు, పాఠశాలలోనే పిల్లలను ఉంచేవారని, అధిక ఫీజులపై అధికారులకు ఫిర్యాదు చేసిన తరువాతి నుండి మధ్యాహ్నం 2:30 గంటలకే ఫ్రీ సీట్ పొందిన విద్యార్థులను తీసుకుని వెళ్ళి పొమ్మంటున్నారని, తరగతిలో ఉన్న మిగిలిన విద్యార్థులకు మా పిల్లలకు ఎందుకు ఈ తేడా చూపిస్తున్నారని ప్రశ్నించగా వారు ఫీజులు కట్టే వారిని, మీరు గవర్నమెంట్ విద్యార్థులని తల్లిదండ్రుల ఎదుటే నిస్సిగ్గుగా మాట్లాడడంతో ఆశ్చర్యపోయామన్నారు, అంతేకాక సాటి విద్యార్థులతో కాక, పాఠశాల ముగిసిన అనంతరం మా పిల్లలను బాత్రూం ముందు వరండాలో కటిక నేలపై కూర్చోబెట్టారని, పిల్లలను ఇంటికి తీసుకుని వెళ్లడానికి పాఠశాలకు వెళ్ళగా, ఆ పాఠశాలలోని నేలమీద పిల్లలు దీనంగా కూర్చున్న సన్నివేశం చూసి హృదయం ద్రవించి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు, ఎందుకు ఈ వివక్ష అని అడిగితే ఫ్రీ సీటు అలానే ఉంటుందని నిర్లక్ష్యపు సమాధానం చెప్పారన్నారు, ఏ విధము చేతనైనా ఆ పాఠశాలల నుండి మా పిల్లలను మాన్పించి వేయాలని , మరొక స్కూల్లో ఫ్రీ సీటు అందక మేము ఇబ్బంది పడాలి. అనేది వారి పన్నాగమని ఫిర్యాదులో తెలిపారు. కాగా ప్రభుత్వ నిబంధనలను పాటించక ఇష్టారాజ్యంగా పాఠశాలలను నడుపుతూ " నీకు దిక్కున్న చోట చెప్పుకో అనేట్టుగా " కావాలంటే అధికారులతో చెప్పుకో అంటూ ప్రైవేటు యాజమాన్యం మాట్లాడుతుందంటే , వారి వెనుక ప్రభుత్వ అధికారుల హస్తం ఉందనేది తల్లిదండ్రుల ఆరోపణ. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఇంతగా వేధిస్తూ పెట్రేగి పోతున్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారంటే, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రభుత్వమే ప్రైవేటు పాఠశాల లతో ఇలా చేయిస్తుందా? అనే అనుమానం తల్లిదండ్రుల్లో కలిగి విద్యాహక్కు చట్టం ఉచిత విద్య, వంటి అంశాలపై మాకు నమ్మకం పోతుందని ఆవేదనతో స్థానిక విలేకరులకు విషయం తెలిపారు

## పి 4 కార్యక్రమం విధి విధానాల పట్ల సమీక్షించిన కలెక్టర్



**అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ జూలై 7:** ప్రభుత్వ దాతలు, ప్రజలు భాగస్వామ్యం తో సమాజంలోని పేదరిక ని ర్మూలన లక్ష్యంగా నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పనిచేయా లని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సచివాలయ సంక్షేమ, డిజిటల్ సహాయకులు తో సమావేశం నిర్వహించారు పి4 కార్యక్రమం విధి విధానాల పట్ల సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మందిని అట్టడుగును ఉన్న 20 శాతం మంది పేదలకు దత్తత తీసుకునే వారికి అండగా నిలిచి పేదరికం నుంచి పైకి తీసుకురావాలన్నదే పథక ఆశయమన్నారు. పి4 అనగా సంపన్న కుటుంబాలను (మార్గదర్శకులు) ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలతో (బంగారు కుటుంబం) తో అనుసంధానం చేయాలన్నారు బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకుని వారి అవసరానికి నిధులు సమకూర్చాలన్నారు ఒక కుటుంబానికి దీర్ఘకాలిక మార్గదర్శకం మరియు ఆర్థిక సహాయం అందించి వారిని స్వయం సమృద్ధి వైపు నడి పించి విద్య, ఉపాధి ఆర్దిక స్థిరత్వంలో వారికి మార్గ నిర్దేశం చేయాలన్నారు. అవసరానికి నిధులు సమకూరుస్తూ దీర్ఘకా లిక నిబద్ధత లేకుండా వ్యక్తిగత కుటుంబ గ్రామస్థాయిలో నిర్దిష్ట అవసరాన్ని తీర్చడానికి ఒకే సారి ఆర్థిక సహాయం అందిం చడం పిల్లల విద్య, చిన్న వ్యాపారానికి మద్దతు ఇవ్వడం గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం వంటివి చేయాలన్నారు. అంబేద్కర్ మేధాశక్తి గురించి తెలిసి నాటి బరోడా రాజు సాయాజీరావు అండగా నిలిచారన్నారు తదుపరి చదువులు పూర్తి చేసుకుని న్యాయవాదిగా ఆర్థికవేత్తగా రాజ్యాంగ రూపకర్తగా సాయా జీరావు అంబే ద్కర్ను తీర్చిదిద్దారన్నారు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కు శివ సుబ్రహ్మణ్యం అయ్యర్ దగ్గర శిష్యుడుగా చేరి శాస్త్రవేత్తగా రాష్ట్రపతి స్థాయికి ఎదిగారు అన్నారు దిగజ వ్యాపారవేత్తలు టాటా గ్రూపు అత్యంత ధనకులైన బిల్ గేట్స్ తదితరులు దాతృత్వ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రపంచవ్యాప్తంగా 200 మందికి పైగా ధనవంతులు తన సంప దలో కనీసం 50% పైగా సామాజిక సంక్షేమ కార్యక్ర మాలకు దానం చేశారన్నారు ఇదే కోవలో ఏపీలో పేదరికం తగ్గించి పేద కుటుంబాలను సాధికారతవైపు నడిపించేం దుకు ప్రభుత్వం %జూ% 4 విధానం సంపన్న వర్గాలు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుని ఆర్థికంగా బలోపేతం చేయడమే దీని ప్రధాని ఉద్దేశ్యమన్నారు జిల్లా వ్యాప్తంగా 64 వేల మంది బంగారు కుటుంబాల సర్వే ద్వారా గుర్తించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రత్యేక అధికా రులు సంబంధిత శాసనస భ్యుల సమన్వయంతో మార్గదర్శులను గుర్తిస్తూ నిర్దేశిత ప్రొఫా ర్మాలో జాబితాను నాలుగు రోజుల్లో సమర్పిం చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దేవర కొండ అఖిల సిపిఓ మురళీ కృష్ణ, నియోజవర్గ ప్రత్యేక అధికారులు గ్రామ సచివాలయ సంక్షేమ డిజిటల్ సహాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలి

పీ.డి.ఎస్.యు నేతృత్వంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ,డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్‌కు పీ.డి.ఎస్.యు విద్యార్థి సంఘం బృందం వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా పీ.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్దు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐటీఐ, డిగ్రీ,బీఫార్మసీ, ఇంజనీరింగ్ కాలేజీల్లో చదువుతున్న ఎస్సీ,ఎస్టీ, బీసీ,ఓసీ ఇతర పేద విద్యార్థులు స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రూ. 3,480 కోట్లు బకాయి ఉన్నా విడుదల చేయకుండా విద్యార్థులను మోసం చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి తన తండ్రి ప్రవేశపెట్టిన విద్యా పథకాలను రద్దు చేసి దళిత,ఆదివాసి,బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను చదువు నుంచి దూరం చేశారని ఆరోపించారు. అదే దారిలో నడుస్తూ నేటి కూటమి ప్రభుత్వం కూడా విద్యార్థులకు అన్యాయం చేస్తోందన్నారు. సంవత్సరం గడుస్తున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సమీక్ష జరపకుండా, ఇంజనీరింగ్ యాజమాన్యాలు విద్యార్థుల హాల్‌టికెట్లు, సర్టిఫికెట్లు ఇవ్వకుండా బెదిరిస్తున్నాయని, ఫీజులు చెల్లించకపోతే ఎగ్జామ్స్‌కు అనుమతించడంలేదని ఆరోపించారు. గత ప్రభుత్వం 1,3,5 క్వార్టర్ల ఫీజును విడుదల చేయకపోగా,నేటి కూటమి కూడా అదే ధోరణి కొనసాగిస్తోంది. పేద విద్యార్థులు చదువు మధ్యలోనే వదిలేస్తున్న ఈ పరిస్థితిని తక్షణమే సరిదిద్దాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ యాజమాన్యాల నిరంకుశత్వం పై చర్యలు తీసుకోవాలని,గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌పై పీ.డి.ఎస్.యు ఒత్తిడి తెస్తోంది. పెండింగ్‌లో ఉన్న రూ. 6,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని,జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ పథకాన్ని అమలు చేయలన్నారు. అలానే జి.ఓ. 77ని రద్దు చేసి పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అమలు చేస్తూ,అన్ని అర్హత కలిగిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఇవ్వాలి అని డిమాండ్ చేస్తున్నారు. స్కాలర్‌షిప్ నేరుగా విద్యార్థి అకౌంట్‌లో, రీయింబర్స్‌మెంట్ కాలేజీ అకౌంట్‌లో జమ చేయాలి. విద్యార్థుల సంక్షేమానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహించబడుతుందని పీ.డి.ఎస్.యు హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ నాయకులు ఎం.కిరణ్ సంజయ్,బి.లక్ష్మీ నారాయణ, ఎం.వసంత్, మణిదీప్,పి.ఈశ్వర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# సంపాదకీయం

## అమెరికాకు తల ఒగ్గితే భవిత అయోమయం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025 జులై 8వ తేదీ నాటికి అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారతదేశానికి గడువు విధించిన నేపథ్యంలో వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని భారత బృందం, జేమీసన్ గ్రియర్ నేతృత్వంలోని అమెరికా బృందంతో వాషింగ్టన్‌లో 2 రోజుల చర్చలు జరిపింది. గోయల్ రెండు రోజుల క్రితం తిరిగి భారత దేశానికి వచ్చినప్పటికీ, వాణిజ్య కార్యదర్శి ఇంకా అమెరికాలో ఉన్నసమయంలో ట్రంప్ ఏకపక్షంగా భారతదేశంతో ఒక పెద్ద వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించాడు. ఇందులో భారతదేశాన్ని మరింత తెరవాలని స్పష్టమైన సందేశం ఉంది. అయితే వివరాలు ఇంకా వెల్లడించలేదు. ఇది ట్రంప్ 2025 మే 10న ప్రకటించిన అమెరికా –మధ్యవర్తిగా ఇండో –పాక్ కాల్పుల విరమణ, దానితో అనుసంధానించిన అమెరికా– భారత వాణిజ్య ఒప్పంద ప్రకటన కొనసాగింపే. ఇది మరోసారి ఆర్‌ఎస్‌ఎస్ ప్రేరేపించిన మోడీ పాలన అమెరికా సామ్రాజ్యవాదానికి చేసిన దౌర్భాగ్యకర నయా వలసవాదానికి తలవంచే విధానాన్ని బయటపెడుతోంది. 2025 ఏప్రిల్ 2న ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా రక్షణాత్మక షరతులు, పరిమితులు విధిస్తూ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశంలో భాగంగా ఉక్కు, అల్యూమినియంలపై 26% పన్నులు విధించడమే కాకుండా, భారత్‌లో తమ మార్కెట్‌కు (%ఝితీనెవ్ ×అఽఋ%) అడ్డంకులు లేని ప్రవేశం కోసం డిమాండ్ చేశారు. ప్రపంచంలోని తూర్పున చైనా నుండి పశ్చిమ యూరప్, కెనడా వరకు పలు దేశాలు వెంటనే ప్రతిచర్యలు ప్రకటించాయి.లాటిన్ అమెరికా దేశాలు, ఆఫ్రికా దేశాలు కూడా ఈ ఏకపక్ష ట్రంప్ పన్నుల విధింపునకు వ్యతిరేకంగా గళమెత్తాయి. చైనా కౌంటర్ (ప్రత్యర్థిగా పన్నులుగా విధానానికి) టారిఫ్‌లకు ప్రతిచర్యగా ట్రంప్ చైనాతో రెండు దఫాల చర్చలతర్వాత వాణిజ్య ఒప్పందానికి వెళ్లాల్సి వచ్చింది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి మాటలు పలికే మోడీ మాత్రం ట్రంప్ ఏకపక్షంగా బెదిరించే పద్ధతిలో పన్నులను విధించటం గురించి ఏమీ మాట్లాడకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ఇప్పుడు ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో భారతదేశంలో తక్కువ వేతనంతో పని చేసే రంగాలైన టెక్స్‌టైల్, రత్నాభరణాలు, చర్మవస్తువులు, వస్త్రాలు, ప్లాస్టిక్, రసాయనాలు, రొయ్యలు, నూనెగింజలు, ద్రాక్ష, అరటిపండ్లపై అదనపు 26% పన్నుల నుండి పూర్తి మినహాయింపు కోసం వేడుకుంటుంటే, అమెరికా మాత్రం అధునాతన సాఫ్ట్‌వేర్‌లు, పరిశ్రమల వస్తువులు, ఆటో లు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పెట్రో రసాయన ఉత్పత్తులు, వైన్, పాల ఉత్పత్తులు, ఆపిల్స్, ఇంతటితోనే కాకుండా జన్యుపరిణామం చేసిన పంటలపై డ్యూటీ మినహాయింపులు కోరుతోంది. ఈ ఒప్పందం ద్వారా 2025లో 191 బిలియన్ డాలర్లుగా ఉన్న ఇరు దేశాల వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు పెంచాలన్నది లక్ష్యం. ఈ కొత్త ఒప్పందాన్ని 2025 జులై 8న ప్రకటించే అవకాశం ఉంది. స్వతంత్ర పరిశీలకుల ప్రకారం ట్రంప్ భారతదేశాన్ని మరింతగా తెరవాలి 'ఓపెన్ అప్ ఇండియా' అనేది 'స్టార్టప్ ఇండియా' చొరవను సూచిస్తుంది. ఇది స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు మద్దతు ఇచ్చే పర్యావరణ వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రధాన కార్యక్రమం. వ్యవస్థాపకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశాన్ని ఉద్యోగ సృష్టికర్తల దేశంగా మార్చడం దీని లక్ష్యం. ఈ చొరవ పన్ను మినహాయింపులు, నిధులకు సులభమైన ప్రాప్యత, మేధో సంపత్తి రక్షణకు మద్దతు వంటి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. కొత్తప్రకటన ఆధారంగా మోడీ పాలన అమెరికా ఉత్పత్తుల కోసం ఎర్రతివాచి పరచడానికి సిద్ధమవుతోంది. 2020 నివేదిక ప్రకారం ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్‌లో భారతదేశం 190 దేశాలలో 63వ స్థానంలో ఉంది. 2014లో 142వ స్థానం నుండి ఇది గణనీయమైన మెరుగుదల. 2021లో ప్రపంచ బ్యాంకు ఈ నివేదికను నిలిపివేసింది. కానీ అప్పటి వరకు భారతదేశం సాధించిన పురోగతి నియంత్రణ సంస్కరణలకు, మరింత వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడంలో దాని నిబద్ధతను హైలైట్ చేసింది. ఫలితంగా భారత ఔషధ పరిశ్రమపై తీవ్ర ప్రభావంపడడం, డిజిటలైజేషన్, కృత్రిమ మేధ (ఎఐ)వంటి సాంకేతిక విధానాలలో భారత్ కష్టపడి సాధించిన పురోగతిని దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతాయి. సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్స్, పాలు మొదలైన వాటిపై అమెరికా ఒత్తిడి వల్ల వచ్చే కొత్త పన్ను మినహాయింపుల మొదటగా నష్టపోయేది,బలిపశువులు అయ్యేది రైతాంగమే. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై తక్కువ పన్నులు, జిపి –(జెనిటికల్లి మాడిఫైడ్ –జన్యుపరంగా మార్పిడి చేయబడింది– ఉదాహరణకు బిటి విత్తనాలు–) విత్తనాల స్వేచ్ఛా ప్రవేశం, అమెరికా అగ్రిబిజినెస్, బహుళజాతి కంపెనీల (ఎంఎన్‌సిల) స్వేచ్ఛా విస్తరణ భారత వ్యవసాయానికి ఘోర విపత్తుకావడం ఖాయం. ఇది 2020 సెప్టెంబర్‌లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) ఆదేశాల ప్రకారం కొవిడ్ సమయంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన మూడు రైతు చట్టాలను గుర్తుకు తెస్తోంది. అదే విధంగా రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అమెరికా –భారత పౌర అణు ఒప్పందాన్ని (సివిల్ న్యూక్లియర్ ఒప్పందాన్ని)కూడా ఈ వాణిజ్య ఒప్పందానికి అనుబంధంగా కలిపారు. దీనిలో భాగంగా అణుశక్తి చట్టాన్ని( అటామిక్ ఎనర్జీ చట్టం) సవరించడం, ప్రైవేట్ పెట్టుబడులకు అనుమతులు ఇవ్వడం, న్యూక్లియర్ ప్రమాదం జరిగితే కంపెనీల బాధ్యతను తగ్గించేలా సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ (అణు నష్టానికి పౌర బాధ్యత చట్టాన్ని–) చట్టాన్ని సవరించడం మోడీ ప్రభుత్వం ప్రతిజ్ఞాబద్ధమైంది. 2025 బడ్జెట్‌లో విదేశీ న్యూక్లియర్ సంస్థలకు చిన్న మాడ్యులర్ రియాక్టర్లు నిర్మించడానికి మార్గం ఇచ్చినది. సారాంశంగా చెప్పాలంటే మోడీ పాలనకు ఉన్న అమెరికా సామ్రాజ్యవాద విధేయతే ఈ ట్రంప్ విధానాలకు లొంగిపోవడంలో ప్రతిబింబిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ట్రంప్ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సమయంలో రైతులు, కార్మికులు, అశేష భారత ప్రజల జీవనాధారాలను తృణప్రాయంగా విస్మరించి అమెరికా సామ్రాజ్యవాదానికి బానిసగా మారటం అత్యంత దురదృష్టకరం.

# ఆటల లోకానికి అంకితం చేసిన డిజిటల్ ఉత్సవం



డిజిటల్ పరిజ్ఞాన శతాబ్దంలో మానవ జీవితానికి వినోదం అనేది ఒక అంతర్భాగంగా మారింది. ఈ విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన అంశాల్లో వీడియో గేమ్‌లు ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి. వీడియో గేమ్‌లు సమాజాన్ని, టెక్నాలజీని, మనుషుల ఆలోచనా ధోరణిని మారుస్తున్న సాధనాలు. అవి వినోదాన్ని మాత్రమే కాకుండా, విద్యా, శిక్షణ, పరిశోధనా రంగాలలోనూ వాడబడు. తున్నాయి ఒకప్పుడు బాలల ఆటలుగా మాత్రమే భావించ బడిన వీటి ప్రాధాన్యం, కాలక్రమేణా అనేక మార్గాల్లో విస్తరించింది. టెక్నాలజీ, విజ్ఞానం, కళ, వ్యాపారం, విద్య – ఇలా అన్ని రంగాలను స్పర్శిస్తూ ఒక ఆధునిక సంస్కృతి రూపంలో అభివృద్ధి చెందాయి. ఈ పరిణామాన్ని గుర్తించి, వీడియో గేమింగ్ రంగానికి అంకితంగా ప్రతి సంవత్సరం జూలై 8న 'జాతీయ వీడియో గేమ్‌ల దినోత్సవం' నిర్వహించ బడుతోంది. వీడియో గేమ్ అనే పదం వింటేనే యువతలో ఉత్సాహం తారస్థాయికి చేరుతుంది. వీడియో గేమ్ అనే భావనకు మౌలిక రూపం దాదాపు ఏడున్నర దశాబ్దాల క్రితం ఏర్పడింది. 1958లో అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త విలియం హిగిన్బోథమ్ రూపొందించిన 'టెన్నిస్ ఫర్ టూ' అనే సాధారణ ఆట, ప్రాథమిక వీడియో గేమ్‌గా గుర్తించ బడింది. 1972లో 'అటారి' అనే సంస్థ రూపొందించిన 'పాంగ్' అనే ఆట ఖతీఝఽవ గేమ్ ప్రపంచాన్ని సంచలనానికి లోను చేసింది. అదే ప్రారంభం. ఆ తర్వాత గేమింగ్ రంగం గణనీయమైన పురోగతిని సాధించింది. 1980ల నాటికి నింటెండో, సెగా వంటి బ్రాండ్ల ద్వారా 'సూపర్ మారియో', 'డాంకీ కాంగ్', 'పాక్–మ్యాన్', 'టెట్రిస్' వంటి గేమ్‌లు ఇంటింటికీ చేరాయి. మూడవ దశలో సోనీ ప్లేస్టేషన్, మైక్రోసాఫ్ట్ శఎశీఇ, నింటెండో ఔఱఱ వంటి గేమ్ కన్సోల్స్ ద్వారా గేమింగ్ ప్రపంచం మరో కొత్త దశలోకి ప్రవేశించింది. ఈ రోజుల్లో వీడియో గేమింగ్ కేవలం ఆటలకే పరిమితం కాకుండా, ఒక నైపుణ్య రంగంగా మారింది. ఆధునిక సాంకేతికత – గ్రాఫిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ వంటి పరిజ్ఞానాలతో వీడియో గేమ్స్ మానవ అనుభూతిని తాకే స్థాయికి చేరాయి. ఆన్‌లైన్ మల్టీప్లేయర్ గేమింగ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గేమర్లతో ప్రత్యక్ష అనుసంధానం ఏర్పడుతోంది. మొబైల్ ఫోన్, క్లౌడ్ గేమింగ్ ద్వారా ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా గేమ్ ఆడే అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. సృజనాత్మకత, తర్క శక్తి, సమస్యల పరిష్కరణ నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయ పడతాయి.తాత్కాలిక ఒత్తిడిని తగ్గించడంలో, మానసిక ఉల్లాసం కలిగించడంలో వీడియో గేమ్‌లు పాత్ర పోషిస్తాయి.గేమ్స్ ద్వారా విద్యను ఆకర్షణీయంగా మార్చడంలో ఉపయోగ పడుతున్నాయి.

వీడియో గేమ్‌లు సమాజంలో పలు విధాలుగా ప్రభావం చూపిస్తున్నాయి. శిశువయసు నుంచే సృజనాత్మకతను, వ్యూహాత్మక ఆలోచనను, తర్క సామర్థ్యాన్ని పెంపొందించే సాధనాలుగా ఇవి మారాయి. చురుకైన చేతి–కంటి సమన్వయం, వేగవంతమైన స్పందనలు, సమస్యల పరిష్కార నైపుణ్యాలు – ఇవన్నీ కొంతవరకు వీడియో గేమింగ్ ద్వారా అభివృద్ధి చెందుతాయన్న విషయం పరిశోధనల ద్వారా తేలింది. అంతేగాక, విద్యా రంగంలోనూ గేమ్‌ల వినియోగం పెరుగుతోంది. భౌతికశాస్త్రం, గణితం, చరిత్ర వంటి అంశాలను ఆకర్షణీయంగా బోధించడానికి ఉపయోగపడే విద్యా గేమ్‌లు ప్రస్తుతం మరింత ప్రాచుర్యంలోకి వచ్చాయి. కళా రంగంలోనూ గేమ్‌లు విశేష ప్రభావం చూపుతున్నాయి. కథా నిర్మాణం, గ్రాఫిక్ డిజైన్, సౌండ్ ఇంజనీరింగ్ వంటి అంశాల సమన్వయంతో గేమ్‌లు కళాఖండాల్లా రూపుదిద్దు కుంటున్నాయి. అంతేగాక, వీడియో గేమ్ పరిశ్రమ ఈ యేటికి ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 220 బిలియన్ డాలర్ల విలువైన ఆర్థిక వ్యవస్థగా మారిన సంగతి గణాంకాల ద్వారా వెల్లడవుతోంది. భారత దేశంలో గేమింగ్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతూ, 2025 నాటికి 8 బిలియన్ డాలర్ల మార్కెట్‌ను అధిగమించ నున్నట్లు అంచనాలు ఉన్నాయి. వేలాది యువత గేమ్ డెవలప్‌మెంట్, డిజైన్, టెస్టింగ్ వంటి రంగాల్లో ఉపాధి పొందుతున్నారు. అయితే వీడియో గేమింగ్ అతి ఎక్కువగా వినియోగించడం వల్ల శారీరక నిష్క్రియత, మానసిక ఒత్తిడి, సామాజిక ఒంటరితనం వంటి సమస్యలు ఎదురవుతాయి. ముఖ్యంగా చిన్న పిల్లలపై దీనివల్ల తక్షణ స్పందనల అలవాటు, గమన దోషాలు, హింసాత్మకత వంటి దుష్ప్రభావా లుండవచ్చన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కాబట్టి గేమింగ్ వినియోగంలో సమయపాలన, నియంత్రణ, వయస్సుకు తగిన కంటెంట్ ఎంపిక – ఇవన్నీ అత్యంత అవసరమైన అంశాలు. జూలై 8వ తేదీ ప్రతి సంవత్సరం వీడియో గేమ్‌ల సామర్థ్యాన్ని, ప్రజల్లో అవగాహన పెంచేలా, సమర్థవంతమైన వినియోగాన్ని ప్రోత్సహించేలా జరుపుకోవాలి. ఈ రోజున గేమింగ్ చరిత్రను పరిశీలించడం, ఇష్టమైన ఆటలను ఆడడం, కొత్త గేమ్‌లను ప్రయత్నించడం, గేమ్‌ల రూపకర్తలకు కృతజ్ఞతలు తెలిపేలా సోషల్ మీడియాలో భాగస్వామ్యం కావడం వంటి చర్యల ద్వారా దినోత్సవానికి అర్థవంతమైన రూపాన్ని ఇవ్వవచ్చు. వీడియో గేమ్‌లు కేవలం కాలక్షేపానికి కాదు.. అవి మానవ మేధస్సు ప్రతిభకు, సాంకేతిక విజయానికి ప్రతిరూపంగా నిలుస్తున్నా యి. అవి బాధ్యతాయుతంగా ఉపయోగించబడినపుడు విద్య, విజ్ఞానం, సృజన, సంపద – అన్నింటికి మార్గదర్శిగా మారగ లవు. జూలై 8 – జాతీయ వీడియో గేమ్‌ల దినోత్సవం సంద ర్భంగా ఈ విషయాన్ని మనం మరోసారి గుర్తు చేసుకోవాలి.

# భావనలకు బాణీగా నిలిచిన భాషా ప్రవాహ కవి



తెలుగు సాహిత్య ప్రపంచంలో భావా వేశానికి పద రూపమిచ్చిన రచయితలలో నాయని సుబ్బారావు ప్రముఖులు. కవిగా, ఆలోచనా పరుడిగా, తాత్వికుడిగా, ప్రజా భావ జాలానికి ప్రతినిధిగా ఆయన రచనలు తెలుగు భాషకు ఒక గౌరవ చిహ్నంగా నిలిచాయి. 1899 అక్టోబరు 29 న ప్రకాశం జిల్లాలోని పొదిలి పట్టణంలో జన్మించిన ఆయన, సాహిత్యరంగంలో విశేష గౌరవం సంపాదించారు.ఆయన విద్యాభ్యాసం ఎంతోమంది సంపన్నుల సౌకర్యాలతో జరిగిన విద్య కాదు. ఎక్కువగా స్వయం కృషితో, అధ్యయనానికే జీవితం అంకితం చేసిన సుబ్బారావు బహుముఖ విజ్ఞానం ఆయన రచనల్లో ప్రతిఫలిస్తూ, భాషా శిల్పానికి భిన్నమైన విలువలు జతచేసింది. నాయిని రచనలు ఆలోచనాత్మకతకు, భావోద్వేగాలకు, తాత్వికతకు ప్రతిరూపంగా నిలుస్తాయి. ఆయన పదాల పరిమళం గుండెను తాకే సౌమ్యతతో కూడినదీ, ఆలోచనలను కదిలించే మాధుర్యంతో కూడినదీ. ప్రకృతి, ప్రేమ, భక్తి, మానవ సంబంధాలు, సామాజిక విలువలు వంటి అంశాలపై ఆయన కలం సాగింది. ఆయన రచనల్లో తెలుగు నేల ఆత్మ స్పష్టంగా ప్రస్ఫుట మవుతుంది. ఆంగ్ల కవుల ప్రభావం ఉన్నప్పటికీ, ఆయన మాటల్లో భారతీయత పుష్కలంగా పరవళ్లు తొక్కుతుంది. 1937లో వెలువడిన 'సౌభద్రుని ప్రణయ యాత్ర' కావ్యం సాహిత్య ప్రపంచానికి పరిచయమైన నాయిని తొలి ప్రథిత రచన. ఇది ప్రేమ భావోద్వేగాన్ని తేటతెల్లంగా, శిల్ప సంపన్నంగా ఆవిష్కరించిన కవిత్వ మణి కూటమి. ఆ తరువాత వచ్చిన 'మాతృ గీతాలు' (1939) మాతృ భక్తికి అక్షర రూపం. 'వేదనా వాసు దేవము' (1964) జీవన వేదనను నిశ్శబ్దంగా పలికించిన భావసంపన్న గాథ. 'విషాద మోహనము' (1970) లో విరహ వేదన, నిస్సహాయత లాంటి సూక్ష్మ మానసికా నుభూతులను మృదువుగా పాఠకుల హృదయాలలో జాగృతం చేశాయి. 1973లో వెలువడిన "జన్మభూమి" అనే మహాకావ్యం దేశభక్తికి అక్షర రూపంగా నిలిచింది. తల్లి భూమిపట్ల ప్రేమ, సమాజ బాధ్యత, దేశ సంఘర్షణలు, ప్రజాస్వామ్య విలువల ప్రతిబింబం వంటి అంశాల సమ్మిళిత రూపం ఈ కావ్యం. ఇది కేవలం కావ్యం మాత్రమే కాదు, భావజాల స్ఫూర్తికి ఒక అక్షర సాక్ష్యం. ఆయన రచనా శైలిలో గంభీరత, సరళత, భావసారంతో కూడిన పద ప్రయోగం, శబ్ద సౌందర్యం, భావలాలిత్యం కనిపిస్తాయి. ముఖ్యంగా ఆయన పదాలు %–% పాఠకులలో ఓ అంతర్మథనను, ఆత్మ సాక్షాత్కారాన్ని కలిగించే శక్తితో నిండినవిగా ఉంటాయి. భావోద్వేగాలు ఆయన కలంలో కదిలే నీరువంటి శుభ్రమైన ప్రవాహంగా పాఠకుని మనసును తడిపేస్తాయి.విశిష్టమైన కవితా సంపదతో పాటు, ఆయన అనేక ముఖ్య రచనలు చేస్తూ తెలుగు సాహిత్యాన్ని దృఢ పరిచారు. 'సౌందర్య లహరి' అనే అనుసృజనాత్మక కావ్యం ద్వారా శంకరాచార్యుల తాత్వికతను తానెరగిన మానసిక ధోరణితో సమన్వయం చేస్తూ మాతృ దేవత భావాన్ని మేల్కొలిపారు. 'విషాద గానం' ఆయన మానవతా విలాపానికి అక్షర రూపం. 'నయనానందం' అనే పద్య సంపుటి, 'కొండవీటి చాటువులు' వంటి హాస్య వ్యంగ్య పద్యాలు నాయిని రచనా వైవిధ్యానికి ప్రతీకలుగా నిలిచాయి.సాహిత్య రచనలతో పాటు, నాయిని స్వాతంత్ర్య ఉద్యమానికి తనదైన పాత్ర పోషించారు. తెలంగాణ సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఆయన, స్వేచ్ఛా భావాన్ని సాహిత్యం లోనూ బలంగా వ్యక్తీకరించారు. పదవీ విరమణ అనంతరం హైదరాబాద్‌కు చేరి, ఆకాశవాణిలో రచయితగా అనేక నాటికలు, ప్రబంధా లు, గ్రామీణ కళా పథాలపై వ్యాసాలు రాశారు. ఆయన వాక్యాలు గ్రామ జీవితాన్ని సజీవంగా చిత్రీకరించాయి. పత్రికల్లో "భాగ్యనగర కోకిల" అనే శీర్షికతో వెలువడిన 25 ఖండికలు ఆయన హాస్య చాతుర్యాన్ని, విమర్శక దృష్టిని, నగర జీవితం పట్ల ఉన్న భావదోష నివారణ ప్రయత్నాన్ని ప్రతిబింబించాయి. అభ్యుదయ భావాలతో కూడిన వ్యాఖ్యలు, ప్రజాస్వామ్యంపై ఉన్న నమ్మకాన్ని చాటి చెప్పే రచనలు నాయినిని ఓ భావవేత్తగా నిలబెట్టాయి. నాయని సుబ్బారావు రచనల ప్రభావం కేవలం ఆయన కాలానికి మాత్రమే పరిమితమై ఉండలేదు. ఆవిధంగా ఆయన కలం ఒక తరం భావ జాలాన్ని నిర్మించింది. ఆయన రచనలు పాఠకుడి అంతఃకరణాన్ని చలించగల శక్తిని కలిగి ఉండటమే కాక, సమకాలీన సంఘటనలకు స్పందించే సామర్థ్యాన్ని కలిగి ఉండేవి. 1930– 1970ల మధ్య తెలుగు సాహిత్యంలో భావ కవిత్వానికి, వ్యక్తిగత అనుభూతులకూ, సామాజిక బాధ్యతకూ మధ్య ఉన్న గల తూలిక బరువును సమతుల్యంగా మోయగల రచయితలలో నాయిని ముందువరసలో నిలిచారు. తన రచనల ద్వారా ఆయన భావ ప్రకటనకు మాత్రమే కాదు, భావ ప్రభావానికి కూడా మార్గదర్శిగా నిలిచారు. ఆయన వాక్యాల్లో కనిపించే భావ గంభీరత పాఠకుని మనసును వెంటాడుతుంది. ఆయన పదబంధాలు అనుకరణకు కాకుండా, అన్వేషణకు ప్రేరణలుగా మారతాయి. సాహిత్యంలో వినోదం, వివేకం, విలాపం, వేదన అన్నీ ఆయన కలంలో మౌన రాగాలవలె ఉంటాయి. తాను జీవించిన కాలంలో రాజకీయ, సాంస్కృతిక, విద్యా రంగాల్లో నాయిని అభిప్రాయాలు విలువైనవి. ప్రత్యేకించి విద్యా. వ్యవస్థపై, ఉపాధ్యాయుల బాధ్యతలపై ఆయన అభిప్రాయాలు ఎంతో ప్రాసంగికంగా నిలిచాయి. "విద్యకు వికాసం ఉండాలి, శిష్యుని హృదయంలో సద్బుద్ధి పూతల్ని నాటే గురువు కావాలి" అన్నది ఆయన నమ్మకం. విద్యార్థుల్లో క్రమశిక్షణ, చింతనశక్తి, సృజనాత్మకతను పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి అనన్యం. ఆయన కాలంలో అభివృద్ధి చెందిన హైబ్రిడ్ సాహిత్య ప్రక్రియల మధ్య నాయిని రచనలు తమ స్థిరత్వాన్ని, విలువను నిలబెట్టు కున్నాయి. భావకవిత్వం లోనూ, తాత్విక ప్రసంగాల్లోనూ, హాస్య రచనలూ కూడా ఒకే వ్యక్తిత్వాన్ని పాఠకుడికి గుర్తు చేస్తాయి. ఇదే నాయిని రచనా శైలికి ముఖ్యమైన లక్షణం – భావాల ఏకత్వం, భావోద్వేగాల సమన్వయం. నాయిని హాస్యవ్యంగ్య రచనల విషయం ప్రత్యేకంగా చెప్పుకోదగ్గది. 'కొండవీటి చాటువులు' వంటి సంకలనాలలో ఆయన చూపిన సామాజిక పరిష్కార దృష్టి, సామాన్యుని భావాలను హాస్యంతో వ్యక్తీకరించగల సామర్థ్యం ఒక విలక్షణత. ఆయన చాటువుల్లో పదాల సరస్యం, సందర్భానికి తగ్గ వాడకం, వ్యంగ్య ఛాయలు నాటకీయంగా పలికేలా ఉంటాయి. ఈ శైలిని ఆయన వ్యక్తిత్వ శైలిగా మార్చుకున్నారు. అంతేగాక, తెలుగు సాహిత్యంలో తాత్వికత, ఆధ్యాత్మికతను కలగలిపే ప్రయత్నంలోనూ ఆయన ముందుండేవారు. 'సౌందర్యలహరి' అనుసృజనలో ఆయన వ్యక్తీకరించిన దేవీభక్తి, రూపసౌందర్యాల చిత్తరేఖలు కేవలం పౌరాణిక గాథలు కాకుండా, అహంకార–అభిమానం మధ్య భక్తిని ప్రతిబింబించే మానసిక ప్రయాణంగా నిలిచింది. తెలుగు భాషాభిమానులూ, సాహితీ విద్యార్థులూ నాయిని రచనలు చదవాలి అనే ఆవశ్యకత ఇప్పటికీ ఉంది. ఆయన రచనలలో ఆవేశం లేదు, విశ్లేషణ ఉందిబీ అలంకారాలు ఎక్కువ కావు, అర్థ గంభీరత అధికంగా ఉంటుందిబీ వ్యక్తిగతత ఉంది కానీ ఆత్మ నిమగ్నత కాదు –ఇవే ఆయన రచనా ధర్మాన్ని ప్రత్యేకంగా నిలబెట్టే లక్షణాలు. ఆయనకు లభించిన "కళాప్రపూర్ణ" బిరుదు, సాహిత్య అకాడమీ గుర్తింపులు, పాఠకుల ప్రశంసలు – ఇవన్నీ నాయిని సాహిత్య సేవకు అద్దం పడతాయి. కానీ అవి ఆయనను నిర్వచించలేవు. ఎందుకంటే ఆయన రచనలు కాలానికి అతీతంగా, భావనకు సమీపంగా ఉన్న మానవీయ అనుభవాల వెల్లవగా నిలుస్తాయి. ఈ తరానికి సాహిత్యాన్ని జీవన శైలిగా అనుసరించే తరం కావాలంటే, నాయిని సుబ్బారావు రచనలు ఒక దిక్సూచి. ఆయన పదాలు – భావనల అక్షర రూపం. ఆయన జీవిత తాత్విక దృక్పథం – మనల్ని ఆలోచింపజేసే మార్గదర్శకం. ఆయన రచనలు – భావాన్ని బలంగా చాటే ఉదాత్త కళారూపం. కుటుంబంగా కూడా నాయిని వారసత్వాన్ని కొనసాగించారు. ఆయన కుమార్తె నాయిని కృష్ణకుమారి ప్రముఖ కవయిత్రిగా, విమర్శకురాలిగా, అనేక అవార్డులు అందుకున్న సాహితీ శక్తిగా వెలుగొందారు. నాయిని సుబ్బారావు 1978 జూలై 8న ఈ లోకాన్ని వీడి అనంతత్వం లోకి ప్రవేశించినా, ఆయన రచనలు తెలుగు పాఠకుల మదిలో చిరకాలం నిలిచి ఉంటాయి.



## నూతన ఎస్ ఐ గా నరేష్ ఆలమూరు పోలీస్ స్టేషన్




**కొత్తపేట జులై 7.విశ్వం వాయిస్ న్యూస్.** ఆలమూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐ గా నరేష్ మండలంలో అసాంఘిక కార్యకలాపాలుకు,బైక్ రేసింగ్,నాటు సారా,లాంటి అసాంఘిక కార్యక్రమాలు చేస్తే సహించబోమని ఈ విధంగా తెలియజేశారు నూతన ఎస్సై కి సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రచార పత్రిక ఆవిష్కరించిన కలెక్టర్



**అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్** ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక ముఖ్య మైన పంట బీమా పథక మని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సోమ వారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రచార పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊహించని వాతావరణ పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలు, తెగు ళ్లు లేదా వ్యాధుల కారణం గా పంట నష్ట పోయిన రైతులకు ఆర్థిక సహాయాన్ని అందించడానికి ఈ పథకం దోహదపడుతుం దన్నారు. రైతులు ఈ యొక్క ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుని పంటలకు నష్టం వాటిల్లిన సందర్భంలో బీమా పరిహారా లను వివిధ దశలలో పొంద వచ్చునన్నారు రైతులు అతి తక్కువ ప్రీమియం చెల్లిం చాల్సి ఉంటుంది. ఖరీఫ్ పంటలకు బీమా మొత్తంలో గరిష్టంగా 2% మరియు రబీ పంటలకు 1.5% చెల్లిస్తారన్నారు. వార్షిక వాణిజ్య మరియు ఉద్యాన పంటలకు 5% వరకు ప్రీమియం ఉంటుందని. మిగిలిన ప్రీమియం మొత్తాన్ని కేంద్రంరాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరిస్తాయ న్నారు.లోటు వర్షపాతం లేదా ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల విత్తడం నాటడం కుదరకపోతే బీమా కవరేజ్ ఉంటుం దన్నారు.ప్రకృతి వైప రీత్యాలైన వరదలు, కరువు, వడగళ్ల వాన, తుఫాను, అకాల వర్షాలు, తెగుళ్ళు మరియు వ్యాధుల వల్ల పంట నష్టం జరిగితే కవరేజ్ లభిస్తుందన్నారు పంట కోసిన తర్వాత పొలంలోఆరబెట్టడానికి ఉంచిన పంటలకు తుఫానులు, అకాల వర్షాల వల్ల నష్టం జరిగితే బీమా వర్తిస్తుందను,వడగళ్ల వాన, జలమయం కావడం ప్రమాదాల వల్ల కలిగే నష్టాలకు కూడా బీమా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, ఎల్ డి ఎం కేశవ వర్మ, ఉద్యాన అధికారి బి.వి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

## వరదలు, విపత్తులు, తుఫాన్లు ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధం కావాలి




**ఐ పోలవరం విశ్వం వాయిస్ న్యూస్, జూలై** గోదావరి వరదలు ప్రకృతి విపత్తులు, తుఫాన్లు సమర్థవంతంగా ఎదుర్కొ నేందుకు మండల స్థాయి యంత్రాంగం సన్నద్ధం కావాలని ఆర్డిఓ కే మాధవి సూచించారు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యా లయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి రుతుపవనాలు గోదావరి వరదలు సమీ పిస్తున్న నేపథ్యంలో ముంపు బాధితులను ఆదుకునేందుకు అన్ని విధాలుగా సర్వ సన్నద్ధం కావాలని ఆదేశించారు. వరదలు ఎదుర్కొనేం దుకు ప్రమాద హెచ్చరిక స్థాయిల ను బట్టి కార్యాచరణ ప్రణాళికలను రూపొం దించుకుని ఆయా హెచ్చరికల నేపథ్యంలో చేపట్టాల్సిన సహాయ కార్యక్రమాలను సమర్థ వంతంగా చేపట్టి ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టం కలుగకుండా అప్రమత్తంగా వ్యవహరిం చాలన్నారు. జిల్లా యంత్రాంగం జిల్లాలో ఏ హెచ్చరిక స్థాయిలో ఏ ఏ ప్రాంతాలు ముంపు బారిన పడతాయో నిర్దిష్ట ప్రామా ణిక నివేదికను రూపొం దించడం జరిగిందని ఆ ప్రకారం సహాయక చర్యలను చేపట్టాలని సూచించారు. రోడ్లపై చెట్లను తొలగించడం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం నిత్య అవసరాలు మూడు నెలలకు సరిపడా నిల్వలు చేయడం, పునరావాస్ కేంద్రాలు పడవలను సిద్ధం చేయడం ,జనరేటర్లు సహాయంతో త్రాగునీటి పథకాలు కొనసాగించడం వంటి తాత్కాలిక సహాయక చర్యలపై దృష్టి చారించా లన్నారు. తాసిల్దారు విజయ శ్రీ ఎంపీడీవో శర్మ ఎలక్ట్రికల్ డి ఈ శ్రీనివాసరావు ఆర్డబ్ల్యూఎస్ డీఈ రాంప్రసాద్ సిఐ మోహన్ రావు ఎస్ఐ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ నిస్వార్థ సేవా ఫలితమే ఎస్సీ వర్గీకరణ

### రాయవరంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### మందకృష్ణ మాదిగ స్ఫూర్తితో యువత కష్టపడాలి.. రాయవరం గ్రామ సర్పంచ్ రామకృష్ణ, లంకచందు సూచన







**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట నియోజకవర్గం,మండల కేంద్రమైన రాయవరంలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా కమిటీ సభ్యులు లంక చందు ఆద్వర్యంలో, గ్రామ సర్పంచ్ చందమల్ల రామకృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తొలుత మాదిగ సామాజిక వర్గ పెద్దలు సాంప్రదాయ డప్పులతో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి, అంబేద్కర్,బాబుజగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, తదుపరి సభను ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపుతూ, మాదిగ జాతి ఆత్మగౌరవం నిలబెట్టేందుకు మందకృష్ణ మాదిగ చేసిన కృషి గొప్పదని, ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ నిమిత్తం 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించారని,ఆ ఫలితం ఇప్పుడు తదుపరి తరాలు అనుభవించడానికి మార్గం సుగమం చేశారని కొనియాడారు,రాజకీయ పదవులకు తలొగ్గక, జాతి మేలుకోరి నిలబడ్డారని గుర్తుచేశారు, నూతనంగా ఏర్పడిన ఎమ్మార్పీఎస్ గ్రామ,మండల కమిటీ, ఎం.ఎస్.పి, ఎం.ఎస్.ఎఫ్, కమిటీల సభ్యులు మందకృష్ణ మాదిగ స్ఫూర్తితో, చురుకుగా పనిచేసి రాబోయే తరాలకు మార్గదర్శకం కావాలని పెద్దలు సూచించారు, అనంతరం కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలిపుతూ, వృద్ధులు వితంతువులకు పండ్లు,ఫలాలను అందించి, మాదిగ సామాజిక వర్గ సీనియర్ పెద్దలు మందపల్లి నాగేశ్వరరావు,చంద్రమళ్ల యాకోబు లను యూత్ సభ్యులు సత్కరించారు. అనంతరం గ్రామంలోని దళితవాడ నుండి మండల కార్యాలయాల ప్రాంగణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ పేట పెద్దలు మందపల్లి నాగేశ్వరరావు, చంద్రమల్ల యాకోబు, వార్డు మెంబర్ మందపల్లి మణెమ్మ కొండలరావు, ఎం ఈ ఎఫ్ సభ్యులు కటకం అబ్బులు, ఇందుగమెల్లి అరుణ్ కుమార్, కందుకూరి గంగరాజు, చంద్రమల్ల చినవీరన్న, తాతారావు, మచ్చా సూర్యారావు, వెదురుపాక గ్రామ మాదిగ సామాజిక వర్గ పెద్దలు బొడ్డపాటి మహేష్, లంక సద్గుణ రావు, ఖండవిల్లి కిరణ్ కుమార్, రాయవరం గ్రామ యూత్ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం జాతి అభ్యున్నతికి పాటుపడుతున్న మందకృష్ణ మాదిగ




కొత్తపేట జులై 7. విశ్వం వాయిస్ న్యూస్.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం పురస్కరించుకుని కొత్తపేట మండల ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ కముజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను కొత్తపేట బస్టాండ్ సెంటర్ వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ జాతికి చేస్తున్న సేవలను ఎమ్మార్పీస్ నాయకులు కొనియాడారు. వారు చేస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రధానం చేయడాన్ని వారు అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కులాలకు సమన్యాయం చేస్తూ ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకుని టిడిపి నాయకులను సత్కరించారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మరియు మందా కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను మండలంలో ప్రతి గ్రామంలోనూ దండోరా నాయకులు కేక్ కటింగ్ చేయడంతో పాటు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల బాబ్జి,కంఠంశెట్టి శ్రీను,వీళ్ళ మారుతి,మిద్దె ఆదినారాయణ,గుబ్బల మూర్తి,కడలి బీమా, వాసంశెట్టి సత్యనారాయణ, ముద్రగడ పణి,కముజు శ్రీను, కాంద్రకోట వి.వి సత్యనారాయణ,నవ్వుంద్రి ధనరాజు,ఉందుర్తి నాగేశ్వరరావు,పల్లేరు తాతాజీ,మల్లెపూడి ముక్తేశ్వరరావు, తొత్తరమూడి గణేష్, మొలగలేటి రాంబాబు, ఆకుమర్తి చిలకన్న, తొత్తరమూడి సత్యనారాయణ,కముజు సంతోష్,పిప్పర అనిల్, ఉందుర్తి బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కళా వెంకట్రావు 125 వ జయంతి వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** స్థానిక రావులపాలెం గ్రామంలో ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర మాజీ రెవెన్యూ శాఖ మంత్రి స్వర్గీయ కళా వెంకట్రావు 125వ జయంతి వేడుకలను వారి కుటుంబ సభ్యులు రావులపాలెం కళా వెంకట్రావు సెంటర్లో సోమవారం ఘనంగా నిర్వహించారు . రావులపాలెం జాతీయ రహదారి సమీపంలో గల కళా వెంకట్రావు కాంస్య విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి గజమాలతో అలంకరించి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా కళా వెంకట్రావు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి స్వర్గీయ కళా వెంకట్రావు జయంతి వేడుకల్లో వారి కుటుంబ సభ్యులు మనవళ్ళు, మునిమనవళ్ళు కూడా పాల్గొనడం చాలా అభినందనీయ మని అన్నారు వారి మునిమనవడు కళా వెంకట్రావును దుస్సాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు వీరిని తలవనిరోజు లేదని, ప్రతిరోజు ప్రతిక్షణం ప్రజలు కళా వెంకట్రావుని స్మరించుకుంటూ ఉన్నారని కళా వెంకట్రావు కోనసీమ,రావులపాలెం ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని నేడు కోనసీమ ముఖద్వారంగా ఖ్యాతిగాంచిన రావులపాలెం మీదుగా జాతీయ రహదారి వెళ్లడానికి అప్పటి ఉమ్మడి మద్రాస్ ప్రభుత్వ పెద్దలతో సంప్రదించి ఎనలేని కృషి చేశారని ఆయన ముందుచూపు వల్లే కోనసీమ ప్రాంతం ఇంత అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు నాడు రావులపాలెం సెంటర్లో జాతీయ రహదారిపై స్వర్గీయ కళా వెంకట్రావు విగ్రహం ఏర్పాటు చేయడానికి తన తండ్రి మాజీ ఎమ్మెల్యే చిర్ల సోమ సుందర్ రెడ్డి ఢిల్లీ వెళ్లి అనుమతులు సాధించి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. సందర్భంగా కళా వెంకట్రావు ముని మనవడు కళా వెంకట్రావు మాట్లాడుతూ తమ తాతగారు కోనసీమ ప్రాంత అభివృద్ధి ప్రదాతగా పేరు ప్రఖ్యాతలు గడించడం తనకు కుటుంబ సభ్యులకు ఎంతో గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వశిష్ట బ్రిడ్జికి గాని గౌతమి బ్రిడ్జి గాని ఆయన పేరు పెట్టి మన ప్రాంత ప్రజలు ఆయన రుణం తీర్చుకోవాలని ఈ విషయాన్ని ప్రభుత్వానికి విన్నవించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో రావులపాలెం జడ్పిటిసి కుడిపూడి శ్రీనివాసరావు ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, సీనియర్ లాయర్ వేణు,సఖినేటివాకుల రాజు వెలగల సత్తిరెడ్డి కొట్టు సత్యనారాయణ బొక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లోయర్ మానేరు డ్యాం పరిసరాల్లో కార్యక్రమంలో మొక్కలు నాటిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

**కరీంనగర్ :** వన మహోత్సవంలో భాగంగా వాకింగ్ ట్రాక్ వద్ద 2 వేలకు పైగా మొక్కలు మహిళలు నాటారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి , ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సాట్ ఛైర్మన్ శివసేన రెడ్డి,కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేంద్ర నగర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మన ప్రాంతమంతా పచ్చదనం తో కాలుష్య రహితంగా మంచి వాతావరణంలో ఉండాలంటే మొక్కలు నాటాలి. మనం పిల్లలని పెంచుకునే విధంగా మొక్కలను పెంచుకోవాలి. బర్త్ డే లకు, పెళ్లి రోజులకు, ప్రత్యేక రోజులకు మొక్కలు నాటాలి. ఒక మొక్కను నాటి దానిని పెంచడం ఒక బాధ్యత గా పిల్లలని పెంచినట్టు పెంచాలి. దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యంతో అక్కడ ఉండే పరిస్థితి లేదని అన్నారు. తెలంగాణ లో కాలుష్య రహితంగా ఉండాలని ప్రభుత్వాలు అనేక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. మొక్కలు నాటడానికి వన మహోత్సవం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో వార్డు లో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలి. మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాలి

## బి జె పి నేత నల్ల పవన్ నివాసానికి విచ్చేసిన రాష్ట్ర అటవీ శాఖ ఐటి అడ్వైజర్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ శాఖ ఐటి అడ్వైజర్ పెన్నమరెడ్డి నాగబాబు అమలాపురం లో బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ నివాసం వద్దకు వచ్చిన సందర్భంలో ఆయనను నల్లా పవన్ నాగబాబు ని దుస్సాలువా తో సత్కరించి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నల్లా విష్ణు మూర్తి , ఏనుగుపల్లి సర్పంచ్ తోలేటి బంగారు నాయుడు , బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు అరిగెల నాని , కె.ఏనుగుపల్లి రామాలయం దేవస్థానం చైర్మన్ సుధా శ్రీను , నందుల సన్నీ , యనమదల వెంకటరమణ , వై.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు గుడ్ సీడ్ పౌండేషన్ రమణారావు ఆర్థిక సాయం.




**అమలాపురం రూరల్ విశ్వం వాయస్ న్యూస్** కామనగరువు పంచాయతీ జంగంపాలెంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమై బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. అగ్ని ప్రమాదంలో వాసంశెట్టి పెద్దిరాజు,కుంచే శాంతమ్మ కుటుంబాలు సర్వం కోల్పోయి నిరాశ్రయులు అయ్యారు.విషయం తెలుసుకున్న అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ సిపి సీనియర్ నాయకులు,గుడ్ సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంచే రమణారావు అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు సాయం అందించారు. సోమవారం బాధిత కుటుంబాలకు సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ చేతులమీదుగా బియ్యం,వంట సామాగ్రి,నిత్యావసరాలు,దుస్తులను గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు.సాయం అందించిన రమణారావుకు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేసారు

## కాగిత వీర వెంకట సత్యనారాయణకు సన్మానం



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** పి.గన్నవరం నియోజవర్గం అయినవిల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకుడు, అయినవిల్లి మండల తెలుగుదేశం మండలం ఐటీడీపీ అధ్యక్షుడు నేదునూరు గ్రామానికి చెందిన కాగిత వీర వెంకట సత్యనారాయణని అంబాజీపేట మండలం పుల్లేటికురు గ్రామానికి చెందిన ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య సోమవారం ఘనంగా సన్మానించారు.

## కేంద్ర పౌరవిమానయాన, సహకార శాఖ సహాయ మంత్రి మురళీధర్ కిసాన్ మోహాల్ కలిసిన జెపి



**కొత్తపేట జులై 7.విశ్వం వాయిస్ న్యూస్** బిజెపి యువ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పాలూరి జయప్రకాష్ నారాయణ (జెపి)న్యూఢిల్లీ లో కేంద్ర పౌరవిమానయాన మరియు సహకార శాఖ సహాయ మంత్రి మురళీధర్ కిసాన్ మోహాల్ ని కలవడం జరిగింది జెపి తో పాటు బిజెపి కొత్తపేట నియోజకవర్గ కో కన్వీనర్ కోటిపల్లి దామోదర్ బిజెపి యువ మోర్చ కొత్తపేట మండల అధ్యక్షులు వలపు శెట్టి కిరణ్ కలిశారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**కొత్తపేట జులై 7.విశ్వం వాయిస్ న్యూస్.** శాసన సభ్యులు బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు కొత్తపేట మండలం, 136 బూత్,శ్రీరామ్ నగర్ కాలనీ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో డోర్ టు డోర్ వెళ్లి సంక్షేమ పథకాలుపై ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో క్లస్టర్ కో ఇన్చార్జ్ బూసి భాస్కర్ రావు,అమలాపురం పార్లమెంటు టీడీపీ కార్యదర్శి %ు% యూనిట్ ఇంచార్జ్ యల్లమెల్లి జగన్ మోహన్,కొత్తపేట మండలం బీసీ సెల్ అధ్యక్షులు దంగేటి చంటి,బూత్ కన్వీనర్ పోలిశెట్టి శ్రీను,దునబోయిన ప్రదీప్,కాజా నారాయణ రావు,రాయుడు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగాఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....

### ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు ఏర్పాటు....



**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం వేడుకలను కాకినాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక నరసన్న నగర్ పాండురంగ స్వామి దేవాలయం ప్రక్కన గల కమ్యూనిటీ హాలులో పేదలకు ఉచిత వైద్య శిబిరం, మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బాబు జగజ్జీవన్ రామ్ యూత్ ఆధ్వర్యంలో దివంగత ఎమ్మార్పీఎస్ నేత కొండేపూడి శ్యాంబాబు స్ఫూర్తితో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మల్లి బాబు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ యువత సేవా కార్యక్రమాలు చేయడం డం అభినందనీయమన్నారు. ఉద్యమ నేత కొండేపూడి శ్యాంబాబు తనకు సుపరిచితుడని, నమ్మిన సిద్ధాంతం కొరకు అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తు చేసుకున్నారు. స్థానిక యువత ఆయన స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శ్యాంబాబు తనయుడు డాక్టర్ కొండేపూడి రాజాజీ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. వర్గీకరణ మందకృష్ణ సుదీర్ఘ పోరాటంతోనే సాధ్యమైందన్నారు. మందకృష్ణ పోరాటం దేశంలోని అన్ని కులాలకు ఆదర్శమని, తన తండ్రి శ్యాంబాబు తనయులుగా ఈ కార్యక్రమం చేయడం గర్వంగా ఉందన్నారు. ఎమ్మార్పీఎస్ పతాకం ఆవిష్కరించి, అభిమానులు కోలాహలం మధ్య కేకు కోసి సంబురాలు చేసుకున్నారు. రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ పి దుర్గరాజు ఆధ్వర్యంలో రక్తసేకరణ జరుగగా ఉచిత వైద్య శిబిరంలో ఫిజిషియన్ డాక్టర్ రవి కిరణ్, అర్థోపెడిక్ డాక్టర్ రమేష్ చంద్ర, జిజిహెచ్ ఏఆర్ఎమ్ఓ డాక్టర్ యండమూరి లావణ్య, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎమ్ విశ్వనాధ్ గంగాధర్, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి....

### జి జి హెచ్ లో సెక్యూరిటీ గార్డ్స్ కు జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయాలి....



**కాకినాడ జి జి హెచ్ : విశ్వం వాయిస్ న్యూస్** ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ అండ్ సెక్యూరిటీ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో యూనియన్ అధ్యక్షులు కె.వి.రామయ్య అధ్యక్షతన గేటు మీటింగ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, పెంచిన 10 గంటలు పని దినాలను ఉపసంహరించుకోవాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు మంజూరు చేయాలని, స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 9వ తేదీన కాకినాడ మెయిన్ రోడ్ లో హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద జరిగే ప్రదర్శనలో కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సంఘటిత, సంఘటన కార్మికులు పాల్గొవాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్ కాంట్రాక్ట్ పరిధి మే నెల ఆఖరునకు పూర్తి అయినదని, జూన్ 1వ తేదీ నుండి కార్తికేయ సెక్యూరిటీ గార్డ్ కొత్త కాంట్రాక్ట్ వచ్చిందని ఆయన అన్నారు. రోజు రోజుకి పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా సెక్యూరిటీ గార్డ్స్ కు కాంట్రాక్టర్ జి.ఓ ప్రకారంగా కనీస వేతనాలు అమలు చేయాలని, 18600 జీతం మంజూరు చేయాలని, రెండు జతలు యూనిఫామ్, షూస్ మంజూరు చేయాలని, సీయల్స్, వీక్లీ ఆఫ్ లు అమలు చేయాలని ఆయన అన్నారు. జీవో ప్రకారంగా జీతాలు మంజూరు లేకుంటే ఉద్యమాలు చేపడుతామని ఆయన అన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారిని పర్మినెంట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ, మధు, జాన్ బాబు, రమణమ్మ, వెంకటేష్, కాటంరాజు తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో టెన్షన్

**వరంగల్ :** ములుగు జిల్లాలో టెన్షన్ టెన్షన్.. నెలకొంది. కాంగ్రెస్ లబ ఃఖీా వార్‌గా మారింది రమేష్ అనే యువకుడి ఆత్మహత్య. పోటాపోటికి నిరసనలకు పిలుపునిచ్చాయి ఇరుపార్టీలు. దీంతో స్థానికంగా టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇందిరమ్మ ఇంటి కోసం రమేష్ అనే వ్యక్తి సూసైడ్ చేసుకోవడం రాజకీయ దుమారం రేపుతున్నది. నేడు బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది.

## ఈనెల 10న నిర్వహించే మెగా పేరెంట్స్ డే

# మీటింగ్‌ను ఉత్సవంలా నిర్వహించాలి

**కాకినాడ కలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్** జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేట్, ఎయిడెడ్ యాజమాన్యాలలోని పాఠశాలు, జూనియర్ కళాశాలు, సాంకేతిక విద్యా సంస్థలలో ఈ నెల 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాలను విద్యా ఉత్సవంలా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మండల అధికారుల, విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు. సోమవారం ఉదయం ఆయన కలెక్టరేట్ కోర్టు హాలు నుండి నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మండల అధికారుల, విద్యాశాఖ అధికారులతో ఈ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మెగా పిటియం-2.0 కార్యక్రమ నిర్వహణలో చేపట్టవలసిన చర్యలను వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పరస్పర అవగాహన, సహకారాలతో విద్య, వ్యక్తిత్వ పరంగా విద్యార్థుల ను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు, విద్యారంగంలో ఉత్తమ ప్రమాణాలను నెలకొల్పేందుకు పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం బృహత్తర స్థాయిలో నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని 1260 ప్రభుత్వ , 596 ప్రయివేట్ , 20 ఎయిడెడ్ ఫాఠశాలలు వెరసి మొత్తం 1876 పాఠశాలన్నిటిలో చదువుతున్న 2,78,932 మంది విద్యార్థులు, అలాగే 141 ప్రభుత్వ, ప్రయివేట్ జూనియర్ కళాశాల్లోని 45,344 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంలో ఈ మెగా పిటియం-2.0 కార్యక్రమాలను ప్రభుత్వ నిర్ధేశాలకనుగుణంగా నిర్వహించను న్నామని ఆయన తెలియజేసారు. కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను అన్ని పాఠశాలు, కళాశా లల్లో 9వ తేదీ నాటికే ప్రణాళికాబద్దంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు, పేరెంట్-టీచర్ అసోసియేషన్లు, ప్రధానోపాధ్యా యుల సమన్వయంతో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఇందుకు అంశాల వారిగా అనుసరించాల్సిన ప్రత్యేక చెక్ లిస్టును కలెక్టర్ సూచించారు. మెగా



పిటియం నిర్వహణ పర్యవేక్షణకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఏర్పాట్ల ప్రగతిని సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక అధికారులు ప్రజా ప్రతినిధులను, స్థానిక ప్రముఖులను ఆహ్వానించి కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. ఆహ్వానం, బడ్జెట్, కోనుగోళ్లు, పాఠశాల పరిశుభ్రత, సుందరీకరణ, పర్యావణ భద్రత, రెసెప్షన్, సిట్టింగ్ ఏర్పాట్లు, ప్రగతి నివేదిక తయారీ, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు, ఆహారం, త్రాగునీరు, క్రమశిక్షణ, పార్కింగ్, వైద్య సహాయం, గ్రీన్ పాస్ పోర్టు, డాక్యుమెంటేషన్, ఫొటో,వీడియో కవరేజి, తల్లికి వందనం, మీడియా కవరేజి ల కొరకు కమిటీలను ఏర్పాటు చేసి ఆయా విధులను అప్పగించాలని తెలిపారు. విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులు అందరూ ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనేలా ఆహ్వానించి, హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందించాలని, విద్యార్థి వికాశంపై వారికి వివరించాలన్నారు. అలాగే విద్యార్థుల హెల్త్ కార్డులను తల్లిదండ్రులకు చూపి, వారి పోషణ, ఆరోగ్య రక్షణ గురించి వారితో చర్చించాలన్నారు. మాదక ద్రవ్యాల వల్ల దుష్ప్రభావలు వివరించి, వాటి నుండి విద్యార్థులను దూరంగా ఉంచడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయల పాత్రలను తెలియజేయాలన్నారు. విద్య ప్రోత్సాహనికి, పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. గ్రీన్ పాస్ పోర్టు %-% అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం క్రింద ఆశక్తి కలిగిన విద్యార్థి ఇంటి దగ్గర గాని, పాఠశాలలో గాని, పబ్లిక్ స్థలంలో ఒక మొక్క నాటేందుకు అవసరమైన మొక్కలను మండల స్టాక్ పాయింట్ల నుండి ముందే సేకరించి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అమ్మపేరుతో మొక్క నాటి పోర్టల్ లో ఫోటోలు అప్ లోడ్ చేసిన విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్ట్ జారీచేయాలని తెలిపారు. తల్లికి వందనం అంశం ద్వారా అమ్మ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించి, వారి తల్లులకు పువ్వులతో పాదాభివందన కార్యక్రమం నిర్వహించాలన్నారు. మెగా పిటియం 2.0 కార్యక్రమాలకు హాజరైయ్యే తల్లుల కొరకు ముగ్గులు పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ వంటి క్రీడలు, తండ్రులకు టగ్-ఆఫ్-వార్ పోటీలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలు, కళాశాలల్లో నిర్వహించిన మెగా పిటియం కార్యక్రమాలను ఫొటో, వీడియో డాక్యుమెంటేషన్ చేయాలని, కార్యక్రమం జరిగేపుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి, పిటిఏ సభ్యులు, అతిధుల చిత్రీకరణ 30 నుండి 40 సెకండ్ల లైవ్ వీడియోలను లీప్ యాప్ లోననీ పిటియం పోర్టల్ లో అప్ లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డిఆర్ఓ జ. వెంకట్రావు, డిఈఓ పి. రమేష్, సమగ్ర శిక్ష ఏపిసి వేణుగోపాల్, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల అధికారులు పాల్గొన్నారు

# జులై 9 సమ్మె జయప్రదం కోరితూ బైక్ ర్యాలీ...

## 75% స్థానికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్..

**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కాకినాడ నగరంలో బైక్ ర్యాలీని సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా బేబీరాణి మరియు ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తొకల ప్రసాద్, ఐఎన్టీయుసి ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, ఏఐసీసీటియు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ మాట్లాడుతూ,

కాకినాడ జిల్లాలో ఉన్న పరిశ్రమలన్నిటిలో 75% ఉపాధిని స్థానికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం పని గంటలను పెంచుతూ చేసిన తీర్మానాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధపడాలని పిలుపునిచ్చారు. 10 శాతంగా ఉన్న పెట్టుబడిదారుల దగ్గర దేశమొత్తం సంపదలో 57% కేంద్రీకృతమై ఉందని, మిగిలిన 43 శాతం సంపద మాత్రమే 90 శాతం ప్రజలదని, ప్రపంచంలో 50వ పేదదేశంగా భారత్ నిలవడానికి బీజేపీ మోడీ మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలే కారణమని విమర్శించారు. పేద, ధనిక అంతరాలలో భారత్ ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండగా, ప్రపంచ 5 వ ఆర్థికవ్యవస్థగా ఎదిగిందని చెప్పుకోవడానికి మోడీ ఏమాత్రం సిగ్గుపడటంలేదని విమర్శించారు. కార్పొరేట్ శక్తుల






ప్రయోజనాలకె 4 లేబర్ కొడ్లను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఇవి అమలులోకి వస్తే కార్మికవర్గం 200 ఏళ్ల వెనుకటి పరిస్థితులకు నెట్టబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని 45 కోట్ల మంది కార్మికవర్గం సమ్మె చేయడానికి సిద్ధపడుతుందని, కాకినాడ జిల్లాలో కార్మికులు, ఉద్యోగులు, మేధావులు ప్రజాస్వామిక వాదులందరూ కూడా సమ్మె పోరాటాలలో పాల్గొని మోడీ కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, జిల్లా కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, ఆశా వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్సులు అంకాడి పద్మావతి, భారతీప్రియ, ఏపీ అంగన్వాడీ కాకినాడ ప్రాజెక్ట్ కార్యదర్శి జ్యోతి, మెడికల్ రీప్స్ యూనియన్ నగర అధ్యక్షులు అప్పులస్వామి, కార్యదర్శి వర్మ, రామకృష్ణ, సంసుద్దీన్, శ్రీరామ్, శ్రీనివాస్, పోర్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు కుమారస్వామి, చిట్టిబాబు, మెస్ వర్కర్స్ యూనియన్ అనపర్తి ఏడుకొండలు, 104 ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఐసీసీటీయూ నాయకులు పి.నరసరాజు, బి.రవి, కె. కమలాకర్, ఐఎన్టీయుసి నాయకులు కరీముల్లా, వివి రమణ, డి.శివ, బలరాం, సుధీర్, ఏఐటీయూసీ నాయకులు బొబ్బిలి శ్రీనివాస్, బంగారు రాజేష్, సత్యన్నారాయణ, శ్రీను, ఐఎఫ్టియు నాయకులు ఆర్ రఘువులు, మల్లవరపు రాజబాబు, కె.నరసింహ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగ బదిలీ యత్నాలు - విధులకు సిబ్బంది నామాలు

# ఐదేళ్ళ కాలం పూర్తితో తప్పని ఇబ్బందులు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఐదేళ్ల సేవా కాలపు పరిమితి దాటిన గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల బదిలీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నెల 30వ తేదీలోగా బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. బదిలీల అనంతరం ఉద్యోగుల వివరాలను, రాష్ట్ర ప్రభుత్వ హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్‌లో వచ్చే నెల 10వ తేదీలోగా పొందుపరచాలి. వార్డు, గ్రామ సచివాలయాల్లో ఈ ఏడాది మే 31 నాటికి ఐదేళ్లు పూర్తయిన ప్రతీ సచివాలయ ఉద్యోగిని బదిలీ చేస్తారు. ఉద్యోగుల హేతుబద్దీకరణతోపాటు బదిలీల పక్రియ పూర్తి చేసేలా ప్రభుత్వం మార్గదర్శకాలను జారీచేసింది. సచివాలయ ఉద్యోగుల హేతుబద్దీకరణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీచేసింది. అందుకు క్లస్టర్లను పరిగణలోకి తీసుకుంది. పట్టణాలు, పల్లెల్లో రెండు సచివాలయాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేశారు. జనాభా నిష్పత్తిని బట్టి ఆరుగురు, ఏడుగురు, ఎనిమిది మంది సిబ్బంది ఉండేలా సచివాలయాలను మూడు కేటగిరిలుగా విభజించారు. క్లస్టర్ పరిధిలో సిబ్బందిని హేతుబద్దీకరణను ప్రామాణికంగా తీసుకున్నారు. ఉదాహరణకు సర్వేయర్ ఒక క్లస్టర్ పరిధిలో ఒక సచివాలయంలో ఉంటే రెండింటిలోను విధులు నిర్వ హించాలి. సర్వేయర్ లేని సచివాలయాలకు కొత్త పోస్టింగ్ ఇవ్వరు. సదరు క్లస్టర్ పరిధిలో సర్వేయర్ రెండు సచివాలయాల బాధ్యతలు నిర్వహిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది హేతుబద్దీకరణకు ఇదే సూత్రాన్ని అనుసరించింది. మిగులు సిబ్బందిని ఇతర సచివాలయాలకు, ఇతర మండలాలకు పంపిస్తారు. అవసరం లేదనుకుంటే అదే సచివాలయంలో మిగులు సిబ్బంది పని చేయనున్నారు. బదిలీల్లో దృష్టి లోపం, వినికిడి, ఇతర సమస్యలు వున్న దివ్యాంగులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. ఆర్యోగ సమస్యలు వున్న వారికి ఇదే వర్తిస్తుంది. దృష్టి లోపం వున్న ఉద్యోగులకు బదిలీల నుంచి



మినహాయింపు ఇచ్చారు. సదరు ఉద్యోగి విజ్ఞాపన మేరకు బదిలీ చేయాలని దిశా నిర్ధేశం చేసింది. కోరుకున్న చోట ఖాళీ ఉండాలి. ఇలా పలు మార్గదర్శకాలను సూచించింది. దీనికి అనుగుణంగానే బదిలీలు చేస్తున్నారు. ఈ బదిలీలు మునిసిపాల్టీలు వారీగానా, లేదా జిల్లా ప్రాతిపదికన అనే దానిపై స్పష్టత రావాల్సి వుంది. గ్రామ సచివాలయాల్లోనూ ఇదే గందరగోళం ఉంది. గందరగోళం ఉన్నప్పటికీ బదిలీల ప్రక్రియను ఈ నెల 30 వ తేదీలోగా పూర్తి చేయాలి గనుక ఐదేళ్ళు నిండిన ఉద్యోగులు బదిలీ ప్రయత్నాల్లో మునిగిపోయి వారి అసలు విధులకు డుమ్మా కొడుతున్నారు. సచివాలయాల ఉద్యోగులు ఐతే స్థానిక పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో, ఈవోపీఆర్డీ, డిల్.పీ.ఓ., డి.పి.ఓ., చివరకు జిల్లా కలెక్టర్, వీరందరి కన్నా ప్రాముఖ్యంగా వీరు ఏ ప్రాంతానికి బదిలీ కోరుకుంటున్నారో ఆ నియోజకవర్గం ఎమ్మెల్యేల అంగీకారం కోసం వారి చుట్టూ రోజూ పదే పదే ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. బదిలీలకు అవకాశం ఉన్న మండల ప్రజా పరిషత్తు కార్యాలయం పరిధిలోని మిగతా శాఖల ప్రభుత్వ ఉద్యోగులదీ అదే తీరు. దీంతో ఆయా ఉద్యోగులు తరచూ విధులకు డుమ్మా కొడుతున్నారు. ఏదో హాజరు వేసుకోడం, బదిలీ పనిపై వెళ్ళిపోవడం... రోజూ ఇదే మాదిరి పరిస్థితి. ఇది అనివార్యంగా జరుగుతుండంతో ఈ విధులు ఎగ్గొట్టడాన్ని ఏ అధికారీ కూడా నియంత్రించలేకపోతున్నారు. బదిలీ ఉద్యోగులు తమ విధులకు తరచూ డుమ్మా కొడుతూ గైర్హాజరు అవుతున్న విషయమై తమ గ్రామ ప్రజలకు జరుగుతున్న ఇబ్బందులను విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు గొర్లె నాగేశ్వరావు మీడియా ప్రకటనలో సోమవారం సాయంత్రం వెల్లడించారు. ఆయన మాటల్లోనే యధాతథంగా... కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కొంతంగి కొత్తూరు రైతు భరోసా కేంద్రంలో గ్రామ ఉద్యైయానవన శాఖ సహాయకుడు తరుణ్ తరచూ విధులకు డుమ్మా కొడుతున్నాడు. ఈయన అందుబాటులో లేక మా ఊరి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయంలో ఏ రోజు విధుల్లో ఉంటాడో తెలియడం లేదు. ప్రభుత్వ రాయితీ ఎరువులు, విత్తనాలను రైతులకు పంపిణీ చేసేందుకు ఈ హాయకుడు అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాక ప్రభుత్వం రైతులకు ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ఆన్లైన్లో పేర్లు లేని రైతులు తమ ఫిర్యాదులను ఈరోజు (సోమవారం ) పట్టాదారు పాసుపుస్తకం నకలు, ఆధార్ కార్డు నకలు కాపీలతో గ్రీవెన్స్ లో ఇద్దామని చాలా మంది ఎదురు చూస్తుంటే తరుణ్ అందుబాటులో లేడు. సరే రైతుల సమస్యలను మండల వ్యవసాయశాఖ అధికారి పడాల గాంధీకి చెపుదామనుకుంటే ఆయన ఫోన్ ఎత్తరు. ఇలాగైతే ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎలా చేరతాయని కొంతంగి గ్రామ జనసేన నాయకుడు, విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు గొర్లె నాగేశ్వరావు ఓ రైతుగా మీడియా వద్ద తన ఆవేదన వ్యక్తం చేసారు.



# అన్ని వర్గాల నిరుపేదలకు వికసిత్ భారత్ ఫలాలు

## – ఇసుక అక్రమాలు నిరూపిస్తే రాజీనామా?

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** భారత్ ను 2047 నాటికి "వికసిత్ భారత్" సంకల్పంతో అగ్రగామిగా నిలిపి, వికసిత్ భారత్ ఫలాలు అన్ని వర్గాల నిరుపేదకు అందాలన్నదే మోడీ ధ్యేయమని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. సోమవారం రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సుమారు 13.14 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాదరాడ బహిరంగసభలో దగ్గుపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వం సంక్షేమం ముసుగులో కొండలు, ఇసుక, చెరువులు, లిక్కర్, గంజాయిలతో భయానక వాతావరణం ఉండేదని, ఎన్డీఏ ప్రభుత్వం ఏడాది పాలనలోనే అభివృద్ధి, సంక్షేమంతో పాటు 9.50లక్షల కోట్లతో రాష్ట్రంలో పెట్టుబడి పడ్డానికి ఒప్పందాలు సిద్ధంగా ఉన్నాయని, వాటికి మౌలిక వసతులు కల్పనే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్రం ముందుకు వెళుతుందన్నారు. గత ప్రభుత్వం పోలవరం, రాజధాని పూర్తిగా అటకెక్కించాయని, డబల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో పోలవరానికి 14వేల కోట్లు, అమరావతికి 15వేల కోట్లు,12,500 స్టీల్ ప్లాంట్ అభివృద్ధి, వైజాగ్ రైల్వే జోన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. శాసనసభ్యులు బత్తుల మాట్లాడుతూ నియోజకవర్గంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లను పోలీసుల సహకారంతో అదుపు చేసామన్నారు. నియోజక వర్గంలో చంద్రబాబు, పవన్, పురందేశ్వరి ఆశీస్సులతో రాష్ట్ర అటవీశాఖ అకాడమీ, కలవచర్లలో 104 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్, విమానాశ్రయం వద్ద 25ఎకరాల్లో ఐటి పార్క్, 36 కోట్లతో నరసన్న ఆలయం అభివృద్ధి, కనుపూరు భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయం అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించారన్నారు. వైసిపి ప్రభుత్వం రీసర్వే పేరుతో రాజానగరం మండలంలో సుమారు 28 ఎకరాలు స్వాహా చేశారని, ఆ బాగోతం త్వరలో బయటపెడతామన్నారు. నియోజకవర్గంలో ఇసుక అక్రమరవాణా జరుగుతున్నట్లు నిరూపిస్తే, శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తానన్నారు. బొడ్డు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్డీఏ పాలనపై ప్రజల సంతృప్తిగానే ఉన్నారని, క్షేత్రస్థాయి కుటుంబాల లో ఇంకా వెలితి కనిపిస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ పురందేశ్వరి శాసనసభ్యులు బత్తుల కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తులు వెంకటలక్ష్మి, బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, నీరుకొండ వీరన్న చౌదరి, ఏపీఆర్ చౌదరి, అడపా సుధీర్, జనసేన పార్టీ నాయకులు అడ్డాల శ్రీను, మేడిశెట్టి శివరాం, కిమిడి శ్రీరామ్, తెదేపా నాయకులు కంటే నాగకేశవరావు, పెందుర్తి అభిరామ్, రొంగల శ్రీనివాస్, దూది కాంతారావు,తెలగంశెట్టి శ్రీనివాస్, గంగిశెట్టి చంటిబాబు, చిట్టిప్రోలు పద్దరాజు, పుప్పాల వెంకటరత్నం, ఎంపీడీవో అశోక్ కుమార్, జేఏ ఝాన్సీ, పంచాయతీరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సుపరిపాలన తొలి అడుగుతో ప్రజలు సంతోషం వ్యక్తం

**– కూటమి పాలనలో సంతోషంగా ఉన్నామని ప్రజలు చెబుతున్నారు.. – పిల్లలందరికీ తల్లికి వందనం నగదు వేశారని మహిళలు సంతోషం**

**– సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్,ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్, కుడుపూడి సత్తిబాబు**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి పాలనలో ఎలాంటి ఇబ్బందులూ లేవని, సంతోషంగా ఉన్నామని మహిళలు చెబుతున్నారని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్,3వ వార్డు టీడీపీ ఇన్చార్జి కుడుపూడి సత్తిబాబు తెలిపారు.సోమవారం స్థానిక 3వ వార్డులో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగింది.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారుఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి ప్రజలకు ఇంకా ఏం కావాలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుడిపూడి సత్తిబాబు మీడియాతో మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్ళనా తమకు ఏ ఇబ్బందులూ లేవని, గతంలో వైసీపీ పాలనలో చాలా ఇబ్బందులు ఉండేవని ఇప్పుడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక తమకు ఇద్దరు పిల్లలు ఉంటే ఇద్దరికీ, ముగ్గురు పిల్లలు ఉంటే ముగ్గురికి తల్లికి వందనం నగదు వేశారని మహిళలు సంతోషంతో చెబుతున్నారని పేర్కొన్నారు.గత వైసీపీ పాలనలో ఇంటిలో ఒక బిడ్డకే అమ్మ ఒడి నగదు జమ చేసేవారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటూంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకంలో భాగంగా నగదు జమ చేశారని ఆయన చెప్పారు.వైసీపీ పాలనలో రేషన్ కార్డులు లేని వారికి కొత్త కార్డులు జారీ చేయలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క రాజమండ్రి సిటీలోనే ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చొరవతో 5,200 కొత్త రేషన్ కార్డులు అందచేస్తున్నారని కుడుపూడి సత్తిబాబు హర్షం వ్యక్తంచేశారు. అభివృద్ధి సంక్షేమం సమానంగా జరుగుతున్నాయని, రాజధాని అమరావతి,పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నా యని ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.మంత్రి నారా లోకేష్ ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకంలో నగదు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నందుకు కుడుపూడి సత్తిబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నేతలు, తెలుగుదేశం పార్టీ మహిళలు, యువత, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకం

**రాజ్యాధికారం సాధించాలంటే ఐక్యంగా పోరాడాలి**

**సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**

**నగర శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వైరాల అప్పారావు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నగర శాఖ నేతృత్వంలో సోమవారం రాజమహేంద్రవరం సిమెంట్రిపేట, బైపాస్ రోడ్ లోని బాబుజగజ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు, ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హాజరయ్యారు. ముందుగా సిమెంటరీపేటలో ఏర్పాటు చేసిన మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 వసంతాలు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేశారని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఏదైతే సాధించాలని తలంచారో వాటి సాధనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయని అన్నారు. ఆ సహాయస హకారాలు అందిపుచ్చుకొని అందరం ముందుకు సాగుదామని సూచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న మేలును వాడవాడలా తీసుకువెళ్లాలని పిలుపు ఇచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన చేసిన పోరాట ఫలితాలను నేడు అనేక వర్గాల వారు అనుభవిస్తున్నారని కొనియాడారు. ఒకప్పుడు ఎమ్మార్పీఎస్ అంటే గుర్తింపు లేదని అయితే ప్రస్తుతం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎక్కడ ఉన్నారో గుర్తించి అందరూ అక్కున చేర్చుకొని పక్కన కూర్చోబెట్టుకుంటున్నారని అన్నారు. అందరూ ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధించగలమని సూచించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆశయాలు సాధించాలంటే విడివిడిగా పోరాడితే సాధ్యం కాదని, అందరూ కలిసి పోరాడితే సాధించగలమని అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వైరాల అప్పారావు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలకు , ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు విచ్చేసిన రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, టిడిపి నాయకులు, ఓఎన్జిసి మాజీ ఉద్యోగి చెల్లుబోయిన సూర్యనారాయణమూర్తిలకు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి నాయకులు సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ అంటే తనకు అభిమానమని పేర్కొన్నారు. చిన్నపిల్లల గుండె ఆపరేషన్ కోసం పోరాడడం ద్వారా ఆరోగ్యశ్రీ పథకం తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నగర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి, పేదలకు అన్నదానం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులు తోలేటి రాంప్రసాద్ మాదిగ, జిల్లా అధ్యక్షులు గడ్డం వినోద్ కుమార్ మాదిగ, సిర్రా గోపి మాదిగ,ఎం ఎస్ పి ఇన్చార్జ్ వైరాల రమేష్ మాదిగ, కూరాకుల రాజు మాదిగ, రాచర్ల సుధా మాదిగ, ఉప్పాటి అప్పారావు మాదిగ, కే. శ్రీను మాదిగ, మోర్స బాలు మాదిగ, అర్జున్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, ప్రతాప్ మాదిగ, శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గోవధ నిషేధం,హిందూ దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి

**ప్రభుత్వం నుంచి స్పందన లేదు.. ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం...**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గోవధ నిషేధం,హిందూ దేవాలయాల పరిరక్షణ, విషయంలో ఏడు రోజులుగా చేస్తున్న నిరాహార దీక్ష ఆమరణ నిరాదశగా మారబోతోంది.ఈనెల 10వ తేదీ నుంచి మాతృ రూపిణి సేవా సంస్థ మందిరంలో అజ్జరపు హరిబాబు నిరవధిక ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నారు.ఈ విషయాలను సోమవారం నాడు మందిరంలో పాత్రికేయ సమావేశంలో వెల్లడించారు.తాము ఎన్నో నెలలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తూ వచ్చామని ఎక్కడా స్పందన కనిపించలేదు అన్నారు.కనుక ఈనెల 10 నుంచి ఆమరణ దీక్ష కు పూనుకున్నట్లు తెలిపారు.9వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్లు వెల్లడించారు. తమ ప్రధాన డిమాండ్ హైందవ లోకమంతా హర్షిస్తోందని తెలియజేశారు తమ డిమాండ్లు హామీ ఇవ్వడానికి ప్రభుత్వానికి ఎంతో సమయం పట్టదని కానీ ఎందుకో శ్రద్ధ చూపట్లేదు అన్నారు. కనుక ఈ నెల 10 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేయనున్నట్లు అజ్జరపు హరిబాబు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు దేశి రెడ్డి బలరామనాయుడు, నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దూర్వాసుల సత్యనారాయణ, ఆధ్యాత్మికవేత్త కృష్ణశాస్త్రి మాతృ రూపిణి సేవా సంస్థ నిర్వాహకులు భాస్కర్ రెడ్డి ,బిజెపి నాయకులు నిడమర్తి వెంకట్,హిందూ చైతన్య వేదిక నాయకులు ఋషి, యువజన బ్రాహ్మణ నాయకుడు శ్రీపాద సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.




## పెద్దేవం గ్రామంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుక ఘనంగా

**– ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో సిర్రా గోపి**



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో పెద్దేవం గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుక, ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ సిర్రా గోపి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా గోపి మాట్లాడుతూ అణగారిన వర్గాల కొరకు, ఏబిసిడి వర్గీకరణ కోసం 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసిన ఏకైక నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని, గుండె జబ్బుల పిల్లల కొరకు ఆరోగ్యశ్రీ సృష్టికర్తని ఎన్నో మహోన్నతమైన ఉద్యమాలు నాంది పలికిన మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతి బిడ్డలందరికీ ఉద్యమ నమస్కారములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, సిరా గంగారావు, గడ్డం విజయభాస్కర్ , ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రెసిడెంట్ గడ్డం వినోద్ కుమార్, నియోజవర్గ ఇన్చార్జి ముప్పిడి దానియేలు, గ్రామ యువత ,ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిత్య విద్యార్థుల స్వచ్ఛభారత్!



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పి. జి.కళాశాల ఎన్.ఎస్?ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల సమీపంలో రెడ్డి బాబు మోటార్స్ కు ఎదురుగా నన్న ప్రాంగణంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ప్రేరణతో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు పర్యవేక్షణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం అత్యంత విజయ వంతమైంది. వ్యర్థ పదార్థాలను తొలగించి ప్లాస్టిక్ ను ఏరి వేసి, అనవసర మొక్కలను తొలగించి పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమం లో ఎఫ్ ఎస్ ఎస్.సభ్యులు కె.సుధాకర్ పట్నాయక్, డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు, పోలుకొండ సాయి, కె. మహేశ్వరి లు స్వయంగా పాల్గొని వాలంటీర్లకు ప్రేరణ నిచ్చారు. పూర్వ విద్యార్థి చరణ్ మౌళి అత్యుత్సాహాన్నిచ్చి నడిపించారు. ఎన్ఎస్ఎస్ నాయకుడు వినయ్, సుమ,శ్రావణి యశస్విని తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ బి హెచ్. వి.రమాదేవి సహకరించారు. ఎన్నో కార్యక్రమాలు నిర్విరామంగా చేస్తున్న డాక్టర్ జి. వి.ఎస్ బృందాన్ని ప్రిన్సిపాల్స్ సిహెచ్ ఫణి కుమార్ ఎస్. కె. ఎన్.రెహ్మాన్ చంద్రశేఖర్, రామకృష్ణలు అభినందించారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయండి.

## - ఎంపీ పురందేశ్వరి.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి భాజపా శ్రేణులన్నీ సంయుక్తంగా కృషి చేయాలని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. సోమవారం కోరుకొండ భాజపా కార్యాలయంలో భాజపా మండలఅధ్యక్షులు అడపా సుధీర్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి భాజపా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ 11 ఏళ్ల మోదీ పాలనలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. మోదీ అంకితభావం, సేవా దృక్పథం, సడలని సంకల్పంతో ముందుకు సాగుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ సడలని సంకల్పంతో వ్యాక్సిన్ తయారు చేయించి, ప్రపంచ దేశాలకు 220 కోట్ల డోసులు ఉచితంగా పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.80కోట్ల మందికి ఉచిత రేషన్ తో పాటు వికసితభారత్ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ లో అన్ని రంగాల్లోనూ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి, 2047 నాటికి రాష్ట్రాన్ని అగ్రగామిక నిలపడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. భాజపా నాయకులు, కార్యకర్తలు అందరూ సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి, స్థానిక ఎన్నికల్లో పార్టీ బలాన్ని నిరూపించాలన్నారు. పార్టీలో అంతర్గత సమస్యలు ఉంటే వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, భాజపా నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి, ఏపీఆర్ చౌదరి, మోది సత్తిబాబు, అడబాల గణపతి, అడపా సుధీర్, నీలపాల వెంకన్న, మద్దిపాటి రజిని, మూడు మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రాపురం డంపింగ్ యార్డ్ పరిశీలించిన కలెక్టర్

**అమలాపురం ,జిల్లా ప్రతినిధి , విశ్వం వాయిస్, న్యూస్ జూలై 7:** డంపింగ్ యార్డ్ నిర్వహణ అనేది పర్యావరణ పరిర క్షణ మరియు ప్రజారోగ్యా నికి అత్యంత కీలకమైన అంశమని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మున్సి పల్ అధికారులకు సూచిం చారు సోమవారం స్థానిక. పట్టణంలో ఎన్నో సంవత్స రాలుగా సేకరిం చబడిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించిన డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్థానిక మున్సిపల్ అధికారులు సంయుక్తంగా సందర్శించారు. సమర్థవం తమైన నిర్వహణ లేకపోతే డంపింగ్ యార్డు లు తీవ్ర మైన సమస్యలు సృష్టించి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతాయని ఆయన స్పష్టం చేశారు. పేరుకు పోయిన చెత్తను లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ చేసి ఆ చెత్త నుండి మట్టి, ప్లాస్టిక్, ఇతరాలు వేరు చేసే ప్రాసెసింగ్ పరికరాన్ని పరిశీలించి వేరు చేసే ఏజెన్సీ అయిన తరుణి ఏజెన్సీస్ కాంట్రాక్టర్ వారితో 22,500 టన్నుల చెత్త త్వరగా ప్రాసెసింగ్ చేయాలని ఆదేశించారు. స్థానిక పురపాలక సంఘం లో ప్రతిరోజు ఎంతమేర చెత్త సేకరణ జరుగుతుంది అనే విషయాలు మున్సిప ల్ కమిషనర్ రాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రైవేటు భవనంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆయన సందర్శిం చారు. దోమల నుండి రక్షణ కొరకు వసతి గృహ కిటికీల కు గుమ్మాలకు దోమల మెస్సులు ఏర్పాటు చే యాలని ఆదేశించారు. వసతి గృహంలో వసతి పొందుతున్న 134 మంది బాలికల వ్యాయామం కొరకు ప్రక్కనే ఉన్న మున్సిపల్ పార్కు యందు కొంతమేర స్థలాన్ని కేటా యించి చుట్టూ ప్రహరి గోడ నిర్మించి బాలికల కొరకు క్రీడా ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులు ఆదేశించారు. తడి పొడి చెత్తలు పునర్వి నియోగం రీసైక్లింగ్ ప్రాపర్ గా నిర్వహిస్తూ ఎటువంటి దుర్గంధం జనావాసాలకు వ్యాప్తి చెందకుండా జాగ్రత్త లు పాటించాలన్నారు. డంపింగ్ యార్డ్ నుండి క్రిమి కీటకాలు




వ్యాప్తి చెందకుండా క్రిమిసంహారక చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం అన్న క్యాంటీన్ నిర్వహణ తీరును ఆయన పరిశీలించి మాట్లాడుతూ అందరి ఆకలి తీర్చే అక్షయ పాత్రగా అన్న క్యాంటీన్లు సమర్థవం తంగా నిర్వహిం చాలన్నారు అన్నదానాన్ని మహాభాగ్యంగా భావిం చాలన్నారు కేవలం రూ 5 లకే ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం రాత్రి భోజనాలు ఏర్పాటు చేయ డం జరుగుతుంద న్నారు నాణ్యమైన భోజనం పరిశుభ్రమైన వాతావర ణంలో పెట్టే విధంగా ఆర్టిజిఎస్, ఐ వి విఆర్ఎస్ లద్వారా లబ్ధిదారుల అభి ప్రాయాలను ప్రభుత్వం సేకరిస్తుందన్నారు. క్యాంటీ న్లో మెనూ ప్రకారం సమయ పాలన పాటిస్తూ నాణ్యత ప్రమాణాలతో తాజాగా భోజనాన్ని వడ్డించాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచిం చారు. భోజన నాణ్యత సంతృప్తి స్థాయి లను లబ్ధిదారులు అడిగి తెలుసుకోగా వారు భోజన నాణ్యత పట్ల సంతృప్తిని వ్యక్తం వ్యక్తం చేశారన్నారు క్యాంటీన్లో వంట పాత్రలు కంచాలు పరిశుభ్రత శు భ్రత కు వాడే సర్ఫులు, సబ్బు లు , టోకెన్ల జారీ, భోజనం వడ్డన వంటి ప్రక్రియలతో పాటు మౌలిక వసతులను ఆయన క్షుణ్ణం గా పరిశీలిం చారు. పరిశుభ్రతకు అత్యం త ప్రాధాన్యత నివ్వాలని ఆయన స్పష్టం చేశారు దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించి దాతృత్వాన్ని చాటుకోవా లన్నారు ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అన్న క్యాం టీన్ నిరుపేదల ఆకలి తీర్చడంలో కీలకంగా మారాయన్నారు..విధ రంగాలలో జీవనోపాధి పొందుతున్న చివరి స్థాయి కార్మికులు అన్న క్యాంటీ న్లను ఆశ్రయించి ఆకలి తీర్చు కుంటున్నారనడం లో ఏమాత్రం అతిశయోక్తి లేదని తెలిపారు. దిగువ స్థాయి రోజువారి చిరు వ్యాపారస్తుల పాలిట ఈ క్యాంటీన్లు ఒక వరంగా మారి ఆకలిని తీర్చడంలో కీలక భూమిక పోషిస్తు న్నాయన్నారు అన్ని వర్గాలకు చెందిన పేదలు, పూటగడవని నిరుపేదలు మాత్రమే కాదు మధ్య తరగతి వారు అన్న క్యాంటీన్లకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నార న్నారు హెూటళ్ల కు వెళ్లే ఆర్థిక స్తోమత లేని వారు ఒక్కసారైనా అన్న క్యాం టీన్లో తిందాం అనే ఆసక్తితో ఆటో డ్రైవర్లు, కూరగా యలు, పండ్ల వ్యాపారులు, ఇతర చిరు వ్యాపారులు. తాపీ కార్మి కులు, కార్పెంటర్లు, ప్లంబర్లు, పెయింటర్లు, నిరుద్యోగులు, వలస కూలీలకు క్యాంటీన్లు ఆసరాగా మారి ఆదరాభి మానాలను చూరగొ%శీ%టు న్నాయన్నారు విద్యార్థు లు. గదులు అద్దెకు తీసుకుని ఉంటున్న. వారంతా అన్న క్యాం టీన్లనే ఆశ్రయిస్తు న్నారన్నారు నిరుపేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడంతో పేదల కళ్లల్లో ఆనందం కనిపి స్తోందన్నారు ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావ రణం పేదల కడుపునింపి పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిబద్ధతతో కార్యక్రమాన్ని పునరుద్ధ రించినట్లు తెలిపారు మంచి ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతా వరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ వసతిగృహ అధికారులు, తాసిల్దార్ బి మృత్యుంజ యరావు, మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# రామచంద్రపురం పట్టణ పరిసరాలను పరిశీలన

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం పట్టణంలో డంపింగ్ యార్డ్ నిర్వహణ అనేది పర్యావరణ పరిర క్షణ మరియు ప్రజారోగ్యా నికి అత్యంత కీలకమైన అంశమని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మున్సి పల్ అధికారులకు సూచిం చారు.సోమవారం స్థానిక పట్టణంలో ఎన్నో సంవత్స రాలుగా సేకరించబడిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించిన డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్థానిక మున్సిపల్ అధికారులు సంయుక్తంగా సందర్శించారు. సమర్థవం తమైన నిర్వహణ లేకపోతే డంపింగ్ యార్డు లు తీవ్ర మైన సమస్యలు సృష్టించి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతాయని ఆయన స్పష్టం చేశారు. పేరుకు పోయిన చెత్తను లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ చేసి ఆ చెత్త నుండి మట్టి,ప్లాస్టిక్, ఇతరాలు వేరు చేసే ప్రాసెసింగ్ పరికరాన్ని పరిశీలించి వేరు చేసే ఏజెన్సీ అయిన తరుణి ఏజెన్సీస్ కాంట్రాక్టర్ వారితో 22,500 టన్నుల చెత్త త్వరగా ప్రాసెసింగ్ చేయాలని ఆదేశించారు. స్థానిక పురపాలక సంఘం లో ప్రతిరోజు ఎంతమేర చెత్త సేకరణ జరుగుతుంది అనే విషయాలు మున్సిప ల్ కమిషనర్ రాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రైవేటు భవనంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. దోమల నుండి రక్షణ కొరకు వసతి గృహ కిటికీల కు గుమ్మాలకు దోమల మెస్సులు ఏర్పాటు చే యాలని ఆదేశించారు. వసతి గృహంలో వసతి పొందుతున్న 134 మంది బాలికల వ్యాయామం కొరకు ప్రక్కనే ఉన్న మున్సిపల్ పార్కు యందు కొంతమేర స్థలాన్ని కేటాయించి చుట్టూ ప్రహరి గోడ నిర్మించి బాలికల కొరకు క్రీడా ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులు ఆదేశించారు.తడి పొడి చెత్తలు పునర్వి నియోగం రీసైక్లింగ్ ప్రాపర్ గా నిర్వహిస్తూ ఎటువంటి దుర్గంధం జనావాసాలకు వ్యాప్తి చెందకుండా జాగ్రత్త లు పాటించాలన్నారు. డంపింగ్ యార్డ్ నుండి క్రిమి కీటకాలు వ్యాప్తి చెందకుండా క్రిమిసంహారక చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం అన్న క్యాంటీన్ నిర్వహణ తీరును ఆయన పరిశీలించి మాట్లాడుతూ అందరి ఆకలి తీర్చే అక్షయ పాత్రగా అన్న క్యాంటీన్లు సమర్థవం తంగా నిర్వహించాలన్నారు. అన్నదానాన్ని మహాభాగ్యంగా భావిం చాలన్నారు కేవలం రూ 5 లకే ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం రాత్రి భోజనాలు ఏర్పాటు చేయ డం జరుగుతుందన్నారు. నాణ్యమైన భోజనం పరిశుభ్రమైన వాతావర ణంలో పెట్టే విధంగా ఆర్టిజిఎస్,ఐ వి విఆర్ఎస్ లద్వారా లబ్ధిదారుల అభి ప్రాయాలను ప్రభుత్వం సేకరిస్తుం దన్నారు.క్యాంటీ న్లో మెనూ ప్రకారం సమయ పాలన పాటిస్తూ నాణ్యత ప్రమాణాలతో తాజాగా భోజనాన్ని వడ్డించాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచిం చారు.భోజన నాణ్యత సంతృప్తి స్థాయి లను లబ్ధిదారులు అడిగి తెలుసుకోగా వారు భోజన నాణ్యత పట్ల సంతృప్తిని వ్యక్తం వ్యక్తం చేశారన్నారు. క్యాంటీన్లో వంట పాత్రలు కంచాలు పరిశు భ్రత శుభ్రత కు వాడే సర్ఫులు, సబ్బు లు,టోకెన్ల జారీ, భోజనం వడ్డన వంటి ప్రక్రియలతో పాటు మౌలిక వసతులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని ఆయన స్పష్టం చేశారు. దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించి దాతృత్వాన్ని చాటుకోవా లన్నారు.ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అన్న క్యాం టీన్ నిరుపేదల ఆకలి తీర్చడంలో కీలకంగా మారాయన్నారు.విధ రంగాలలో జీవనోపాధి పొందుతున్న చివరి స్థాయి కార్మికులు అన్న క్యాంటీ న్లను ఆశ్రయించి ఆకలి తీర్చు కుంటున్నారనడం లో ఏమాత్రం అతిశయోక్తి లేదని తెలిపారు.దిగువ స్థాయి రోజువారి చిరు వ్యాపారస్తుల పాలిట ఈ క్యాంటీన్లు ఒక వరంగా మారి ఆకలిని తీర్చడంలో కీలక భూమిక పోషిస్తు న్నాయన్నారు.అన్ని వర్గాలకు చెందిన పేదలు, పూటగడవని నిరుపేదలు మాత్రమే కాదు మధ్య తరగతి వారు అన్న క్యాంటీన్లకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నార న్నారు.హెూటళ్ల కు వెళ్లే ఆర్థిక స్తోమత లేని వారు ఒక్కసారైనా అన్న క్యాం టీన్లో తిందాం అనే ఆసక్తితో ఆటో డ్రైవర్లు, కూరగా యలు,పండ్ల వ్యాపారులు,ఇతర చిరు వ్యాపారులు,తాపీ కార్మి కులు,కార్పెంటర్లు, ప్లంబర్లు,పెయింటర్లు, నిరుద్యోగులు,వలస కూలీలకు క్యాంటీన్లు ఆసరాగా మారి ఆదరాభి మానాలను చూరగొ%శీ%టు న్నాయన్నారు.విద్యార్థు లు గదులు అద్దెకు తీసుకుని ఉంటున్న. వారంతా అన్న క్యాం టీన్లనే ఆశ్రయిస్తున్నారని, నిరుపేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడంతో పేదల కళ్లల్లో ఆనందం కనిపి స్తోందన్నారు.ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావ రణం పేదల కడుపునింపి పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిబద్ధతతో కార్యక్రమాన్ని పునరుద్ధ రించినట్లు తెలిపారు.మంచి ఆహ్లాదకర,పరిశుభ్రమైన వాతా వరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ వసతిగృహ అధికారులు, తాసిల్దార్ బి మృత్యుంజ యరావు,మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్ర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ విగ్రహావిష్కరణ





**కాకినాడ రూరల్ : విశ్వం వాయిస్ న్యూస్.** కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట గ్రామంలో ఉన్న ఏ.పి.ఎస్.పి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలు ముత్యా వెంకటరామలక్ష్మీ సహకారంతో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రారంభ కార్యక్రమానికి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని డొక్క సీతమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిం చారు. అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలో ఆటోమేటివ్ ల్యాబ్ మరియు ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ లను ప్రారంభించారు. అనం తరం పాఠశాల విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ లను పంతం నానాజీచేతులమీదుగాఅందజేశారు. అదేవిధంగా ఇంట ర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు నీట్, ఐఐటి పరీక్షలకు సంబం ధించి స్టడీ మెటీరియల్స్ ను అందజేశారు. అనంతరం డొక్క సీతమ్మ మధ్యహ్న భోజన పథకాన్ని పరిశీలించి, చిన్నారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పంతం నానాజీ విద్యా ర్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న తెలుగు ఉపాధ్యాయురాలు వెంకట రామలక్ష్మిని ఎమ్మెల్యే పంతం నానాజీ అభినందించారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనేకమార్లు డొక్క సీతమ్మ గొప్పతనం గురించి ప్రస్తావించడం జరిగిందని తెలిపారు. ఆమె స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత డొక్క సీతమ్మ క్యాంటీన్ లు, పాఠశాల పిల్లలకు డొక్క సీతమ్మ మధ్యహ్న భోజన పథకాల ద్వారా నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యాశాఖ అధికారులు,, స్కూల్ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడపా శ్రీహరి రాజకీయ మోసం..

# వైకాపాకు పూర్తి నష్టం..

**- నకిలీ సంఘానికి మీ మద్దత్తు ఇవ్వొద్దు : కడియాల శ్రీనివాస్ ..**

**- నకిలీ సువర్ణ వర్తక సంఘం వర్తకులను నిత్యం మోసం చేస్తుంది**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ని చూపిస్తు నకిలీ సువర్ణ వర్తక సంఘం వర్తకుల కోట్లు గడుస్తుంది అని ఒక ప్రకటనలో కడియాల శ్రీనివాస్ విమర్శించారు. నకిలీ సువర్ణ వర్తక సంఘం అనధికారికంగా ఇప్పటికి సుమారు 3 కోట్లు పైభడి వసూలు చేసినట్టు తెలుస్తున్నది . నకిలీ సంఘం వసూలు చేసిన సొమ్ము పై త్వరలో భహిర్గతం చేస్తాం .వర్తకులు నకిలీ సంఘం మాట వినకపోతే అధికారిక దాడులు జరుగుతాయని బెదిరింపులు జారి చేస్తున్నారు . రాజకీయంగా నకిలీ సంఘం అధ్యక్షులు అడపా శ్రీహరి వై ఎస్ ఆర్ పార్టీ,నకిలీ సంఘం ముసుగులో ఎమ్మెల్యే ను మాయ చేస్తున్నారు .ఊసరవెల్లి పాత్ర పోషిస్తున్న అడపా ను ఎమ్మెల్యే వాసు గమనించాలి. రాజమండ్రి వై సి పి పెద్దలు కూడా అడపా శ్రీహరి కోవర్టు మోసం పై చర్యలు చేపట్టక పోవటం కూడా రాజమండ్రి వై సి పి పార్టీకి పెద్ద దెబ్బ గానే భావించాలి. అడపా శ్రీహరి రాజకీయ మోసం రాజమండ్రి వై సి పి కేడర్ ను పూర్తిగా బలహీన పరుస్తుంది . నమ్ముకున్న కడియాలకు మొండి చెయ్యి , అమ్ముడు పోయిన అడపా కు అభినందనలా ! ఆశ్చర్యం.. అడపా శ్రీహరి వై సి పి పార్టీ గడప తొక్కే సమయంలో పోక చెక్క పాత్ర పోషిస్తున్నాడు . ఎమ్మెల్యే గడప తొక్కే సమయంలో నిండు ముత్తయిదువు వలే నటిస్తున్నాడు. ఎమ్మెల్యే వాసు అంటే మా వర్తకులకు అభిమానమే, కాని పోక చక్కటి పాత్ర పోషిస్తు వర్తకులను, శాసన సభ్యులను మోసం చేస్తున్న అడపా వంటి కట్టప్పతో ఎమ్మెల్యే అప్రమత్తంగా ఉండాలి . కేవలం ఎమ్మెల్యే వాసుపై వున్న ఏకైక గౌరవం అడపా వంటి నకిలీ వ్యక్తి ఆటలు



సాగుతున్నాయి. లేదంటే తగిన గుణపాఠం చెప్పుతాము. ఎంతైనా నకిలీ నకిలీ నే , ఒరిజినల్ ఒరిజినల్ కాకుండా పోతుందా ! ఎమ్మెల్యే పేరు ఉపయోగించకుండా ఒక్క కొట్టు కట్టించగలరా ! ఈ నకిలీ సంఘం .. గమనిక : కాలమే సమాధానం చెబుతుంది. అంతిమ విజయం న్యాయానిదే అని అధ్యక్షులు , శ్రీ సువర్ణ వర్తక సంఘం (రిజిస్టర్డ్) కడియాల శ్రీనివాస్ తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 6 అర్జీలు స్వీకరించిన ఆర్డీవో కే మాధవి



**అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ జూలై 7:** అర్జీదారుల సమస్యల పట్ల స్పందించే తీరు క్రియాత్మ కంగా ఉండాలని డివిజన్ స్థాయి అధికారులను ఆర్డిఓ కే మాధవి ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయము నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ నందు సుమారు ఆరుగురు అర్జీదారులు తమ తమ సమస్యలను ఆర్డిఓ రాత పూర్వకంగా స్వీకరించారు. వీటిలో ఒక సమస్య సీనియర్ సిటిజన్ కు సంబంధించిందని మరో సమస్య వికలాంగురాలు దారి సమస్యకు సంబంధించినదని మరొకటి బైపాస్ జాతీయ రహదారి సమస్యని మరొక సమస్య స్వతంత్ర సమర యోధులకు సంబంధించిన దనీ ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలకు ప్రభుత్వ పాలన చేరువ చేయాలని దృఢ సంకల్పంతో సుపరిపాలన పేరిట పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని దీని ద్వారా ప్రభుత్వ పథకాల అమ లుకు మరియు పౌర సేవలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించా ల్సిన బాధ్యత ఉద్యోగు లందరిపై ఉందన్నారు. తద్వారా మెరుగైన సేవలందించి ప్రజాసంతృప్తి కొలమానంగా నూటికి నూరు శాతం నాణ్యతతో పరిష్కార మార్గాలు చూపుతూ పి జి ఆర్ ఎస్ నిర్వహణ తీరు పట్ల విశ్వసనీయతను అర్జీదారులలో పెంపొం దించాలన్నారు. రాజోలు మండలం కడలి గంగరావి చెరువుకు చెందిన వికలాం గురాలు బొంతు సుదర్శన్ వచ్చిన ఆటో వద్దకు వ ఆర్డిఓ స్వయంగా వెళ్లి అర్జీని స్వీకరించారు. వికలాంగురాలు మాట్లా డుతూ తమకు పూర్వికులు నుండి వారసత్వంగా వచ్చిన భూమిలో మార్గం ఉందని పోరుగున ఉన్న కుసుమ శ్వేతా రామకృ ష్ణారావులు గృహానికి దారి మార్గం నీటి సరఫరా విద్యుత్ సరఫరా లేకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ మానసికంగా శారీరకంగా వేధి స్తున్నారని సంబంధిత విఆర్ఓ కూడా వారి పక్షాన మాట్లాడుతూ వేధిస్తున్నా రని ఈ ఒక్క సమస్యకు పరిష్కారం చూపాలని ఆర్డీవోను వేడుకున్నారు దీనిపై స్పందించిన ఆర్డిఓ క్షేత్రస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేకూ ర్చడం జరుగుతుందని ఆమెకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి తదితరులు పాల్గొన్నారు.

## జీతాల సమస్య పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగుతుంది



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం లో ఉన్నటువంటి శ్రీ సత్య సాయి డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ సంబంధించి 52 మంది కార్మికులకు 19 నెలలుగా జీతాలు లేని కారణంగా జూలై 8వ తారీకు మంగళవారం నుండి నిరవధిక సమ్మెకు వెళ్లడం జరుగుతుందని వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీను జనరల్ సెక్రటరీ ఉందుర్తి ఇస్సాకు తెలిపారు.ఈ విషయమై గతంలో పెండింగ్ జీతాలు నిమిత్తం రాజమండ్రిలో ఉన్న లాలాచెరువు వద్ద ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ ఆఫీసు వద్ద సమ్మె చేయగా అధికారులు ఇచ్చిన హామీ నెరవేరక పోవడంతో కార్మికులు తమ బకాయి జీతాలు నిమిత్తం మరియు పిఎఫ్,ఈఎస్ఐ వంటివి కట్టని కారణంగా సత్య సాయి డ్రింకింగ్ వాటర్ సప్లై పురుషోత్తపట్నం స్కీం కార్మికులు సమ్మెలోకి వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు.జులై ఏడవ తారీఖున సత్యసాయి కార్మికులు ఇందుకూరుపేట పంపు హౌస్ నందు జనరల్ బాడీ మీటింగ్ పెట్టుకుని కార్మికులందరూ ఈ నిర్ణయానికి వచ్చామని,ఈ సమ్మె నిమిత్తం ముందుగానే అధికారులకు కాంట్రాక్టర్లకు అందరికీ సమ్మె నోటీసు పోస్టల్ ద్వారా పంపించడం జరిగిందని,కానీ ఎవ్వరు స్పందించకపోవడంతో విధి లేని పరిస్థితుల్లో కార్మికులందరూ సమ్మెలోకి వెళ్లడం జరుగుతుందని, ఎనిమిదవ తారీకు మంగళవారం జీరో అవర్స్ నుండి సమ్మె ప్రారంభం అవుతుందని ఈ సమ్మెలో భాగంగా మొదటి రోజు గోకవరం లో ఉన్న ఎమ్మార్వో ఆఫీసు నుండి రాజమండ్రి లాలాచెరువు వద్దనున్న ఆర్డబ్ల్యూఎస్ అండ్ ఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లడం జరుగుతుందని తెలియజేసారు. జీతాలు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఈ సమ్మె కొనసాగుతుందని సత్యసాయి కార్మికులు తెలిపారు. ,ప్రజలు నుండి మద్దతును వారు కోరుతున్నారు.

## సీతానగరం మండలంలో వైసీపీకి భారీ షాక్

వైసిపి ని వీడి జనసేన పార్టీలో పలువురు నాయకులు చేరిక



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రంలో వైయస్సార్సీపి పార్టీకి చెందిన పలువురు కీలక నాయకులు, కార్యకర్తలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిత్యం ప్రజల గురించి ఆలోచిస్తున్న తీరు, అలాగే నియోజవర్గాన్ని శరవేగంగా అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న ప్రగతి ప్రదాత, రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ జనసేన పార్టీ కండువా కప్పి, జనసేన కుటుంబంలోకి (పార్టీలోకి) ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సాదరంగా ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారిలో వైసిపి మండల నాయకులు మట్ట నారాయణమూర్తి (కాపు) , మాజీ ఆర్.బి.కె చైర్మన్ మట్ట నాగేశ్వరరావు , జగతా హరికృష్ణ, మట్ట శ్రీను, దేరా మణి, పెంటా వెంకటస్వామి, మడేల పోసియ్య, మడేల వెంకటేష్, మడేల అశోక్, కోడెల పోసుబాబు, దుద్దుకూరి సుబ్బారావు, చింతపర్తి వాడపల్లి , ఎస్సి,బిసి సోదరులు, తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ పిజిఆర్ఎస్‌కు 627 అర్జీలు



**కాకినాడ కలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు నాణ్యతతో కూడిన పరిష్కారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషబీ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుప్రక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం 627 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఆయా శాఖల్లో నమోదైన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందివ్వాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒకే విషయంపై మరల మరల దరఖాస్తులు వచ్చే అంశాలపట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమఅర్జీలనులి %Meekosam.ap.gov.in%లి (మీకోసం.ఏపీ.జివోవి.ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణకు జన్మదిన వేడుకలు



**కాకినాడ రూరల్: విశ్వ వాయిస్ న్యూస్.** ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో మాదిగ పల్లెల్లో వాడవాడలా పురపాలక సంఘాల్లో నగరపాలక సంస్థల్లో వాడవాడలా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు సంబరాలు మిన్నంటే విధంగా హోరెత్తించాయి . అందులో భాగంగా కాకినాడ జగన్నాథపురం గోలీల పేట శివారు మాదిగ హక్కులు దండోరా పోరాట సమితి సభ్యుల మిరియాల రాజు నందికి వీరబాబు దండోరా పెద్దల ఆధ్వర్యంలో జగన్నాథపురం పాత బ్రిడ్జి దగ్గరనుంచి జిల్లా ఇన్చార్జిలు సూరిపాక వాసుదేవరావు వల్లూరి సత్తిబాబు నవీన్ ఎస్సీ కార్పొరేషన్ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరు రాజా మోత్కూర్ లక్ష్మి ముఖ్య అతిథులుగా భారీ ఊరేగింపుదా ఊరేగించి సమావేశ వేదిక దగ్గరకు తారాజువ్వలు కాల్పులతో దండోరా జండాల ఊపులతో యువకుల దప్పుల మో మహిళల చప్పట్ల మూతతో ఊరేగిస్తూ రావడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు భవిష్యత్తు తరాలు భారతదేశ ఆంధ్ర రాష్ట్ర రాజకీయాలు కృష్ణ మాదిగ ఆలోచన ప్రకారం నడిచే పరిస్థితిలో ఉద్భవిస్తున్నాయని వర్గీకరణ సాధించిన పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ పుట్టినరోజులు వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించడం ఆనందం సంతోషం అనిపాల్గొనివక్తలువ్యాఖ్యానించారుఈకార్యక్రమంలో వినయ్ బాబు తుమ్మలపల్లి సంతోష్ పూవ్వల దిలీప్ పాల్గొన్నారు. మిరియాల కుమార్ మడికి వీరబాబు, కాకాడ నగేష్ చాపల దేవరాజు సంకుల లీల గారు ప్రత్యేకంగా తయారుచేసిన 40 కేజీల కేకును కట్ చేసి వర్గీకరణ సాధకుడు పద్మశ్రీ మంద కృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మాదిగలంతా ఏకతాటిగా కృష్ణమాదిగారి అడుగుజాడల్లో నడిచేలా ఎమ్మార్పీఎస్ జిల్లా నూతన కమిటీలు కాకినాడ నగరపాలక సంస్థ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇన్చార్జులు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలోగ్రామపెద్దలుయువకులు యూత్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# రూ. 6,000,00 విలువైన మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సుమారు రూ. 6,000,00 విలువైన మోటారు సైకిళ్లను చాకచక్యంగా దొంగిలించిన దొంగను కాకినాడ జిల్లా తుని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. మోటార్ సైకిళ్ళను దొంగతనం చేసే పాత ముద్దాయి గూడవల్లి అప్పారావు ప్రసాదు సోమవారం తుని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద ఉండగా తుని టౌన్ సిఐ. ఎం.జి. గీతా రామకృష్ణ, ఆయన సిబ్బందితో కలిసి అదుపులోనికి తీసుకున్నారు. రాజఒమ్మంగి మండలం జె.వనకరాయి గ్రామానికి చెందిన ఇతని నుంచి సుమారు రూ. 6,000,00 విలువగల మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయి ఈ మోటార్ సైకిల్స్ ను సామర్లకోట, పెద్దాపురం, అన్నవరం, రాజమండ్రి ప్రకాష్ నగర్ తదితర ప్రాంతాల్లో దొంగిలించినట్టు పోలీసుల విచారణలో అంగీకరించాడు. ఇతని నుంచి ఏపి 31 సిఎన్ 4229–హీరో గ్లామర్, ఏపి 39 ఎఫ్ 7296 హీరో గ్లామర్, ఏపి 05 డివి 0416 – హీరో గ్లామర్, ఏపి 05 సివై 5980 – హీరో స్ప్లెండర్ ప్రో, ఏపి 31 సిఎఫ్ 9558 – హీరో గ్లామర్, ఏపి 05 సిఎన్ 0620 – హీరో గ్లామర్, ఏపి 31 సిఎక్స్ 2616–హీరో గ్లామర్, ఏపి 31 డిజి 2092–హీరో గ్లామర్, ఏపి 05 సిఎక్స్ 1957–హీరో గ్లామర్, ఏపి 05 సికె 9420–హీరో గ్లామర్, ఏపి 05 డివిఏ 7577–హీరో గ్లామర్, ఏపి 05 డిఎం 0422–హీరో గ్లామర్, ఏపి 05 ఈటీ 5051 హీరో గ్లామర్, ఏపి 31 డీఊ 7051–హీరో గ్లామర్, ఏపి 31సిఆర్ 0455 హీరో గ్లామర్, ఏపి 39 డిజి 0413–హీరో హెచ్.ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ఇతనిపై గతంలో తుని టౌన్ పోలీస్ స్టేషన్లో 7, అన్నవరం పోలీస్ స్టేషన్లో 2, సామర్లకోట పోలీసు స్టేషన్లో 4, పెద్దాపురం పోలీసు స్టేషన్లో 2, రాజమండ్రి ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్లో 1 చొప్పున వివిధ దొంగతనాల కేసులు నమోదు అయ్యాయి. ఈ సందర్భంగా పట్టణ ఇన్స్పెక్టర్ ఎంజీ గీతా రామకృష్ణ పత్రికా ప్రకటన ద్వారా ద్విచక్ర వాహన యజమానులకు పలు సూచనలు చేశారు. తమ మోటార్ సైకిళ్ళను భద్రపరచుకోవాలని, వాటికి జిపిఎస్ ట్రాకర్స్ ను అమర్చాలని, పాత మోటార్ సైకిల్స్ లాక్ సెట్లను మార్చాలని, ఇంటి లోపల పార్క్ చేయాలని, గొలుసులతో వాటికి తాళం వేసుకోవాలని, తమ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా మోటార్ సైకిల్స్ ను భద్రంగా చూసుకోవచ్చని సూచించారు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎడిషన్

సోమవారం 7 జూలై 2025
www.viswamvoice.com





# చత్తీస్గడ్ సరిహద్దు గ్రామాల్లో సుపరి పాలనలో తొలి అడుగు విజయవంతం

లితల్లికి వందనం, సూపర్ సిక్స్ పట్ల ప్రతి ఇంట హర్షం.





**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** ఏ.పి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం కోసం మంత్రులు, యం యల్ ఏ లు, నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లోకి వెళ్లి ఏడాది పాలనలో ఏ పి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు,సూపర్ సిక్స్ పథకాలు, తల్లికి వందనం వంటి కార్యక్రమాల గురించి ప్రతి ఇంటికి కి వెళ్లి ప్రజలకు వివరిస్తున్నారు. అది పార్టీ అధినేత ఆదేశం. దాంతో అన్ని గ్రామాల్లో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం లో ఇంటి ఇంటికి టీ డి పి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రంపచోడవరం యం యల్ ఏ మీరియాల శిరీష దేవి, మఠం విజయ్ భాస్కర్ అదేశాల మేరకు సోమవారం ఛత్తిస్ ఘడ్ సరిహద్దు లను ఆనుకోని ఉన్న చింతూరు మండలంలోని ఏడుగురాళ్లపల్లి, పేగ పంచాయతీ ల పరిధిలోని మారుమూల గ్రామలైన పావురు లంక, డి జగ్గారం, పేగ అల్లిగూడెం,మల్లంపేట,గ్రామాల్లోని బూత్ 31,32,33,34,35 ల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యం.డి జహంగీర్ నేతృత్వంలో ఇంటి ఇంటికి టీడిపి కార్యక్రమం నిర్వహించారు. ఏ ఇంటికి వెళ్లిన తల్లికి వందం డబ్బులు వచ్చాయని, టీడిపి పాలన బావుందని, చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అందించటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంకు భిన్నంగా పింఛన్ రూ. 4000 అందింది అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రములో టీడిపి నాయకులు సొసైటీ అధ్యక్షులు చిట్టీ బాబు, సల్మాన్ రాజు, ఎస్ కె యం జానీ,అనిగి చంద్రయ్య, మడకం వెంకయ్య, సోడే శ్రీను, మడకం రఘూ, జోగారావు, రఫీ, మోహన్, శ్రీను, కుంజా రమేష్, పొడియం రమేష్, స్వామి, అనిత, కుంజా రఘు, చల్ల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో చింతూరు యువతకు అవార్డుల పంట




**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరులోని శ్రీ వీరభద్ర పవర్ జిమ్ విద్యార్థులు అవార్డుల పంట పండించారు. ఆదివారం రాజమహేంద్ర వరంలోని ఆల్కట్ తోటలో జరిగిన తూర్పుగోదావరి జిల్లా వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025– 26 పోటీలలో శ్రీ వీరభద్ర పవర్ జిమ్ కు విద్యార్థులు చెందిన అండర్ 13 విభాగంలో ఉయిక. సంతోష్, గోలి వీర జస్వంత్ గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే జూనియర్ విభాగంలో ఉమెన్ క్యాటగిరి లో గుత్తుల మధు చందన గోల్డ్ మెడల్ సాధించారు. 60 పురుష విభాగంలో మైస రోహిత్ బంగారు పతకం సాధించారు. 65 కేటగిరిలో శీలం త్రిశాంత్ సిల్వర్ మెడల్ దక్కించుకున్నారు. 78 కేటగిరి లో మైస రాహుల్ గోల్డ్ మెడల్ సాధించారు. సీనియర్ మెన్ విభాగంలో డి ధనరాజు(60 కేటగిరి), గరగ రాము (65 కేటగిరి) శీలం సాయి చందు(71 కేటగిరి లలో సిల్వర్ పతకాలు సాధించారు. 78 కేటగిరి లో గొంప. రాము బ్రోంజ, 88 కేటగిరిలో గొంప సాయి కిరణ్ బంగారు పతకాన్ని సాధించారు. 94 కేటగిరిలో కే లక్ష్మీ గణేష్ బంగారు పథకాన్ని సాధించారు. ఈ జిమ్ కేంద్రం లో ఏడు బంగారు, నాలుగు సిల్వర్, బ్రోనజ్ ఒక పతకాన్ని సాధించటం పట్ల కోచ్ గంగాధర్ ను రాజమండ్రిలో సన్మానించారు. శ్రీ వీరభద్ర పవర్ జిన్ విద్యార్థులు పత కాలను సాధించినందుకు గ్రామస్తులు గంగాధర్ ను ప్రశంసించారు.

## అగ్రరాజ్యంలో జాత్యాహంకారం

**హైదరాబాద్ :** వలస దారులకు ప్రపంచ కేంద్రంగా ఉన్న .. అమెరికాలో కూడా అక్కడి జాత్యాహంకారం పెరిగిపోతోంది. తాజాగా ఓ నిజామాబాద్ యువకుడికి ఎదురైన పరిస్థితి సోషల్ మీడియాలో వైరల్ మారింది. ఓ అమెరికన్.. యూ ట్యూబ్ కోసం వీడియో తీసుకుంటూ ఓ దుకాణం దగ్గర తనకు కనిపించిన యువకుడ్ని దబాయించాడు. అమెరికాకు ఎందుకొచ్చావ్.. తిరిగి నీ ఇండియాకు వెళ్లిపో అని మండిపడ్డాడు. మా అమెరికాలో మీ భారతీయులు ఎక్కువ మంది ఉన్నారు..ఎక్కడ చూసినా కనిపిస్తున్నారని అన్నాడు. మీరు ఇక్కడ ఉండటం నాకు నచ్చట్లేదు, తిరిగి వెళ్లిపోండి..మా దేశస్థులు బ్రౌన్ పీపుల్ని భరించలేకపోతున్నామని వ్యాఖ్యలు చేశారు. ఈ వీడియోను ఆ అమెరికన్ వీడియోలో పెట్టుకున్నాడు. ఆ వీడియో క్లిప్ వైరల్ గామారింది. కొంత మంది ఈ వీడియోకు తెలంగాణలో పరిస్థితుల్ని ముడిపెట్టి విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు చేస్తున్న వ్యాఖ్యలను చతూపించి.. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాలోనూ ఏర్పడుతున్నాయని అంటున్నారు. అమెరికాలో పెద్ద ఎత్తున భారతీయులు నివాసం ఉంటున్నారు. అమెరికాలో తెలుగు మాట్లాడే వారి సంఖ్య దాదాపు 12.3 లక్షలు గా ఉందని యూఎస్ సెన్సస్ బ్యూరో డేటా ఆధారంగా స్టాటిస్టికల్ అట్లాస్ రిపోర్ట్ రికార్డుల ప్రకారం చెబుతున్నారు. ఈ సంఖ్య 2016లో 3.2 లక్షల నుండి నాలుగు రెట్లు పెరిగింది, ఇది తెలుగును అమెరికాలో 11వ అత్యంత మాట్లాడే విదేశీ భాషగా, భారతీయ భాషలలో హిందీ, గుజరాతీ తర్వాత మూడవ స్థానంలో నిలిపింది. వీరంతా అక్కడ స్థిరపడిన వారే.. చదు?కోవడానికి ప్రతీ ఏడాది పెద్ద ఎత్తున వెళు _న్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏయన్‌యం ల బదిలీలు

స్థానిక అధికారులకు కూడా సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా బదిలీలు



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు డివిజన్ మండల కేంద్రంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చింతూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చింతూరు డివిజన్ డిప్యూటీ డి.యం %ఁ% హెచ్. ఓ, డాక్టర్ పి పుల్లయ్య గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది వినతి పత్రాన్ని అందించిన అనంతరం సమస్యలను ఉద్దేశించి ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు మాట్లాడుతూ గత నెల 30/06/2025 నా ఏ.యన్.యం బదిలీలలో అధికారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు చేశారని ర్యాంక్ వారిగా చేస్తున్నామని చెప్పి వారికి నచ్చినట్లు చేశారని అన్నారు, విడో లకు ప్రయారిటీ ఇవ్వాల్సి ఉండగా వారికి అలాంటి ప్రయారిటీ ఇవ్వకుండా వారికి నచ్చినట్లు చేశారని, స్థానిక మండలలో ఇవ్వకూడదు అని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకుండా బదిలీలు చేశారని అన్నారు ఫోన్ కాల్స్ కూడా కొంతమందికి మాత్రమే చేశారు అని అన్నారు కనీసం చింతూరు డివిజన్ లో ఉన్న డిప్యూటీ డి.యం %ఁ% హెచ్.ఓ కార్యాలయ సిబ్బందికి కూడా బదిలీల సమాచారం ఇవ్వకుండా బదిలీలు చేశారని మండిపడ్డారు, అధికారుల తప్పిదాల వలన చాలా మంది ఉద్యోగులు ఇప్పుడు ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు వెంటనే రీ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని కోరారు ఈ పైన విషయాలపై చింతూరు డిప్యూటీ డి.యం %ఁ% హెచ్ .ఓ గారికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది డిప్యూటీ డీ యం హెచ్ ఓ గారు సానుకూలంగా స్పందించారు పై అధికారులకు పంపి ఉద్యోగులకు న్యాయం చేసేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డివిజన్ వైస్ ప్రెసిడెంట్ బొద్దు శశికళ, కట్టం జయ, వి చిన లక్ష్మీ, పి. నాగమణి, యు అమల, పి పద్మ, జి రంగమ్మ. కె హరిని కుమారి, కె సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు %జులు

## ఇంకా దొరకని 8 మంది ఆచూకీ

**హైదరాబాద్ :** గాచి పరిశ్రమ లాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకూడదు. ఎక్కడి నుంచో పొట్టకూటి కోసం వచ్చిన కార్మికులు అగ్నికి ఆహుతి అయ్యారు. చెట్టంత మనిషిని, చివరికి మాంసం ముద్దలాగా ఓ చిన్న పెట్టెలో పెట్టి ఇస్తే ఆ కుటుంబ సభ్యుల ఆవేదన అంతా ఇంతా కాదు. సిగాచి ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన వారి వేదన మాటల్లో వర్ణించలేం. మరణించిన వారిని కడసారి చూసుకునే అవకాశమూ దక్కలేదని చాలా మంది తల్లిడిల్లుతున్నారు. ఇప్పటి వరకు 42 మంది చనిపోయారని అధికారులు ప్రకటించారు. వీరిలో అత్యధికుల మృతదేహాలను వస్త్రాల్లో కట్టి ఇచ్చేశారు. ముఖాలనూ గుర్తుపట్టలేని పరిస్థితి ఉండటంతో.. అలాగే తీసుకెళ్లి అంత్యక్రియలు చేశారు. ఈ ప్రమాదంలో ఆచూకీ గల్లంతయిన తొమ్మిది మందికి సంబంధించి కేవలం ఎముకలు, ఇతరత్రా అవశేషాలు మాత్రమే దొరికాయి. ఒకే ఒక్క అస్తిక ఇచ్చినా, అంత్యక్రియలు నిర్వహించి, వారి ఆత్మలు శాంతించేలా చూస్తామని కుటుంబసభ్యులు రోదిస్తూ వేడుకుంటున్నారు.ప్రమాదస్థలిలోని శిథిలాలను అధికారులు జల్లెడ పట్టారు. మట్టిని కూడా తవ్విపోశారు. ఎట్టకేలకు పదుల సంఖ్యలో ఎముకలు, ఇతర అవశేషాలను సేకరించారు. డీఎన్?ఏ పరీక్షలకు పంపారు. ఆ ఫలితాలను రక్తసంబంధీకుల డీఏఎన్? తో మ్యాచ్? చేస్తున్నారు. తొమ్మిది మంది ఆచూకీ దొరక్కపోగా.. వారిలో కేవలం ఒకే ఒక్కరి డీఎన్?ఏ అవశేషాలతో సరిపోయింది.

# జనాభా లెక్కలు.. వెబ్ పోర్టల్ ద్వారా స్వీయ గణన

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది నుంచి దేశవ్యాప్తంగా జనాభా లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. జన గణన కోసం ఈసారి కొత్తగా వెబ్ పోర్టల్ ఆవిష్కరిస్తున్నారు. అయితే ఆ పోర్టల్ ద్వార పౌరులు స్వయంగా జనగణనలో పాల్గొనవచ్చు. రెండు దశల్లో జరిగే జనాభా లెక్కింపులో ఆ ప్రక్రియ అందుబాటులో ఉండనున్నది. దేశవ్యాప్తంగా తొలిసారి డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కలు జరగనున్నాయి. ఆండ్రాయిడ్, యాపిల్ ఫోన్లలో మొబైల్ అప్లికేషన్స్ ద్వారా లెక్కింపు అధికారులు పౌరుల డేటాను సేకరించనున్నారని అధికారులు తెలిపారు. దేశంలో తొలిసారి స్వీయ గణను విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు. దీని కోసం ప్రత్యేకమైన వెబ్ పోర్టల్‌ను ఏర్పాటు చేశామన్నారు. రెండు దశల లెక్కింపులో స్వీయ గణన ఉంటుంది. హౌజింగ్ సెన్సెస్, పాపులేషన్ ఎన్యూమరేషన్ వేళ ఆ డిజిటల్ ప్రక్రియ అందుబాటులో ఉండనున్నది. జనాభా లెక్కల ప్రక్రియను ఆధునీకరించేందుకు డిజిటల్ సెన్సెస్ నిర్వహించనున్నారు. టెక్నాలజీ ద్వారా తొలిసారి డేటాను సేకరించనున్నారు. దాన్ని ఎలక్ట్రానిక్ పద్ధతిలో సెంట్రల్ సర్వర్‌కు చేరవేస్తారు. దీని వల్ల జనాభా లెక్కలకు చెందిన సమగ్ర డేటా తొందరగా అందుబాటులోకి వస్తుందని ఓ అధికారి తెలిపారు. డేటా సెక్యూర్టీ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. డేటా సేకరణ, ట్రాన్స్‌మిషన్, స్టోరేజ్ వేళ ఎటువంటి భద్రతా లోపం జరగకుండా చూస్తున్నారు. హౌజ్‌లిస్టింగ్, హౌజింగ్ డేటాను ఏప్రిల్ ఒకటి, 2026 నుంచి సేకరించనున్నారు. ఆ తర్వాత రెండో దశ ఫిబ్రవరి 1, 2027న ప్రారంభం అవుతుంది. రెండో దశలో జనాభా గణన జరుగుతుంది. వచ్చే ఏడాది సేకరించబోయే జనాభా లెక్కల్లో కులగణన కూడా జరగనున్నట్లు అధికారులు చెప్పారు. దేశంలో జనాభా లెక్కలు



చేపట్టడం ఇది 16వ సారి అవుతుంది. స్వాతంత్ర్యం తర్వాత 8వ సారి లెక్కిస్తున్నారు. జూన్ 16వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. జన గణన కోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మూడు అంచెల విధానాన్ని అవలంబిస్తున్నారు. ప్రతిదశలో జాతీయ శిక్షకుడు, మాస్టర్ శిక్షకుడు, ఫీల్డ్ ట్రైనర్ ఉంటారు. ఫీల్డ్ ట్రైనర్లు సుమారు 34 లక్షల మంది ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇస్తాడు. జనాభా లెక్కల వేళ కౌంట్ మళ్లీ జరగకుండా ఉండేందుకు ప్రతి బ్లాక్‌కు ఓ ఎన్యుమరేటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సెన్సస్ కమీషనర్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తెలిపారు. జిల్లాలు, సబ్ జిల్లాలు, తహసిల్, తాలూకాలు, పోలీస్ స్టేషన్ల యూనిట్లను ఏర్పాటు చేసిన మూడు నెలల తర్వాత సెన్సెస్ ప్రక్రియ మొదలవుతుందని ఆయన తెలిపారు.

# లగేజీ ప్యాక్ చేసుకున్నాం.. సీజేఐ నివాసం ఖాళీ చేస్తున్నాం

న్యూఢిల్లీ: మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తనకు కేటాయించిన అధికారిక బంగ్లాను ఇంకా ఖాళీ చేయలేదు. కాలపరిమితి దాటినా ఆయన ఆ ఇంటి నుంచి వెళ్లిపోవడం లేదు. దీంతో విసుగెత్తిన సుప్రీంకోర్టు.. రెండు రోజుల క్రితం కేంద్రానికి లేఖ రాసింది. మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్‌పై విమర్శలు రావడంతో ఆయన స్పందించారు. ఇంట్లో ఉన్న లగేజీ మొత్తం ప్యాక్ చేసుకున్నామని, త్వరలోనే భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి మరో ప్రభుత్వ కిరాయి ఇంటికి వెళ్లనున్నట్లు చెప్పారు. చంద్రచూడ్ భార్య కల్పన కాగా, ఆ జంటకు ఇద్దరు కూతుళు ఉన్నారు. ఆ ఇద్దరూ దివ్యాంగులే. అయితే సీజేఐగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి న్యూఢిల్లీలోని కృష్ణ మీనన్ మార్గ్ 5లో ఆయన నివాసం ఉంటున్నారు. తనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాలో ఎందుకు ఎక్కువ సమయం ఉండాల్సి వస్తుందో డీవై చంద్రచూడ్ చెప్పారు. ప్రస్తుతం ఆ ఇంట్లో ఉన్న లగేజీని ప్యాకప్ చేశామని, కొంత లగేజీ కొత్త ఇంటికి తరలించామని, కొంత స్టోర్‌రూమ్‌లో ఉందన్నారు. సీజేఐ డీవై చంద్రచూడ్ 2024, నవంబర్ 8వ తేదీన రిటైర్ అయ్యారు. బంగ్లా ఎక్స్‌టెషన్ గురించి పలుమార్లు ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. అయితే తన కూతుళ్లు దివ్యాంగులని, వాళ్లు ఎప్పుడూ వీల్‌చైయిర్‌లో ఉంటారని, వాళ్లు ఆరోగ్యం దృష్ట్యా .. బంగ్లా ఖాళీ చేయడం ఆలస్యం అయ్యిందన్నారు. కూతుళ్లు ప్రియాంకా, మహి.. వింత వ్యాధితో బాధపడుతున్నారని, వాళ్ల అవసరాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయని, కూతుళ్లు ఇద్దరికీ నిమలైన్ మయోపథి అనే వ్యాధి ఉందని, జన్యుపరమైన ఆ వ్యాధి వల్ల వాళ్ల ఎముక మాంసం దెబ్బతింటుందన్నారు. ఇంట్లో ఉన్నప్పుడు వాళ్లకు చాలా ఉన్నత ప్రమాణాలతో ట్రీట్మెంట్ ఇవ్వాల్సి ఉంటుందని, ప్రత్యేకమైన నర్సులు వాళ్లను చూసుకుంటారని, కూతుళ్లకు అనువైన రీతిలో ఉండే ఇంటి కోసం వెతికామని, కానీ ఢిల్లీలో అలాంటి ఇళ్లు దొరకడం లేదని, ఇద్దరు కూతుళ్లను చూసుకోవాల్సిన బాధ్యత తమమీదే ఉందన్నారు. అయితే కొత్త ఇళ్లు పూర్తి అయిన సమాచారం



అందగానే ఆ ఇంట్లోకి వెళ్లనున్నట్లు జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. తన పెద్ద కూతురు ప్రియాంకా.. 44 రోజుల పాటు ఐసీయూలో చికిత్స పొందినట్లు చెప్పారు. షిమ్లాలో హాలీడే కోసం వెళ్లినప్పుడు ఆ అమ్మాయి చాలా ఇబ్బందిపడినట్లు తెలిపారు. ట్రాచెస్టమీ ట్యూబ్‌తో ఆమె చికిత్స జరుగుతోందన్నారు. తమ కూతుళ్లకు నిరంతరం ఛాతి, శ్వాసకోస, నరాల సంబంధిత థెరపీ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు రెగ్యులర్‌గా పెయిన్, స్పీచ్ చికిత్స కూడా జరుగుతోందన్నారు. గతంలో మాజీ సీజేఐలు కూడా అధికార నివాసాల్లో ఎక్స్‌టెన్షన్ తీసుకున్నట్లు ఆయన గుర్తు చేశారు. సీజేఐ యూయూ లలిత్, ఎన్వీ రమణ తో పాటు ఇతర టాప్ జడ్జీలు ఆ అవకాశాన్ని వాడుకున్నట్లు చంద్రచూడ్ చెప్పారు. రిటైర్మెంట్ సమయంలో జరిగిన పరిణామాల గురించి జస్టిస్ చంద్రచూడ్ వివరిస్తూ.. తన తర్వాత బాధ్యతలు స్వీకరించిన సీజేఐ సంజీవ్ ఖన్నాతో బంగ్లాను ఖాళీ చేసే అంశాన్ని మాట్లాడినట్లు చెప్పారు. సీజేఐ బంగ్లాలోనే కొనసామని జస్టిస్ ఖన్నా తనకు చెప్పినట్లు చంద్రచూడ్ తెలిపారు. ఎందుకంటే జస్టిస్ ఖన్నా ప్రభుత్వ బంగ్లాలో ఉండాలనుకోలేదన్నారు. ఖన్నా హామీ నేపథ్యంలో చంద్రచూడ్ అక్కడే ఉంటున్నారు. రిటైర్మెంట్ తర్వాత కేవలం ఆర్నెళ్ల వరకే ఎక్స్‌టెన్షన్ ఉంటుంది. కానీ ఈ ఏడాది మే 31 వరకు అదనంగా పొడిగింపు ఇచ్చారు. ఆ కాలపరిమితి దాటడంతో చంద్రచూడ్‌ను బంగ్లాను ఖాళీ చేయాలని ఆదేశిస్తూ కేంద్రానికి సుప్రీం లేఖ రాసింది.

## మెట్రో'లో జనం కిటకిట.. తొక్కిసలాట భయంలో..



మహారాష్ట్రలోని ముంబై మెట్రోలో సోమవారం ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. ముంబై మెట్రో అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సాంకేతిక లోపం కారణంగా మెట్రో రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నందున ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. వెర్సోవా ఘట్కోపర్ లైన్ వన్‌లో మెట్రో రాకపోకల్లో జాప్యం జరుగుతున్నదన్నారు. ప్రయాణికుల విపరీతమైన రద్దీ కారణంగా ఘాట్కోపర్ స్టేషన్‌లో తొక్కిసలాట తరహా పరిస్థితి ఏర్పడిందని, త్వరగా చర్యలు తీసుకోవాలని ఒక యూజర్ 'ఎక్స్' ప్లాట్‌ఫారంలో కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ మెట్రో కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయని అధికారులు తెలిపారు. ముంబై మెట్రో రద్దీపై సోషల్ మీడియా యూజర్స్ పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. కొందరు ఈరోజు ఆఫీసుకు వెళ్లలేమని, వర్క్ ఫ్రమ్‌హోమ్ కావాలని బాస్‌లకు మెసేజ్ పెట్టామని తెలిపారు. ప్రభుత్వం ముంబైలోని రైలు సేవలపై దృష్టి సారించాలని పలువురు కోరారు.

# భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం



జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

**పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్..**

బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి. 'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్తావించలేదు.

## 'మహా'తీరంలో పాక్ నౌక? అంతటా హై అలర్ట్



ముంబై: మహారాష్ట్ర తీరంలో కలకలం చెలరేగింది. భారత నావికాదళ రాడార్ సముద్రంలో ఒక అనుమానాస్పద నౌకను గుర్తించగా, అది పాకిస్తాన్ ఫిషింగ్ నౌక అయివుండవచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రేవ్‌దండా తీరం సమీపంలో ఈ అనుమానాస్పద నౌక కనిపించిన దరిమిలా మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ తీరం వెంబడి భద్రతను మరింతగా పెంచారు. తీరం వెంబడి పోలీసు దళాలను మోహరించారు. ముందు జాగ్రత్త చర్యగా రాయగఢ్ జిల్లాలో భద్రతను పెంచారని ఒక అధికారి తెలిపారు. ఆదివారం రాత్రి భారత నావికాదళ రాడార్ రెవ్‌దండాలోని కొర్లై తీరానికి రెండు నాటికల్ మైళ్ల దూరంలో అనుమానస్పద నౌకను గుర్తించింది. ప్రస్తుతం పోలీసులు, సముద్రతీర భద్రతా సిబ్బంది ఆ నౌక కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. రాయ్‌గడ్ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్ (క్యూఆర్‌టీ), బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ (బీడీడీఎస్), నేవీ కోస్ట్ గార్డ్ సిబ్బంది అనుమానాస్పద నౌక ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. రాయ్‌గడ్ పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) అంచల్ దలాల్, ఇతర సీనియర్ పోలీసు అధికారులు తీరానికి చేరుకున్నారు. ఆ నౌకను చేరుకునేందుకు అధికారులు ప్రయత్నించారు. అయితే వాతావరణం అనుకూలంగా లేని కారణంగా వారు వెనుదిరిగారు. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా పడవను గుర్తించి, దానిని చేరుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు సఫలం కావడం లేదు.

## అవును.. నేను పాక్ ఆర్మీ ఏజెంట్‌నే

26/11 ముంబయి ఉగ్రదాడుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవూర్ హుస్సేన్ రాణా తన నేరాన్ని అంగీకరించాడు. అంతేకాదు.. పాకిస్తాన్ ఆర్మీకి అత్యంత విశ్వసనీయమైన ఏజెంట్‌గానూ తాను పనిచేశానని విచారణలో వెల్లడించాడు. ఈ మేరకు ఓ జాతీయ మీడియా సోమవారం ఓ కథనం ప్రచురించింది. ముంబై ఉగ్రదాడుల కేసులో అమెరికా నుంచి అప్పగింత మీద వచ్చిన రాణా.. ప్రస్తుతం ఢిల్లీ తిహార్ జైలులో %చీ×ూ% కస్టడీలో ఉన్నాడు. అయితే ముంబై క్రైమ్ బ్రాంచ్ విచారణలో 2008 ముంబై ఉగ్రదాడుల్లో తన ప్రమేయం ఉన్నట్లు అంగీకరించాడు. అంతేకాదు తాను, తన మిత్రుడు డేవిడ్ హెడ్‌లీతో కలిసి లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ ద్వారా పలు శిక్షణా శిబిరాల్లో పాల్గొన్నట్టు వెల్లడించాడు. లష్కరే తోయిబా కేవలం ఉగ్రవాద సంస్థ మాత్రమే కాదని ప్రధానంగా ఓ గూఢచార సంస్థలా పనిచేస్తుందని తహవూర్ రాణా వెల్లడించినట్లు తెలుస్తోంది. ముంబైలో ఇమ్మిగ్రేషన్ సెంటర్‌ను ఓపెన్ చేయాలన్న ఆలోచన తనదేనని, ఆ కార్యాలయం ద్వారా జరిగిన ఆర్థిక లావాదేవీలను వ్యాపార ఖర్చులుగా చూపించానని, 2008 నవంబర్‌లో జరిగిన ముంబయి దాడుల సమయంలో తాను ముంబయిలోనే ఉన్నానని, అది ఉగ్రవాదుల ప్రణాళికలో భాగమే అని అంగీకరించాడు. దాడులకు ముందు ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ వంటి ప్రదేశాలను స్వయంగా పరిశీలించినట్టు తెలిపాడు. అంతేకాదు.. ఈ దాడులు పాకిస్తాన్ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (%×ూ×%) సహకారంతోనే జరిగాయని తాను నమ్ముతున్నట్లు తహవూర్ రాణా వెల్లడించాడు. ఈ మేరకు ఇండియా టుడే ఓ కథనం ప్రచురించింది. ఇదిలా ఉంటే.. ముంబై దాడుల్లో తన ప్రమేయం లేదంటూ రాణా ఇప్పటిదాకా బుకాయిస్తూ వచ్చిన సంగతి తెలిసిందే. కానీ తాజా విచారణలో తన పాత్రను అంగీకరించడంతో పాటు పాక్ నిఘా వ్యవస్థ ప్రమేయం ఉండొచ్చన్న వ్యాఖ్యలు ఈ కేసును కీలక మలుపు తిప్పేలా కనిపిస్తున్నాయి.

## త్రిపురలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో టెన్షన్..

**గవర్నర్‌ను కలిసిన తిప్రా మోతా చీఫ్**

**కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరిస్తామని తిప్రా మోథా పార్టీ ఎమ్మెల్యే హెచ్చరిక**

**సీఎం మాణిక్ సాహా నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో చీలికలపై ఊహాగానాలు**



**అగర్తల:** త్రిపురలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో టెన్షన్ పరిస్థితులు కనిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరిస్తామని తిప్రా మోథా పార్టీ (టీఎంపీ) ఎమ్మెల్యే రంజిత్ దేవ్‌బర్మ శనివారం హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ చీఫ్ ప్రద్యోత్ కిషోర్ మాణిక్య దేవ్‌బర్మ గవర్నర్ ఇంద్రసేన రెడ్డితో ఆదివారం సమావేశం కావడం కలకలం రేపింది. మాజీ సీఎం, బీజేపీ ఎంపీ బిప్లావ్ కుమార్ దేబ్ టీఎంపీ చీఫ్‌ను కలిసిన తర్వాత ఈ పరిణామం జరిగింది. దీంతో సీఎం మాణిక్ సాహా నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో చీలికలపై ఊహాగానాలు వెల్లువెత్తాయి.

కాగా, 2024 మార్చిలో సంతకం చేసిన త్రైపాక్షిక ఒప్పందాన్ని అమలు చేయడంలో పురోగతి లేకపోవడం, అక్రమ చొరబాట్లపై తగిన చర్యలు తీసుకోకపోవడం, రాష్ట్రంలో రోహింగ్యాలు, బంగ్లాదేశ్ వలసదారులకు సంబంధించి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మే నెలలో జారీ చేసిన నోటిఫికేషన్ తర్వాత టీఎంపీలో అసంతృప్తి పెరిగింది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు వెనక్కి తీసుకోవాలని యోచిస్తున్నది.

మరోవైపు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్లకుగాను టీఎంపీ తొలిసారి ఒంటరిగా 42 స్థానాల్లో పోటీ చేసింది. 13 సీట్లు గెలిచింది. బీజేపీ, ఐపీఎఫ్‌టీ కూటమి కలిసి పోటీ చేశాయి. అయితే మ్యాజిక్ ఫిగర్ 31 కంటే ఒక స్థానం అదనంగా 32 సీట్లలో బీజేపీ, ఐపీఎఫ్‌టీ ఒక స్థానంలో విజయం సాధించాయి. 33 సీట్ల ఆధిపత్యంతో తిరిగి అధికారంలోకి వచ్చాయి.


కాగా, గత ఏడాది మార్చిలో కేంద్రం, త్రిపుర ప్రభుత్వంతో త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత బీజేపీ, ఐపీఎఫ్‌టీ సంకీర్ణ ప్రభుత్వంలో టీఎంపీ చేరింది. అయితే కూటమి ప్రభుత్వానికి మద్దతు వెనక్కి తీసుకోవాలని తాజాగా ఆ పార్టీ భావిస్తున్నది.

బిజినెస్

## భవిష్యత్తులో మరింత తగ్గనున్న

# బంగారం ధరలు!

### ధనవంతుల జాబితాలో ముఖేష్ అంబానీ స్థానం?



దిలీప్ సంఘ్వి 26.4 బిలియన్ డాలర్లతో ఐదవ స్థానంలో ఉన్నారు. సీరం ఇన్స్టిట్యూట్ కు చెందిన సైరస్ పూనావాలా 25.1 బిలియన్ డాలర్లతో ఆరవ స్థానంలో ఉన్నారు. ఆదిత్య బిర్లా గ్రూప్ కు చెందిన కుమార్ మంగళం బిర్లా 22.2 బిలియన్ డాలర్లతో ఏడవ స్థానంలో ఉన్నారు.అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక మ్యాగజైన్ ఫోర్బ్స్ జూలై 2025 నెలకు ప్రపంచ అత్యంత ధనవంతుల జాబితాను విడుదల చేసింది. దీనిలో ముఖేష్ అంబానీ ఈసారి కూడా దేశంలోని అత్యంత ధనవంతుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. మొత్తం సంపద 116 బిలియన్ డాలర్లు అంటే దాదాపు 9.5 లక్షల కోట్లతో ఆయన ఆసియాలో అత్యంత ధనవంతుడు. ఈ ధనవంతుల జాబితాలో ముఖేష్ అంబానీ తర్వాత దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 67 బిలియన్ డాలర్లతో రెండవ స్థానంలో ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మార్కెట్లో కొన్ని హెచ్చుతగ్గులు ఖచ్చితంగా ర్యాంకింగ్‌ను మార్చాయి. కానీ అతను దేశంలో రెండవ ధనవంతుడు. అతని వ్యాపారం మౌలిక సదుపాయాల నుండి పోర్టులు, పవర్ వరకు ఉంటుంది. ఫోర్బ్స్ మ్యాగజైన్ జాబితాలో మూడవ స్థానంలో టెక్నాలజీ రంగంలో ప్రసిద్ధ వ్యక్తి, ఎజూ వ్యవస్థాపకుడు శివ్ నాడార్ ఉన్నారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రకారం అతని మొత్తం సంపద వి38 బిలియన్లుగా అంచనా వేశారు. దీని తరువాత నాల్గవ స్థానంలో సావిత్రి జింగ్, ఆమె కుటుంబం ఉన్నారు. వీరి సంపద వి37.3 బిలియన్లుగా నివేదించింది. దిలీప్ సంఘ్వి 26.4 బిలియన్ డాలర్లతో ఐదవ స్థానంలో ఉన్నారు. సీరం ఇన్స్టిట్యూట్ కు చెందిన సైరస్ పూనావాలా 25.1 బిలియన్ డాలర్లతో ఆరవ స్థానంలో ఉన్నారు. ఆదిత్య బిర్లా గ్రూప్ కు చెందిన కుమార్ మంగళం బిర్లా 22.2 బిలియన్ డాలర్లతో ఏడవ స్థానంలో ఉన్నారు. లక్ష్మీ మిట్టల్ 18.7 బిలియన్ డాలర్లతో ఎనిమిదవ స్థానంలో ఉన్నారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ దేశంలోని అత్యంత ధనవంతుల జాబితాలో డిమార్ట్‌కు చెందిన రాధాకిషన్ దమాని తొమ్మిదవ స్థానంలో ఉన్నారు. అతని సంపద వి18.3 బిలియన్లుగా అంచనా. ఆర్సెలర్ మిట్టల్‌కు చెందిన కుష్‌పాల్ సింగ్ పదవ స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో చోటు దక్కించుకున్న మొదటి బిలియనీర్ బారన్ కుష్‌పాల్ సింగ్. డిఎల్ఎఫ్‌కు ఎమిరేట్స్ చైర్మన్ కుష్‌పాల్ సింగ్.

### స్వల్ప నష్టాల్లో దేశీయ సూచీలు



దేశీయ సూచీలు ఈ వారాన్ని స్వల్ప నష్టాలతో ప్రారంభించాయి. ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ఊగిసలాడు తున్నాయి. బ్రిక్స్ అమెరికా విధానాలను వ్యతిరేకించే దేశాలన్నింటి పైనా పది శాతం సుంకం విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించడంతో రూపాయి విలువ కాస్త క్షీణించింది. ఆ ప్రభావంతో దేశీయ సూచీలు ఈ వారాన్ని స్వల్ప నష్టాలతో ప్రారంభించాయి. ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ఊగిసలాడుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (83, 432)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులా డుతోంది. ఒక దశలో 200 పాయింట్లకు పైగా కోల్పోయి 83, 262 వద్ద కనిష్టాన్ని తాకింది. అయితే ప్రస్తుతం కాస్త కోలుకుంది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 84 పాయింట్ల నష్టంతో 83, 348 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 25 పాయింట్ల నష్టంతో 25, 435 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో గోద్రేజ్ కన్స్యూమర్, డాబర్ ఇండియా, ఐఐఎఫ్ఎల్, పెట్రొనాట్ ఎల్ఎన్‌జీ, ట్రంట్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఇండస్ టవర్స్, జుబిలెంట్ ఫుడ్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, భారత్ డైనమిక్స్, ఎటర్నల్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 3 పాయింట్ల స్వల్ప లాభంలో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 123 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.70గా ఉంది.



భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) తన బంగారం నిల్వలను 880 మెట్రిక్ టన్నుల వద్ద స్థిరంగా ఉంచుకుంది. బంగారం ధర తగ్గుదల, వివిధ మార్కెట్ విశ్లేషణల ఆధారంగా కొత్త బంగారం కొనుగోళ్లు లేవు. ప్రపంచ రాజకీయ పరిస్థితులు, వడ్డీ రేటు తగ్గుదల అంచనాల కారణంగా బంగారం ధర మరింత తగ్గుతుందని ఆర్బీఐ భావిస్తోంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ తన వద్ద ఉన్న బంగారు నిల్వలను అలాగే కొనసాగించింది. బంగారం ధర తగ్గుదల కారణంగా కొత్తగా బంగారం కొనకూడదనే వ్యూహాన్ని అనుసరించింది. ప్రపంచ వాణిజ్యం, రాజకీయ అస్థిరత కారణంగా ఐదు సంవత్సరాలలో బంగారం ధరలు 80 శాతం పెరిగాయి. ఇటీవలి డేటా ప్రకారం.. ఈ సంవత్సరం మార్చి చివరి నుండి మే చివరి వరకు ఆర్‌బిఐ బంగారం నిల్వలు 880 మెట్రిక్ టన్నుల వద్ద స్థిరంగా ఉన్నాయి. ఇది ఒక సంవత్సరంలో కొనుగోళ్లు లేకుండా అత్యంత పొడిగించిన కాలాన్ని సూచిస్తుంది. గతంలో 2023 అక్టోబర్-డిసెంబర్ మధ్య కాలంలో కొనుగోళ్లు నిలిపివేసింది. ఆ కాలంలో ఆర్బీఐ వద్ద 804 మెట్రిక్ టన్నుల బంగారు నిల్వ ఉంది. వివిధ మార్కెట్ల విశ్లేషణ తర్వాత ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. సిటీ, ఫిచ్ పరిశోధన విభాగం, మోతీలాల్ ఓస్వాల్ సెక్యూరిటీస్, ×జ×జ× బ్యాంక్ ధరల అంచనాలు ట్రాయ్ ఔన్సుకు 3,445 డాలర్ల నుండి తగ్గుదలని సూచిస్తున్నాయి. ప్రపంచ రాజకీయ ఉద్రిక్తతలలో సంభావ్య తగ్గింపు, ఖూ ఫెడరల్ రిజర్వ్ ద్వారా అంచనా వేసిన వడ్డీ రేటు తగ్గింపులను పేర్కొంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బంగారం ధర మరింత తగ్గుతుందనే అంచనాతో ఆర్బీఐ ప్రస్తుతం బంగారం కొనుగోలు చేయకూడదని భావిస్తోంది. జూన్ మధ్యలో నిర్వహించిన వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (ఔ+జ) సర్వే ప్రకారం.. సెంట్రల్ బ్యాంకర్లు బంగారం పెట్టుబడుల వైపు మొగ్గు చూపుతున్నారు. దాదాపు సగం కేంద్ర బ్యాంకుల స్పందనలను కలిగి ఉన్న ఈ అధ్యయనంలో.. 95 శాతం మంది పాల్గొనేవారు ప్రపంచ సావరిన్ రిజర్వ్ మేనేజర్లు రాబోయే 12 నెలల్లో తమ బంగారు నిల్వలను విస్తరిస్తారని అంచనా వేస్తున్నారని సూచించింది. “సంక్షోభ సమయాల్లో బంగారం పనితీరు, ప్రభావవంతమైన పోర్ట్‌ఫోలియో డైవర్సిఫైయర్‌గా దాని ఉపయోగం, దీర్ఘకాలిక విలువ నిల్వగా దాని పాత్ర కేంద్ర బ్యాంకులు బంగారాన్ని కలిగి ఉండటానికి మొదటి మూడు అత్యంత సంబంధిత కారణాలు” అని ఔ+జ సర్వేకు ప్రతివాదులు ఫైనాన్షియల్ డైలీ నివేదిక ప్రకారం తెలిపారు. ఔ+జ ‘ట్రెండ్స్ ఇన్ రిజర్వ్ మేనేజ్‌మెంట్ 2024’ సర్వే రిజర్వ్ మేనేజర్లు భౌగోళిక రాజకీయ పెరుగుదలను తమ ప్రాథమిక ఆందోళనగా భావిస్తున్నారని హైలైట్ చేసింది. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ సంఘర్షణలు ఆంక్షలకు నిల్వలు గురయ్యే అవకాశం ఉందని దృష్టిని ఆకర్షించాయి. ఇది విదేశీ ఆస్తులను యాక్సెస్ చేయడం, ఉపయోగించడాన్ని పరిమితం చేస్తుంది. ఈ సందర్భంలో రిజర్వ్ మేనేజర్లు బంగారాన్ని తమ అత్యంత సురక్షితమైన పెట్టుబడి ప్రత్యామ్నాయంగా భావిస్తారు. “ప్రపంచవ్యాప్తంగా ఉన్న రిజర్వ్ మేనేజర్లు తమ హోల్డింగ్‌లను ప్రత్యేక వర్గాలుగా కేటాయిస్తారు, వీటిలో తక్షణ అవసరాల కోసం లిక్విడిటీ ట్రాన్చే, మెరుగైన రాబడిని ఉత్పత్తి చేయడానికి ఉద్దేశించిన పెట్టుబడి ట్రాన్చే ఉన్నాయి” అని సెంట్రల్ బ్యాంక్ ఇటీవలి వార్షిక నివేదికలో పేర్కొంది. ఆర్బీఐ తాజా వార్షిక నివేదిక ప్రకారం.. నికర విదేశీ ఆస్తులలో బంగారం నిష్పత్తి మార్చి 2025 చివరి నాటికి 12 శాతం పెరిగింది.

## ఇందులో ఇన్వెస్ట్ చేస్తే రెట్టింపు ఆదాయం

మంచి ఆదాయం పొందేందుకు రకరకాల మార్గాలు ఉన్నాయి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి ఇచ్చే స్కీమ్స్ చాలా ఉన్నాయి. అయితే పోస్ట్ ఆఫీస్‌లో తక్కువ సమయంలో ఎక్కువ రాబడి ఇచ్చే స్కీమ్స్ కూడా ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తమ డబ్బు సురక్షితంగా ఉండాలని, దానిపై మంచి లాభం కూడా పొందాలని కోరుకుంటారు. మీరు కూడా మీ డబ్బు సురక్షితంగా ఉండటమే కాకుండా కొంతకాలం తర్వాత రెట్టింపు అయ్యే పథకం కోసం చూస్తున్నట్లయితే, పోస్టాఫీసు ప్రత్యేక పథకం కిసాన్ వికాస్ పత్ర. ఇది ప్రభుత్వం నిర్వహిస్తున్న పొదుపు పథకం. దీనిలో మీ డబ్బు నిర్ణీత సమయంలో రెట్టింపు అవుతుంది. కిసాన్ వికాస్ పత్ర అనేది పోస్టాఫీసు ప్రభుత్వ పథకం. ఇది పెట్టుబడిదారుల డబ్బు రెట్టింపు అవుతుందని హామీ ఇస్తుంది. మీరు ఈ రోజు ఈ పథకంలో డబ్బు పెట్టుబడి పెడితే మీ పెట్టుబడి 115 నెలల్లో (9 సంవత్సరాల 7 నెలలు) రెట్టింపు అవుతుంది. ప్రత్యేకత ఏమిటంటే, దీనిలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించడానికి మీకు ఎక్కువ డబ్బు అవసరం లేదు. మీరు ఈ పథకంలో కేవలం రూ. 1000తో పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. ఈ పథకంలో గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు. అంటే, మీరు మీకు కావలసినంత డబ్బు పెట్టుబడి పెట్టవచ్చు. కిసాన్ వికాస్ పత్ర పథకంలో మీకు వార్షిక ప్రాతిపదికన 7.50 శాతం వడ్డీ రేటు లభిస్తుంది. ఈ పథకం మెచ్యూరిటీ వ్యవధి 115 నెలలు. అంటే, మీరు దీనిలో డబ్బు పెట్టుబడి పెడితే ఈ కాలం తర్వాత మీ డబ్బు మీకు రెట్టింపుగా తిరిగి వస్తుంది. ఉదాహరణకు, మీరు రూ. 1 లక్ష పెట్టుబడి పెడితే, మెచ్యూరి టీ తర్వాత మీకు రూ. 2 లక్షలు వస్తాయి. అదేవిధంగా, మీరు రూ. 5 లక్షలు పెట్టుబడి పెడితే, మెచ్యూరిటీ తర్వాత మీకు రూ. 10 లక్షలు వస్తాయి. చాలా కాలం పాటు సురక్షితమైన పెట్టుబడిని కోరుకునే వారికి ఈ పథకం ప్రత్యేకమైనది.ఈ పథకం మరో ప్రత్యేకత ఏమిటంటే మీరు మీ పిల్లల కోసం కూడా దీనిలో పెట్టుబడి పెట్టవచ్చు. మీ బిడ్డకు 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉంటే,



మీరు వారి పేరు మీద కిసాన్ వికాస్ పత్ర అకౌంట్‌ను కూడా తెరవవచ్చు. పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయడానికి ఇది మంచి మార్గమనే చెప్పాలి. ఈ పథకంలోని డబ్బు పూర్తిగా సురక్షితం. ఎందుకంటే ఇది ప్రభుత్వ హామీతో వస్తుంది. మీరు మీ సమీప పోస్టాఫీసుకు వెళ్లడం ద్వారా ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం సులభంగా ప్రారంభించవచ్చు. మీరు చిన్న మొత్తంతో ప్రారంభించినా లేదా పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టినా ఈ పథకం మీకు సరైనది. కిసాన్ వికాస్ పత్రలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించడం చాలా సులభం. మీరు మీ దగ్గరలోని పోస్టాఫీసుకు వెళ్లాలి. అక్కడ మీరు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, చిరునామా రుజువు వంటి కొన్ని ముఖ్యమైన పత్రాలను సమర్పించాలి. దీని తర్వాత మీరు రూ. 1000 నుండి ఏదైనా మొత్తాన్ని పెట్టుబడి పెట్టవచ్చు. పెట్టుబడి పెట్టిన తర్వాత మీకు ఒక సర్టిఫికేట్ లభిస్తుంది. అది మీ పెట్టుబడికి రుజువుగా ఉంటుంది. మెచ్యూరిటీ తర్వాత మీరు మీ డబ్బును సులభంగా ఉపసంహరించుకోవచ్చు.

# పృథ్వీ షా సంచలన నిర్ణయం

టీమిండియా యువ ఆటగాడు పృథ్వీ షా సంచలన నిర్ణయం తీసుకున్నాడు. క్రికెటర్‌గా తనకు గుర్తింపునిచ్చిన ముంబైతో బంధాన్ని తెంచుకున్నాడు. తదుపరి (2025-26) దేశవాళీ సీజన్ కోసం మహారాష్ట్రతో ఒప్పందం చేసుకున్నాడు. షా ఇటీవలే  కోసం ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు దరఖాస్తు చేసుకోగా, తాజాగా అది జారీ అయ్యింది.  షా క్రమశిక్షణారాహిత్యం కారణంగా గత సీజన్‌లో ముంబై రంజీ జట్టులో స్థానం కోల్పోయాడు. అయితే డిసెంబర్ 14న జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ ఫైనల్‌లో మాత్రం ఆడాడు. ఆ మ్యాచ్ షా రాణించనప్పటికీ ముంబై ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో మధ్యప్రదేశ్‌పై విజయం సాధించింది. ఇదే షాకు ముంబై తరఫున ఆఖరి మ్యాచ్. షా ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు రాసిన లేఖలో ఇలా పేర్కొన్నాడు. క్రికెటర్‌గా తనకు జన్మనిచ్చిందని అన్నాడు. తనకు ఇచ్చిన అవకాశాలకు కృతజ్ఞతలు తెలిపాడు. మహారాష్ట్రకు ఆడే ఆశాజనకమైన అవకాశాన్ని కాదనుకోలేకపోయానని తెలిపాడు. ఈ మార్పును (ముంబై నుంచి మహారాష్ట్రకు) తన క్రికెట్ ప్రయాణంలో ముందడుగుగా అభివర్ణించాడు. ఇది తన అభివృద్ధికి దోహదపడుతుందని నమ్ముతున్నానని అన్నాడు.




25 ఏళ్ల పృథ్వీ షా కెరీర్ హీన దశలో ఉన్నప్పుడు ఈ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ముంబై తరఫున అవకాశాలు దాదాపుగా కనుమరుగు కావడంతో ఈ సాహసం చేశాడు. సహజంగా క్రికెటర్లకు ముంబై తరఫున ఆడుతుంటేనే జాతీయ జట్టులో అవకాశాలు వస్తుంటాయి. అలాంటిది షా ముంబైని వీడి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నాడు. 2018లో టీమిండియా తరఫున అరంగేట్రంలోనే సెంచరీ చేసి భవిష్యత్ తారగా కీర్తించబడిన షా.. వివాదాలు, ఫిట్‌నెస్, పేలవ ఫామ్ కారణంగా జాతీయ జట్టుకు దూరమయ్యాడు. ఇవే కారణాలుగా అతను దేశవాళీ జట్టులోనూ చోటు కోల్పోయాడు. షాను తాజాగా ముగిసిన ఐపీఎల్‌లోనూ ఏ ఫ్రాంచైజీ తీసుకోలేదు. షా కెరీర్ ప్రస్తుతం అగమ్యగోచరంగా ఉంది. ఈ దశలో అతను ముంబైని వీడి మహారాష్ట్రకు ఆడటానికి ఒప్పందం చేసుకున్నాడు. షా తదుపరి దేశవాళీ సీజన్‌లో మరో టీమిండియా యువ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి ఆడతాడు. రుతురాజ్ మహారాష్ట్రకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అన్నీ కుదిరితే షా, రుతురాజ్ మహారాష్ట్ర తరఫున ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తారు.

## కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీ.. కొద్దిలో లారా రికార్డు  మిస్!

సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డుల హోరును మరవకముందే మరో క్రికెటర్ చరిత్ర సృష్టించాడు. కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీతో చెలరేగాడు వియాన్ మల్డర్ జింబాబ్వేతో జరుగుతున్న రెండో టెస్టులో మల్డర్ విధ్వంసక బ్యాటింగ్‌తో దడ పుట్టించాడు. దాంతో, సఫారీల తరఫున టెస్టుల్లో అత్యధిక స్కోర్ బాదిన ఆటగాడిగా నిలిచాడు. 367 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు. లేదంటే బ్రియాన్ లారా పేరిట ఉన్న రికార్డు కనుమరుగయ్యేది. బులవయాలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో ప్రత్యర్థి బౌలర్లను ఉతికారేసిన మల్డర్.. శతకంతో సంతృప్తి చెందలేదు. ద్విశతకం తర్వాత మరింత రెచ్చిపోయిన సఫారీ సారథి వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా రికార్డుకు చేరువయ్యాడు. అతడి జోరు చూస్తే 11 ఏళ్ల క్రితం ఇంగ్లండ్‌పై లారా 400లతో నెలకొల్పిన స్కోర్ బద్ధలవ్వడం ఖాయం అనిపించింది. క్రికెట్ పండితులు సైతం మల్డర్ అత్యధిక స్కోర్‌తో కొత్త చరిత్ర లిఖిస్తాడని అనుకున్నారు. కానీ, అతడు మాత్రం అనూహ్యంగా ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు. లేదంటే.. కరీబియన్ లెజెండ్ రికార్డు కనుమరుగయ్యేది. క్రీజులో పాతుకుపోయి జింబాబ్వే బౌలర్లకు చుక్కలు చూపించిన మల్డర్ 334 బంతుల్లో 49 ఫోర్లు, 4 సిక్సర్లతో 367 పరుగులు సాధించాడు.





**టెస్టుల్లో అత్యధిక స్కోర్**

బ్రియాన్ లారా (వెస్టిండీస్) - 400 నాటౌట్, 2004లో ఇంగ్లండ్‌పై.
మాథ్యూ హెడెన్(ఆస్ట్రేలియా) - 380 పరుగులు, 2003లో జింబాబ్వేపై.
బ్రియాన్ లారా (వెస్టిండీస్) - 375 పరుగులు, 1994లో ఇంగ్లండ్‌పై.
మహేళ జయవర్దనే(శ్రీలంక) - 374 పరుగులు, 2008లో దక్షిణాఫ్రికాపై.
వియాన్ మల్డర్ (దక్షిణాఫ్రికా) - 367 నాటౌట్, 2025లో జింబాబ్వేపై.

స్పోర్ట్స్

### బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో భారీ ఓటమి.. లార్డ్స్ టెస్ట్ కోసం డేంజరెస్ బౌలర్‌ను దించుతున్న ఇంగ్లండ్..!




బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో ఇంగ్లండ్ ఘోర పరాజయం పాలైంది. 336 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ 1-1తో సమం చేసింది. ఈ నెల 10 నుంచి మూడో టెస్ట్ జరుగనున్నది. తొలి టెస్ట్‌లో గెలిచిన ఇంగ్లండ్ జట్టు.. రెండోటెస్టులో ఎలాంటి మార్పులు చేయలేదు. ఘోర పరాజయంతో లార్డ్స్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ కోసం ఆతిథ్య జట్టు కీలక మార్పులు చేసింది. రెండో టెస్టులో బౌలర్లు పెద్దగా రాణించకపోవడంతో టీమ్ మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకున్నది. బ్రైడాన్ కార్స్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్ త్రయం అద్భుతం చేయలేకపోయింది. ఈ క్రమంలో ప్లేయింగ్-11లో పేసర్ గస్ అట్కిన్సన్‌ను మూడో టెస్టుకు ఎంపిక చేసింది. ఇంగ్లండ్ జట్టు జోఫ్రా ఆర్చర్‌తో పాటు జామీ ఓవర్టన్‌కు ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉన్నది. ఓవర్టన్, అట్కిన్సన్ బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ చేసే సత్తా ఉన్నది. దాంతో జట్టు ప్రయోజనకరంగా ఉండనున్నది. లార్డ్స్ మైదానం ఫాస్ట్ బౌలర్లకు ఉపకరిస్తుంది. ఈ క్రమంలో షోయబ్ బషీర్ స్థానంలో అదనంగా ఫాస్ట్ బౌలర్‌ను ఆడించాలని భావించే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో క్రిస్ వోక్స్ లేదంటే కార్సేకు అవకాశం ఇవ్వొచ్చు. అదే సమయంలో ఓ బ్యాట్స్‌మన్‌కి విశ్రాంతి ఇస్తే.. జాకబ్ బెథెల్‌ను తుదిజట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. బెథెల్ స్పిన్ బౌలింగ్ కూడా చేయగలడు. రెండోటెస్టులో ఐదురోజు వర్షం కారణంగా ఆట ఆలస్యంగా మొదలైంది. ఆ తర్వాత టీమిండియా ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లండ్‌ను 336 పరుగుల తేడాతో భారత్ ఓడించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. బర్మింగ్‌హామ్ టెస్టులో ఆకాశ్ 186 పరుగులు ఇచ్చి పది వికెట్ల కూల్చాడు. స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో ఆకాశ్ దీప్ అద్భుత బౌలింగ్‌తో టీమిండియాకు విజయాన్ని అందించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇన్నింగ్స్‌లో 88 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీయగా.. ఇక రెండో ఇన్నింగ్స్‌లో 99 పరుగులు ఇచ్చి ఆరు వికెట్ల తీశాడు. 608 పరుగుల అసాధ్యమైన లక్ష్య ఛేధనలో ఆతిథ్య జట్టు 271 పరుగులకు ఆలౌట్ అయ్యింది.



# దీర్ఘాయుష్మాన్ భవ.. రిలీజ్ డేట్ ఫిక్స్

కార్తీక్‌రాజు, నోయల్ ,మిస్తి చక్రవర్తి హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం “దీర్ఘాయుష్మాన్ భవ”. ఈ సినిమాకు ఎం.పూర్ణానంద్ దర్శకత్వం వహించారు. త్రిపుర క్రియేషన్స్ పతాకంపై నిర్మాత వంకాయలపాటి మురళీకృష్ణ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రం ట్రైలర్, పాటలను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కె.ఎల్.దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ..’కొత్త నిర్మాతలకు చిత్ర పరిశ్రమ ఎల్లప్పుడూ స్వాగతం పలుకుతూనే ఉంటుంది. అయితే కొత్త నిర్మాతలు చిత్ర పరిశ్రమ మీద కనీసం ఒక ఏడాది పాటు అవగాహన పెంచుకుని వస్తే బాగుంటుంది. దీనికి సంబంధించి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, ఛాంబర్ తరపున మేము ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇస్తూనే ఉన్నాం. పెద్ద, చిన్న సినిమాల సమస్యలు, సాధ్యాసాధ్యాల గురించి ఛాంబర్‌లో చర్చించబోతున్నాం. ఇక ఈ సినిమా విషయానికి వస్తే, మంచి అభిరుచితో, మంచి కాంబినేషన్ ఆర్టిస్టులతో ఈ సినిమా తీసినట్లు అనిపిస్తోంది. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని ఆశిస్తున్నా” అని అన్నారు. నిర్మాత నట్టి కుమార్ మాట్లాడుతూ.. “చిన్న సినిమాల సమస్యలను తీర్చేందుకు ఇటు పరిశ్రమ, అటు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి. మల్టీ ప్లెక్స్‌ల్లో పేదవాడు సినిమా చూసే విధంగా ఆక్యుపెన్సీలో 20 శాతం టిక్కెట్ రేట్లను 75 రూపాయలుగా నిర్ణయించాలి. ఫామిలీ అంతా కూర్చుని హాయిగా చూసుకునేలా ఈ చిత్రం ఉంటుంది” అని అన్నారు. చిత్ర దర్శకుడు ఎం.పూర్ణానంద్ మాట్లాడుతూ.. “ఫ్యామిలీ ప్యాక్ చిత్రమిది. అందరినీ ఆహ్లాదపరిచే కామెడీ, ఉంది. సోసియో ఫాంటసీగా దీనిని మలిచాం” అని తెలిపారు. ఈ చిత్రంలో ఆమని, కాశీ విశ్వనాథ్, పృథ్వీరాజ్, సత్యం రాజేష్, గెటప్ శ్రీను , తాగుబోతు రమేష్, జె మిని సురేష్, నోయల్, గుండు సుదర్శన్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి వినోద్ సంగీతమందించారు. ఈ చిత్రం ఈనెల 11న థియేటర్లలో విడుదల కానుందని మేకర్స్ ప్రకటించారు.

# ‘కుబేర’... ఇదే టాప్



ఈ రోజుల్లో కొత్త సినిమాల జోరంతా వీకెండ్ వరకే. పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సినిమాలు కూడా వారాంతం తర్వాత డల్ అయిపోతుంటాయి. ఇంకో వీకెండ్ వచ్చేసరికి మళ్లీ కొత్త సినిమాలు వస్తాయి. అవి లీడ్ తీసుకుంటాయి. ముందు వారం వచ్చిన సినిమా చల్లబడిపోతుంటుంది. ఐతే ఈ వీకెండ్లో మాత్రం భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. కొత్త సినిమాకు ఆక్యుపెన్సీలు అంతంతమాత్రంగా ఉన్నాయి. గత వారం వచ్చిన సినిమాకు కూడా స్పందన గొప్పగా లేదు. కానీ రెండు వారాల ముందు రిలీజైన సినిమానే లీడ్ తీసుకుంటుండడం విశేషం. ఆ చిత్రమే.. కుబేర. ఈ సినిమా రిలీజై రెండు వారాలు దాటినా.. బాక్సాఫీస్ దగ్గర ఇంకా స్ట్రాంగ్‌గా సాగుతోంది. వీక్ డేస్‌లో ఆక్యుపెన్సీలు పెద్దగా లేవు కానీ.. వీకెండ్ వచ్చేసరికి ధనుష్-నాగ్‌ల సినిమా ,రెండు తెలుగు రాష్ట్రాల్లోని మేజర్ సిటీస్‌లో మంచి ఆక్యుపెన్సీలతో నడుస్తోంది. ముఖ్యంగా మల్టీప్లెక్సుల్లో ఈ సినిమాకు స్పందన బాగుంది. ఈ వీకెండ్లో రిలీజైన ‘తమ్ముడు’ సినిమాకు పూర్తిగా నెగెటివ్ టాక్ తెచ్చుకోవడంతో తొలి రోజు నుంచే డల్లుగా నడుస్తోంది. శని, ఆదివారాల్లో వసూళ్లు ఆశాజనకంగా లేవు. సినిమా రిజల్ట్ ఏంటో అర్థమైపోయాక నిర్మాత దిల్ రాజు దీన్ని పుష్ చేయడానికి ప్రయత్నించట్లేదు. ఇక గత వారం రిలీజైన ‘కన్నప్ప’ తొలి వీకెండ్ తర్వాత బాగా డౌన్ అయిపోయింది. మళ్లీ ఆ సినిమా పుంజుకోలేదు. వీకెండ్ వచ్చాక కూడా ‘కన్నప్ప’ ఆక్యుపెన్సీల్లో పెద్దగా మార్పు కనిపించలేదు. ఈ రెండు చిత్రాలనూ వెనక్కి నెట్టి పాత చిత్రమైన ‘కుబేర’ లీడ్ తీసుకోవడం విశేషమే. ఐతే తమిళంలో మాత్రం ‘కుబేర’ తొలి వీకెండ్ తర్వాత వాషౌట్ అయిపోయింది. అక్కడ డిజాస్టర్ అయిన సినిమా.. తెలుగులో మాత్రం సూపర్ హిట్ రేంజిని అందుకుంది.



# రామాయణ’ కోసం వారిద్దరికి భారీ రెమ్యునరేషన్

బాలీవుడ్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం ‘రామాయణ’ దంగల్ మూవీ దర్శకుడు నితీశ్ తివారీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో రాముడిగా బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా.. సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. అయితే, వారిద్దరి రెమ్యునరేషన్ గురించి పలు వార్తలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రం.. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగం విడుదల కానున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. రామాయణ చిత్రం రెండు భాగాలు కలిపి సుమారు రూ. 1600 కోట్లకు పైగా బడ్జెట్‌తో ెరకెక్కనుందని సమాచారం. విజువల్ వండర్‌గా రానున్న ఈ మూవీని రాకింగ్ స్టార్ యశ్ నిర్మాణ సంస్థ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్, అలాగే నమిత్ మల్హోత్రా నిర్మాణ సంస్థ ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ సంయుక్తంగా కలిసి ఈ మూవీని నిర్మిస్తు న్నాయి. దేశంలోనే అత్యంత ఖరీదైన సినిమాగా ‘రామాయణ’ చరిత్ర సృష్టించింది. అయితే, ఈ సినిమాలో రాముడిగా నటిస్తున్న రణ్‌బీర్ కపూర్ రూ. 150 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు సమాచారం. రెండు భాగాలకు కలిపి ఈ మెత్తం తీసుకుంటున్నారని టాక్. సీతగా నటిస్తున్న సాయి పల్లవి రూ. 15 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు ఇండస్ట్రీలో ఒక వార్త వైరల్ అవుతుంది. రామాయణ సినిమా లో లంకాధిపతి రావణుడి పాత్రలో ‘కేజీఎఫ్’ ఫేమ్ యశ్ కనిపించనున్నారు. రవి దూబే (లక్ష్మణుడు), సన్నీ డియోల్ (ఆంజనేయుడు)గా కనిపించను న్నారు. వీరితో పాటు వివేక్ ఒబెరాయ్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా, కాజల్ అగర్వాల్, అరుణ్ గోవిల్, షీబా చద్దా వంటి సూపర్‌స్టార్స్ ఈ మూవీ కోసం పనిచేస్తున్నారు. ఓ



# ఈ వారంలో చిన్న చిత్రాలదే హవా..

## ఓటీటీ, థియేటర్‌లో సందడి చేయనున్న సినిమాలేంటి?

జులై రెండో వారంలో పెద్ద సినిమాలేవి విడుదల కాకపోతుండడంతో చిన్న సినిమాలు క్యూట్ కట్టాయి. ముందుగా ఈ వారం అందరి దృష్టిని ఆకర్షించిన చిత్రం ఆర్కే నాయుడు ది 100. ‘మొగలిరేకులు’ ఫేం సాగర్ ప్రధాన పాత్రలో రూపొందిన ఈ చిత్రం జులై 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.ఇక ఈ సినిమాకి పోటీగా యంగ్ హీరో సుహాస్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ డ్రామా ఓ భామ అయ్యో రామా చిత్రం కూడా జులై 11న థియేటర్స్‌లో సందడి చేయనుంది. ఇక గీతానంద్, మిత్రా శర్మ జంటగా నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ వర్జిన్ బాయ్స్ కూడా ఈ నెల 11న సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ ఇష్టపడే ‘సూపర్ మ్యాన్’ మూవీ ఈ నెల 11న ఇంగ్లీష్‌తో పాటు భారతీయ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలానే పుల్కిత్ దర్శకత్వంలో రాజ్ కుమార్ రావ్ ప్రధాన పాత్రలో నటించిన గ్యాంగ్ స్టర్ డ్రామా మాలిక్ చిత్రం కూడా ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఓటీటీల్లోకి వచ్చే మూవీస్/వెబ్ సిరీస్‌లు విషయానికి వస్తే.. జులై 8 – మూన్ వాక్ (మలయాళం మూవీ – జియో హాట్ స్టార్), కరాటే కిడ్ (అమెజాన్ ప్రైమ్ వీడియో), ది పొనీషియన్ స్కీమ్ (ప్రైమ్ వీడియో), ది అన్ హోలీ ట్రినిటీ (అమెజాన్ ప్రైమ్ వీడియో), వాచ్ ది స్కైస్ (అమెజాన్ ప్రైమ్ వీడియో), భైరవం ( జీ5 తెలుగు), జులై 9 –బల్లార్డ్ (ఇంగ్లీష్ సిరీస్ – ప్రైమ్ వీడియో), రిఫార్మ్డ్ (జియో హాట్ స్టార్), అండర్ ఏ డార్క్ సన్ (వెబ్ సిరీస్ – నెట్ ఫ్లిక్స్), జియామ్ (నెట్ ఫ్లిక్స్) లో స్ట్రీమ్ కానున్నాయి. జులై 10 – 7 బియర్స్ (యానిమేటెడ్ సిరీస్ – నెట్ ఫ్లిక్స్), బ్రిక్ (నెట్ ఫ్లిక్స్), ఏ బ్రదర్ అండ్ సెవెన్ సిబ్లింగ్స్ (నెట్ ఫ్లిక్స్), జులై 11 – నరివెట్ట (సోనీ లివ్), ఆప్ జైసా కోయి (నెట్ ఫ్లిక్స్), కలియుగం (సన్ నెక్స్ట్), మిస్టర్ అండ్ మిస్ బ్యాచిలర్ (మనోరమ మ్యాక్స్), కర్కి (సన్ నెక్స్ట్), మిస్టర్ రాణి (లయన్స్ గేట్ ప్లే), స్పెషల్ ఓపీఎస్ (జియో హాట్ స్టార్), ఏ మోస్ట్ కాప్స్ (నెట్ ఫ్లిక్స్), ఫోర్ ఇయర్స్ లేటర్ (లయన్స్ గేట్ ప్లే), మేడ్ యాజ్ డెస్టినేషన్ వెడ్డింగ్ (నెట్ ఫ్లిక్స్), ది రియల్ హౌస్ వైవ్స్ ఆఫ్ ఆరెంజ్ కంట్రీ సీజన్ 9 (జియో హాట్ స్టార్), డ్రాప్ (ప్రైమ్ వీడియో), నోబు (ప్రైమ్ వీడియో), పేవ్‌మెంట్స్ , సావరిన్ (ప్రైమ్ వీడియో), జులై 13 – బ్యూరీడ్ ఇన్ ద బ్యాక్ యార్డ్ సీజన్ 6 (జియో హాట్ స్టార్) చిత్రాలు స్ట్రీమ్ కానున్నాయి.

# ఆ క్రికెటర్‌తో అనవసరంగా డేటింగ్ చేసా..

టాలీవుడ్ లో ఈ అమ్మడు ఓ హాట్ బ్యూటీ. తన అందంతో ఎంతో మంది కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చింది. హీరోయిన్ గా రాణిస్తూనే స్పెషల్ సాంగ్స్ తో అదరగొట్టింది. నిజానికి హీరోయిన్ గా కంటే స్పెషల్ సాంగ్స్ తోనే ఎక్కువ పాపులర్ అయ్యింది ఈ వయ్యారి భామ. కెరీర్ బిగినింగ్ లో ఈ చిన్నది పలు యాడ్స్ చేసి ప్రేక్షకులను మెప్పించింది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఈ బ్యూటీ ఇప్పుడు గ్లామర్ పాత్రలకే పరిమితం అయ్యింది ఈ చిన్నది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? స్టార్ హీరోలతో స్టెప్పులేసింది.. అలాగే స్టార్ క్రికెటర్స్ తో ఎఫైర్స్ పెట్టుకుంది ఈ భామ. తాజాగా ఆమె స్టార్ క్రికెటర్ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఇంతకూ ఆ భామ ఎవరంటే.. రాయ్ లక్ష్మి 2005లో తమిళ చిత్రం “కర్క కసదర”తో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. అదే ఏడాది కన్నడ చిత్రం “వాల్మీకి” లో శివ రాజ్‌కుమార్ సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో “కంచనమాల కేబుల్ టీవీ” (2005), “నీలి మేఘం” (2012), “బలుపు” (2013) వంటి చిత్రాలలో నటించింది. అలాగే స్పెషల్ సాంగ్స్ లోనూ అదరగొట్టింది. పవన్ కళ్యాణ్, చిరంజీవి, బాలకృష్ణలాంటి స్టార్ హీరోలతో స్టెప్పులేసింది. ప్రస్తుతం ఈ బ్యూటీ సినిమాల స్పీడ్ తగ్గించింది. నటి రాయ్ లక్ష్మీ మహేంద్ర సింగ్ ధోనితో తనకు గతంలో ఉన్న రిలేషన్‌షిప్ గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రాయ్ లక్ష్మీ ధోనితో తన సంబంధాన్ని “ఒక మచ్చ” గా అభివర్ణించింది. భవిష్యత్తులో తన పిల్లలు ఈ విషయం గురించి ప్రశ్నిస్తే తాను ఎలా సమాధానం చెప్పాలోనని ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే గతంలో ధోనితో తనకు సంబంధం ఉందని వచ్చిన వార్తలను తాజాగా తవ్వి తీస్తున్నారని, ఇంటర్నెట్‌లో ఈ విషయాలు ఇప్పటికీ వైరల్ అవుతున్నాయని రాయ్ లక్ష్మీ అసహనం వ్యక్తం చేసింది. ఈ పిచ్చి ప్రచారాన్ని దూరం పెట్టాలని కోరింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com